

# నేడు గోదావరి నది హారతి

**కలెక్టర్ జితేష్ వి. పాటిల్**

**భద్రాచలం, జనవరి 2 ప్రభాతవార్త:** భద్రాచలంలో శనివారం (పూర్ణిమ, శనివారం) నాడు సాయంత్రం 5:30 గంటల నుండి భద్రాచల క్షేత్రంలో గోదావరి నది హారతి కార్యక్రమం నిర్వహించబడుతుందని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్

2వ పేజీలో...


ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం

వార్త




శనివారం 03, జనవరి 2026 16 పేజీలు



# ఘోర.. ప్రమాదాలు

## కాలువలో బోల్తా పడిన ప్రైవేట్ స్కూల్ బస్సు

- 20 మంది పైగా విద్యార్థులకు గాయాలు
- బస్సులో107 మంది విద్యార్థులు
- పెను ప్రమాదం నుంచి బయటపడ్డ విద్యార్థులు
- విద్యార్థులను పెనుబెల్లి, తిరువూరు, హాస్పటల్ కి తరలించిన 108 సిబ్బంది
- బస్సు ప్రమాదంపై మంత్రి పొన్నం విచారం
- స్కూల్ యాజమాన్యం పై చర్యలకు కలెక్టర్ ను ఆదేశించిన మంత్రి

**సత్తుపల్లి జనవరి 2 ప్రభాతవార్త**

ఖమ్మం జిల్లా సత్తుపల్లి నియోజకవర్గ పరిధిలోని యంసూర్ మండలంలోని మోద్దులగూడెం గ్రామానికి చెందిన వివేకానంద విద్యాలయానికి చెందిన ప్రైవేటు బస్సు విద్యార్థినీ విద్యార్థులను సాయంత్రం ఇళ్లకు తరలిస్తున్న సమయంలో డ్రైవర్ అతివేగంగా నిర్లక్ష్యంగా బస్సును నడపడంతో నాగార్జునసాగర్ కెనాల్ పక్కనే ఉన్న దిమ్మును ఢీకొని కాలువలో పల్టీ కొట్టిన సంఘటన గణేష్ పాడు గ్రామ సమీపంలో శుక్రవారం సాయంత్రం జరిగింది. కాలువలో నీళ్ల లేకపోవడంతో విద్యార్థిని విద్యార్థులకు ఎలాంటి ప్రాణహాని లేకుండా పెను ప్రమాదం నుంచి బయటపడగలిగారు. బస్సు పల్టీ కొట్టిన ఎమ్మట్లోనే సమీపంలోని గ్రామాలకు చెందిన వారు వెంటనే సంఘటన ప్రదేశం కొచ్చి విద్యార్థిని విద్యార్థులను బస్సులో నుంచి బయటికి లాగటంతో మంది విద్యార్థిని విద్యార్థులకు సురక్షితంగా బయటపడగలిగారు.

2వ పేజీలో...

## ఏ తల్లి దీవించిందో.. ఏ దేవుడు కరుణించాడో..





- తృటిలో తప్పిన పెను ప్రాణ నష్టం
- క్షణకాలం గాలిలో ప్రయాణం
- ఊపిరి బిగబట్టిన పసి హృదయాలు
- కేఎల్ఆర్ కళాశాల బస్సు పల్టీ
- ఇద్దరికి తీవ్రగాయాలు,పలువురికి స్వల్ప గాయాలు
- నూతన సంవత్సరం తొలి విషాదం

**అశ్వాపురం, ప్రభాతవార్త జనవరి 02**

ఏ దేవుడు కరుణించాడో,క్షేమంగా పోయి లాభంగా రా బిడ్డా అని ఏ తల్లి దీవించిందో,ఆ దీవెనలే పెను ప్రాణ నష్టం సంభవించకుండా తమ బిడ్డలను కాపాడుకుంది. వివరాల్లోకి వెళితే పాల్వంచకు చెందిన కేఎల్ఆర్ కాలేజీ యాజమాన్యం ప్రతిరోజూ

2వ పేజీలో...



2వ పేజీలో...

# నాగలి గీత లేదు.. జోడెడ్ల కాడి లేదు !

- కనుమరుగవుతున్న జోడెడ్ల వ్యవసాయం
- ఆధునిక పద్ధతుల మోజులో మర్చిపోతున్న సంప్రదాయ విధానాలు
- ఎడ్ల వ్యవసాయానికి కరువైన ప్రోత్సాహం
- కానరాని నాగలి పట్టిన రైతులు

**ఏన్కూరు, జనవరి 02, ప్రభాతవార్త :**

ఒకప్పుడు దుక్కి దున్నాలన్నా..విత్తు విత్తలన్నా.. పండించిన పంట ఇంటికి చేరాలన్నా కాడెద్దులు.. ఎద్దుల బండి కావాల్సిందే..వ్యవసాయంలో వాటి పాత్ర చాలా కీలకం..రైతన్నకు వెన్నుదన్నుగా నిలిచిన ఎద్దులు ఉనికిని



2వ పేజీలో...

# నేటి నుంచి టెట్ పరీక్షలు

- పరీక్ష కేంద్రాల వద్ద సెక్షన్ 163 బిఎన్ఎస్ఎస్ అమలు
- జిల్లా ఎస్పీ రోహిత్ రాజు

**కొత్తగూడెం క్రైమ్, జనవరి 2 ప్రభాతవార్త:** జనవరి 3 నుండి జనవరి 20 వరకు జిల్లా పరిధిలోని పరీక్ష కేంద్రాలలో నిర్వహించే టీజీ టెట్ పరీక్షల సందర్భంగా అయా పరీక్ష కేంద్రాల వద్ద ఉదయం 7:30 గంటల నుండి సాయంత్రం 6:00 వరకు సెక్షన్ 163 బిఎన్ఎస్సెస్ యాక్ట్ 2023 (భారతీయ నాగరిక్ సురక్షా సంహిత) అమలులో వుంటుందని జిల్లా ఎస్పీ రోహిత్ రాజు శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఈ నేపథ్యంలో పరీక్షా కేంద్రాలకు 200 మీటర్ల దూరం వరకు ఐదుగురికి మించి గుంపులుగా వుండరాదని సూచించారు.

## ఘోర.. ప్రమాదం

(మొదటి పేజీ తరువాయి..)

బస్సులో లెక్కకు మించి విద్యార్థిని విద్యార్థులని ఎక్కించుకొని పాఠశాల సమయం అయిన తర్వాత ఇళ్లకు పంపించే సమయంలో డ్రైవరు అతి వేగంగా నిర్లక్ష్యంగా నడపడం వల్లే ఈ ప్రమాదం జరిగిందని విద్యార్థిని విద్యార్థులు గ్రామస్తులు 108 సిబ్బందికి వివరించారు. ఆర్టిఏ రూల్స్ కు విరుద్ధంగా ప్రవేట్ స్కూల్ యాజమాన్యం విద్యార్థిని విద్యార్థులను లెక్కకు మించి ఎక్కించటం వల్ల డ్రైవర్ మద్యం సేవించి అతివేగంగా నిర్లక్ష్యంగా బస్సు నడపడం వల్లే ఈ ప్రమాదం జరిగిందని బస్సులో ప్రయాణించే విద్యార్థిని విద్యార్థులు, గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. మొద్దులగూడెం గ్రామంలోని వివేకానంద ఇంగ్లీష్ మీడియం స్కూల్ కి చెందిన స్కూలు బస్సు సాయంత్రం బడి వేళలు పూర్తయినమ్మట్లోనే పిల్లలను ఇళ్లకు చేర్చే అందుకు వెళుతున్న ఈ బస్సు అదుపుతప్పి కాలువలో పడ్డ ఎమ్మట్లోనే సమీప గ్రామస్తులు హుటా హుటిన వచ్చి108 కి సమాచారం ఇవ్వటంతో బస్సులోన దెబ్బలు తగిలిన చిన్నారులను 20 మందికి పైగా ఏంసూరు108 ఈఎంటి మాధవరావు, పైలెట్ ప్రశాంత్ గౌడ్, సిబ్బంది పెనుబల్లి ప్రభుత్వ ఏరియా హాస్పిటల్ కు చికిత్స నిమిత్తం తరలించారు. హాస్పటల్లో గోదా సమ్మిత్ కుమార్, ఎలమర్తి జితేందర్ రెడ్డి ,సాధన చాందిని, యశ్వంత, కంచర్ల ప్రశాంతు, లు చికిత్స పొందుతుండగా, మరికొందరినీ తల్లిదండ్రులు తిరువూరు ప్రైవేట్ హాస్పటల్కి చికిత్స నిమిత్తం తరలించారు. తిరువూరులో ఎంతమంది చికిత్స పొందుతున్నారు అన్నది తెలియాల్సి ఉంది. స్కూల్ బస్సు ప్రమాదంపై

**విచారం వ్యక్తం చేసిన మంత్రి పొన్నం...**

సత్తుపల్లి నియోజకవర్గం లోని పెనుబల్లి మండలం గణేష్ పాడు సమీపంలో శుక్రవారం సాయంత్రం స్కూల్ బస్సు పల్టీ కొట్టి పలువురు విద్యార్థులకు తీవ్ర గాయాలైన సంఘటనపై రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తీవ్ర విచారం వ్యక్తం చేశారు. పరిమితికి మించి విద్యార్థులను బస్సులో తీసుకెళ్లడం పట్ల మంత్రి పాఠశాల యాజమాన్యంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సంఘటనపై మంత్రి పొన్నం జిల్లా కలెక్టర్ దురిశెట్టి అనుదీప్ కి ఫోన్ ద్వారా తెలుసుకొని విద్యార్థులకు మెరుగైన వైద్యం అందించాలని, ప్రమాదానికి కారణమైన స్కూలు యజమాన్యంపై చర్యలు తీసుకోవాలని మంత్రి కలెక్టర్ ను ఆదేశించారు. సంఘటన ప్రదేశాన్ని పరిశీలించిన ఏసీపీ వసుంధర యాదవ్.... మొద్దులగూడెం గ్రామానికి చెందిన వివేకానంద స్కూల్ బస్ కాలవలో పడ్డ ప్రమాదం సమాచారం తెలుసుకున్న కల్లూరు ఏసిపి వసుంధర యాదవ్ ఐపిఎస్ ఆధ్వర్యంలో సత్తుపల్లి పట్టణ, రూరల్ సిఐలు తుమ్మలపల్లి శ్రీహరి, ముత్తులింగం, ఎస్సై కవిత, తన సిబ్బందితో సంఘటన ప్రదేశం వద్దకు వచ్చి జరిగిన సంఘటనను గ్రామస్తులను అడిగి తెలుసుకున్నారు. ప్రమాదం జరిగిన వెంటనే వైద్య సిబ్బందిని, 108 సిబ్బంది నీ, అగ్నిమాప కసిబ్బందిని, రూరల్ సీఐ ముత్తలింగం హుటా హుటీను పంపించినట్లు ప్రభాతవార్త కు తెలిపారు. ప్రమాదం జరిగిన సంఘటనపై కేసు నమోదు చేసి పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

## ఏ తల్లి దీవించిందో..... ఏ దేవుడు కరుణించాడో....

(మొదటి పేజీ తరువాయి..)


విద్యార్థులను తమ కాలేజీ బస్సు ద్వారా విద్యార్థులను మణుగూరు నుండి పాల్వంచకు తీసుకెళ్తుంది.రోజు లాగానే శుక్రవారం కూడా మణుగూరు నుండి విద్యార్థులను ఎక్కించుకొని మొండికుంట దాటగానే మొండికుంట నుండి భద్రాచలం క్రాస్ రోడ్ మధ్యలో ఉన్నటువంటి సాయిబాబా ఆలయం సమీపంలో ఒక్కసారిగా బస్సు పల్టీ కొట్టింది. బస్సు డ్రైవర్ మార్జిన్ తప్పి రహదారి పక్కన ఉన్న ఆర్ అండ్ బి సిగ్నల్ బోర్డును, కాలువ పక్కన ఉన్న కల్వర్టు ను ఢీ కొట్టి గాలిలో ఎగిరి కాలువ అవతల పక్క పడిపోయింది. ఈ సమయంలో బస్సులో సుమారు 40 మంది విద్యార్థులు ఉన్నట్లు సమాచారం. వెంటనే విద్యార్థులు బస్సు యొక్క ముందు వెనక ప్రధాన అద్దాలను పగలగొట్టి బయటికి వచ్చారు. కానీ డిప్లమా ఫైనల్ ఇయర్ చదువుతున్న అంబిక మాత్రం తన చేయి దురదృష్టవశాత్తు బస్సు క్రింద ఉండిపోవడంతో బయటకు రాలేక చేతికి అయిన తీవ్ర గాయంతో చేసే ఆర్తనాదాలు పలువురికి కన్నీళ్లు తెప్పించాయి.అప్పటికప్పుడు రక్షణ శాఖ స్పందించి జెసిబి తెప్పించి దాని సహాయంతో బస్సును కదిలించి అంబిక ను 108 ద్వారా భద్రాచలం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించినారు.అనంతరం పలు స్కానింగ్ ల నిమిత్తం కాలేజీ యాజమాన్యం సూచన మేరకు భద్రాచలం లోని ప్రముఖ ప్రైవేటు వైద్యశాల కు తరలించారు.ప్రమాదం సంభవించినప్పుడు క్షణకాలం పసి హృదయాల ప్రాణాలు గాలిలో దీపాలు అయ్యాయి.ఘటన సంభవించిన తర్వాత గుక్కపెట్టి ఏడ్చిన వారి తీరు ఎంతగా భయపెట్టిందో అర్థం చేసుకోవచ్చు.ప్రమాదం సంభవించిన విషయం తమ తల్లిదండ్రులకు చరవాణిలో చేరవేయగా తమ పిల్లలకు ఏమి జరిగిందో అనే ఆతృత తో చేరుకున్న తల్లిదండ్రులు తమ పిల్లలను గుండెలకు హత్తుకొని కన్నీళ్ల పర్యంతమైనారు.బస్సులో ఉన్న విద్యార్థులలో ఇద్దరు విద్యార్థులకు తీవ్ర గాయాలు కాగా మిగిలిన విద్యార్థులకు స్వల్ప గాయాలయ్యాయి. వీరందరిని సమాచారం అందగానే సంఘటన స్థలానికి చేరుకున్న అశ్వాపురం సీఐ గూడా అశోక్ రెడ్డి,ఎస్సై రాజేష్ లు తమ సిబ్బందితో భారీగా జామ్ అయిన ట్రాఫిక్ ను కంట్రోల్ చేస్తూ విద్యార్థులను ఎప్పటికప్పుడు 108 ల ద్వారా భద్రాచలం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.ప్రమాదం జరిగినప్పుడు బస్సు యొక్క స్టీరింగ్ ట్రక్ అయిందని విద్యార్థులు తెలుపుతున్నారు.నూతన సంవత్సరం జరిగిన తొలి విషాద ఘటనగా ఈ ప్రమాదాన్ని అభివర్ణించవచ్చు.ఏది ఏమైనా ప్రాణ నష్టం జరగకపోవడంతో విద్యార్థులు,వారి తల్లిదండ్రులు,అధికారులు ఊపిరి పీల్చుకున్నారు. ప్రమాద విషయం తెలుసుకున్న మొండికుంట, మల్లెలమడుగు గ్రామస్థులు అక్కడికి చేరుకొని సహాయ చర్యలు చేపట్టారు.ప్రాణ నష్టం సంభవించలేదు కాబట్టి అంతా సవ్యంగా ఉంది.

ఒకవేళ జరగరానిది జరిగితే ఆ అనర్థానికి కారకులెవరు,ఆ తల్లుల గర్భశోకానికి కారకులెవరు,అసలు ఆ బస్సుకు ఫిట్ నెస్ ఉందా అనే అపనమ్మకం స్థానికుల్లో, విద్యార్థుల తల్లిదండ్రులకు లేకపోలేదు.ఉన్నత చదువులు,మంచి విద్య కోసం తమ పిల్లలను ఉన్నచోటి నుండి మరోచోటుకు విద్యా ఉద్యోగ అవకాశాల కోసం యాజమాన్యాలను నమ్మి పంపియ్యటమే నేరమా, తప్పు బస్సు డ్రైవర్ దా లేక ఫిట్ నెస్ లేని బస్సులకు అనుమతులు ఇచ్చినట్లయితే ఈ ఘటనకు బాధ్యులు అధికారులా,అనేది సమగ్ర విచారణ చేయాలని,మరోసారి ఇటువంటి సంఘటన సంభవించకుండా చర్యలు తీసుకోవాలని వారు కోరుతున్నారు.

## నాగలి గీత లేదు.. జోడెడ్ల కాడి లేదు !

(మొదటి పేజీ తరువాయి..)

కోల్పోతున్నాయి. గ్రామీణ ప్రాంతంలో ఒకప్పుడు వ్యవసాయ రంగానికి ప్రాణం పోసిన జోడెడ్ల వ్యవసాయం ఇప్పుడు గ్రామాలలో కథలు కథలుగా చెప్పుకో వడము ఒక వింతగా మిగిలిపోతుంది.కష్టకాలంలో రైతులకు వెన్నంటి నిలిచి న ఎద్దులు..పంట పొలాలకు ఊపిరి నింపిన నాగలి..ఇవన్నీ క్రమ క్రమంగా కా ల గర్భములో కలిసిపోతున్నాయి. మోటార్ యంత్రా లు..ట్రాక్టర్లు..నూతన సాంకే తికతలు వ్యవసాయ రంగంలో స్థానం సంపాదించడంతో ఎద్దులతో సాగు చేసే వ్యవసాయ వ్యవస్థ ఆవి రైపోతోంది.ఒకప్పుడు ప్రతి గ్రామంలో ఉదయం పూట ఎద్దుల పరుగులు..నాగలితో రహదారిపై గీసిన నేల రాత లు..హూ హూ అంటూ రైతు అరవడం..గట్టిగా స్పందించే జోడెడ్లు..ఇవన్నీ వ్యవసాయ సంస్కృతికి అద్దం పట్టేవి.అయితే నేటి తరానికి ఆ దృశ్యాలు..అ రుదై పోయి మచ్చుకైన కానరావడం లేదు.ఎద్దులను పోషించడం..వాటికి ఆ హారం సమకూర్చడం.. పశువైద్యం వంటి అంశాలు వ్యయ భరితంగా మారగా ట్రాక్టర్లు తీసుకువస్తున్న వేగం.. సమయపు ఆదా రైతుల్ని పాత పద్ధతుల నుం చి తప్పించాయి. ఇంకో పక్క..నాగలి పట్టిన రైతుల సంఖ్య కూడా తగ్గిపోతోం ది.వ్యవసాయం మీద ఆసక్తి తగ్గడం..ఖర్చులు పెరగడం..లాభాలు తగ్గడం వ ల్ల యువతరం పొలాల వైపు చూడడం లేదు.ఉద్యోగాల కోసం పట్టణాలకు వ లసలు పెరగడంతో సంప్రదాయ జోడెడ్ల వ్యవసాయం కొనసాగించే వారే లేకు ండా పోతున్నారు. కానీ జోడెడ్ల వ్యవసాయం కేవలం పంట పని మాత్రమే కా దు..అది గ్రామీణ ప్రకృతి సమతుల్యతకు ఒక ఆధారం..ఎద్దుల ద్వారా పొలా ల్ని దున్నుట వలన నేల శక్తి తగ్గదు.గడ్డిధాన్య అవశేషాలను మళ్లీ నేలలో క లపడం వల్ల భూమి సారవంతం పెరుగుతుంది. రసాయనాల వినియోగం త గ్గే అవకాశం ఉంటుంది.ఈ ప్రయోజనాలు రైతులకు ఇప్పటికీ గుర్తుండే విష యాలే.. కానీ జోడెడ్ల వ్యవసాయా నికి పూనుకోవడం లేదు.ఇప్పటికైనా ప్రభు త్వం..వ్యవసాయ సంస్థలు..రైతు సంఘాలు కలిసి జోడెడ్ల వ్యవసాయాన్ని కాపాడేందుకు చర్యలు చేపట్టాలని నిపుణులు సూచిస్తున్నారు. పశువుల సం రక్షణకు ప్రోత్సాహకాలు..ఎద్దుల కొనుగోలుకు రాయితీలు.. సంప్రదాయ వ్య వసాయ పద్ధతులను ప్రోత్సహించే ప్రత్యేక పథకాల వంటి చర్యలు తీసుకుం టే పురాతన వ్యవసాయ సంస్కృతి కొంతైనా నిలిచే అవకాశం ఉంటుందని పెద్దలు చెబుతారు.కాలచక్రం ఎంత తిరిగినా..నాగలి గీతలు చెరిపేయలేని స త్యం ఏమిటంటే..ఎద్దులు..రైతు..భూమి ఇవన్నీ కలిసే మనిషి జీవన మూలా లు..జోడెడ్ల కనుమరుగు అవుతున్నా..వాటి జ్ఞాపకాలు మాత్రం ప్రతి గ్రామం లోని రైతుల హృదయాలలో నేటికీ పదిలంగా ఉంటాయి.గ్రామ వ్యవసాయ వారస త్వాన్ని నిలబెట్టడానికి ఇప్పటికైనా సమాజం ఒక అడుగు ముందుకు వేసి జోడెడ్ల వ్యవసాయానికి యువతను సమాయత్తం చేయాల్సిన అవసరం ఉంది.ఈ తరం మారితే..వచ్చే తరం ఎద్దు..గేదెలు బర్రెలు.. ఆవులు ఇలా ఉం టాయా అన్న సందేహం కలుగుతోంది.మారిన సాంకేతికత వల్ల గూగుల్లో ఎద్దు ఇలా ఉంటాయా..అని ఎత్తుకోవాల్సిన పరిస్థితులు ఎదురవుతాయి.అం దుకు ప్రభుత్వం.. స్వచ్ఛంద సంస్థలు..యువత ముం దుకు వచ్చి ఎద్ల వ్యవ సాయాన్ని ప్రోత్సహిం చాల్సిన అవసరం ఎంతైనా ఉంది.ప్రభుత్వం అవసర మైన పథ కాలు చేపట్టకుండా ఎద్లతో చేసే వ్యవసాయాన్ని ప్రోత్సహించాల్సిన అవసరం ఎంతైనా ఉంది. ఆదిశగా ప్రభుత్వ అధికారులు.. నాయకులు కృ షియాలని యువకులు కోరుతున్నారు.




## నేటి నుంచి టెట్ పరీక్షలు...

(మొదటి పేజీ తరువాయి..)

అదేవిధంగా ఎలాంటి సభలు, సమావేశాలు, ర్యాలీలకు, మైకులు, డిజేలతో ఊరేగింపులు,ధర్నాలు లు, ప్రచారాలు నిర్వహించరాదని పేర్కొన్నారు. పరీక్షా సమయంలో పరిసరాలలోని ఇంటర్నెట్ సెంటర్స్, జిరాక్స్ షాపులు,స్టేషనరీ దుకాణాలు మూసివేయాలని సూచించారు.పరిక్షా సమయంలో ఎటువంటి ఆటంకాలు జరగకుండా ముందస్తు జాగ్రత్త చర్యల్లో భాగంగా 163 సెక్షన్ అమలు చేస్తున్నట్లు జిల్లా ఎస్పీ తెలిపారు. ఈ నేపథ్యంలో వివిధ వర్గాల ప్రజలు, రాజకీయ పార్టీలు, వివిధ సంఘాల నాయకులు పోలీసులకు సహకరించాలని సూచించారు. అదేవిధంగా పరీక్ష కేంద్రాల వద్ద పటిష్టమైన బందోబస్తుతో పాటు ట్రాఫిక్ ఆంతరాయం కలగకుండా ట్రాఫిక్ పోలీసులు పకడ్బంది చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చూసేందుకు ప్రత్యే నిఘాను ఏర్పాటు చేసినట్లు తెలిపారు.నిబంధనలు అతిక్రమిస్తే చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు.

# నేడు గోదావరి నది హారతి

(మొదటి పేజీ తరువాయి..)




జితేష్ వి. పాటిల్ తెలిపారు. మన దేశంలో నదులు ప్రజల జీవనానికి ఆధారంగా నిలిచి, నాగరికత అభివృద్ధికి మూలాధారంగా పనిచేశాయి. తరతరాలుగా నదులు ప్రజల జీవన విధానం, సంస్కృతి, పర్యావరణంతో ముడిపడి ప్రత్యేక ప్రాధాన్యతను సంతరించుకున్నాయి. అటువంటి నదుల్లో దక్షి ణ భారతదేశంలో ప్రవహించే ప్రధాన నది గోదావరి. చరిత్రాత్మకంగా, సాంస్కృతికంగా విశిష్టత కలిగిన గోదావరి నది తీరప్రాంతాలు అనేక సంప్రదాయాలు, కథనాలకు కేంద్రంగా నిలిచాయి. భద్రాచలం ప్రాంతం కూడా గోదావరి నదితో విడదీయరాని అనుబంధాన్ని కలిగి ఉండి, కాలక్రమేణా ఒక ప్రముఖ సాంస్కృతిక, ఆధ్యాత్మిక కేంద్రంగా అభివృద్ధి చెందింది.ముక్కోటి ఏకాదశి సందర్భంగా నిర్వహించిన "ఏరు – ది రివర్ ఫెస్టివల్"లో భాగంగా గత శనివారం నుండి గోదావరి నదికి నది హారతి కార్యక్రమాన్ని ప్రారంభించామని జిల్లా కలెక్టర్ తెలిపారు. ఈ నది హారతి కార్యక్రమాన్ని ఇకనుండి ప్రతి వారం భద్రాచలంలో నిర్వహించనున్నట్లు పౌరుల అభిప్రాయం మేరకు 3 వ తేదీ రోజున, వచ్చే ప్రతి శనివారం నిర్వహించాలని పేర్కొన్నారు. భద్రాచలం ప్రాంతంలో ప్రవహించే గోదావరి నది ఔన్నత్యాన్ని ప్రజలకు మరింతగా తెలియజేయడంతో పాటు, నది ప్రాముఖ్యతపై అవగాహన పెంపొందించడం మరియు పర్యావరణ పరిరక్షణకు ప్రజలను ప్రోత్సహించడమే ఈ కార్యక్రమం ప్రధాన లక్ష్యమని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో అన్ని వర్గాల ప్రజలు పాల్గొని, గోదావరి నది సంరక్షణ పట్ల అవగాహన పెంపొందించుకోవాలని జిల్లా కలెక్టర్ కోరారు.

# లబో దిబో మన్న కౌలు రైతు

**న్యాయం చేయాలంటూ కౌలు రైతు వేడుకోలు**

**రూ.10 లక్షల వరకు పెట్టుబడి**

ఏన్కూరు,జనవరి 02, ప్రభాత వార్త :

మొక్కజొన్న తోటకు ఐదు లక్షల రూపాయల పెట్టుబడి పెట్టి కలుపు మందు పిచికారి చేసి పంట మొత్తం ఎర్రగా మాడి దెబ్బ తినడంతో లబోదిబోమన్నా డు ఓ రైతు..వివరాలలోకి వెళ్ళితే..తల్లాడ మండలం గోపాలపేట గ్రామానికి చెందిన సాయిని అప్పారావు అనే కౌలు రైతు ఏన్కూరు మండల పరిధిలోని రేపల్లెవాడ గ్రామ శివారులోని 14.ఎకరాల భూమిని కౌలుకు తీసుకొని సాగు చేస్తున్నాడు.14 ఎకరాలలో సింజంట 602 రకం మొక్కజొన్న సీడ్ ను ఓ ఏ జెంట్ ద్వారా కొనుగోలు చేసి విత్తాడు.మొక్కజొన్న పైరులో కలుపు మొక్కలు పెరగడంతో కలుపు మందు పిచికారి చేయడం కోసం ఏనుకూరులో ఓ పురు గుల మందుల దుకాణంలో టింజర్ మరియు అట్రాజన్ అను కలుపు మందు ను కొనుగోలు చేసి పిచికారి చేశాడు.పిచికారి చేసిన నాలుగోవ రోజు నుంచి మొక్కజొన్న తోట ఎర్రపడి..మాడిపోవడం మొక్క ఎదుగుదల లేక కుల్లిపోవ డంతో కౌలు రైతు గమనించాడు.దాంతో విత్తన కంపెనీ వారికి మరియు కలు పు మందు ఇచ్చిన పురుగు మందు దుకాణ యజమానులకు ఆయన సమాచారం అందించాడు.దాంతో వారు రేపల్లెవాడ గ్రామ శివారులోని సాగు చేసి న మొక్కజొన్న తోటను పరిశీలించారు.విత్తనాలు ఇచ్చిన కంపెనీ వారు విత్త నం నాణ్యమైనదేనంటూ..కలుపు మందు ఇచ్చిన పురుగుమందుల యజ మాని ఇచ్చిన కలుపు మందు నాణ్యమైనదేనంటూ వ్యవసాయ అధికారులు శాంపిల్స్ సేకరించి ఎక్కడ పొరపాటు జరిగిందో తెలపాలని అన్నారు.





కౌలు రైతు ఆవేదన...సాయిని అప్పారావు.

సొంత భూమి లేక ఎన్నో కష్టాలు పడి కౌలుకు భూమిని తీసుకొని సంవత్సరా నికి ఐదు లక్షల రూపాయలు వెచ్చించి వ్యవసాయం చేస్తున్నానని ఈ మొక్క జొన్న పంట కోసం ఐదు లక్షల రూపాయలు పెట్టుబడి పెట్టానని..మొక్కజొన్న చేలో కలుపు పెరగడంతో కలుపు మందు తీసుకువచ్చి పిచికారి చేయడంతో పంట మొత్తం నాశనం అయిందని ఆయన ఆవేదన వ్యక్తం చేశాడు.ఎన్నో ఆ శలతో సాగు చేస్తున్న పంట ఇలా నాశనం అవుతుంది అని అనుకో లేదని.. మాకు ఇద్దరు ఆడపిల్లలు ఉన్నారని ఇంత నష్టం భరించలేనని ఆయన ఆవే దన వ్యక్తం చేశారు.పంట చేతికొస్తే బయటి తెచ్చిన అప్పులు తీరుద్దా మని అనుకున్నానని ఆయన వాపోయాడు.వ్యవసాయ శాఖ అధికారులు తక్షణ మే చర్యలు చేపట్టి తనకు న్యాయం చేయాలని కౌలు రైతు సాయిని అప్పారావు దంపతులు అభ్యర్థించారు.

## కారేపల్లి ప్రెస్ క్లబ్ కు నూతన సంవత్సర శుభాకాంక్షలు

**వైరా ఎమ్మెల్యే మాలోతు రామదాసు నాయక్**

కారేపల్లి జనవరి 2 ప్రభాతవార్త

కారేపల్లి ప్రెస్ క్లబ్ సభ్యులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు శుక్రవారం తెలియజేశారు. ఈ సందర్భంగా ప్రెస్ క్లబ్ అధ్యక్షులు బి శ్రీనివాసరావు కు.. ఎమ్మెల్యే రాందాస్ నాయక్ సూచన మేరకు సింగరేణి సర్పంచ్ మేదరి టోనీ వీర ప్రతాప్ పుష్పగుచ్చం ఇచ్చి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా సర్పంచ్ టోని మాట్లాడుతూ... అధికారులు, ప్రజా ప్రతినిధులకు , ప్రజలకు మధ్య వారధిగా, ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా సమాజ సేవలో తమ వంతు పాత్రను పోషిస్తున్న పాత్రికేయుల కృషి చాలా గొప్పది అన్నారు. ఈ కార్యక్రమంలో... ప్రెస్ క్లబ్ అధ్యక్షులు బి శ్రీనివాసరావు, సీనియర్ జర్నలిస్టులు ఏపూరి లక్ష్మీ ‌నారాయణ, కొండపల్లి వెంకటేశ్వర్లు, పగడాల నాగేశ్వరరావు, తేళ్ళ శ్రీనివాసరావు, కొత్తూరు శ్రీనివాసరావు, బానోతు బాలు నాయక్, ముక్క వెంకటేశ్వర్లు, ధరావత్ కళ్యాణ్, జంగా నరేష్, కేతిమల్ల సురేష్, కందుల ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## మద్యం సేవించి వాహనాలు నడుపుతూ

**పట్టుబడిన 250 మందిపై కేసులు: ట్రాఫిక్ ఏసీపీ**

ఖమ్మం క్రైమ్, ప్రభాతవార్త.

నూతన సంవత్సరం సందర్భంగా బుధ, గురు, రెండు రోజుల్లో నగర పరిధిలో ట్రాఫిక్ పోలీసులు డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు చేపట్టారని, నగరంలో మద్యం సేవించి వాహనాలు నడిపి ట్రాఫిక్ పోలీసులకు పట్టుబడిన 76 మంది వాహనదారులతో పాటు కమిషనరేట్ వ్యాప్తంగా 250 మందిపై కేసులు నమోదు అయినట్లు ట్రాఫిక్ ఏసీపీ శ్రీనివాసులు తెలిపారు.రోడ్డు ప్రమాదాల నివారణలో భాగంగా మద్యం సేవించి వాహనాలు నడుపుతున్న వారిపై ట్రాఫిక్ పోలీసులు ఆకస్మికంగా రోడ్లపై డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు నిర్వహిస్తూ....మద్యం మత్తులో పట్టుబడిన వారిపై న్యాయస్థానాల్లో ఛార్జిషీట్‌లు దాఖలు చేస్తున్నారని, ఈ నేపథ్యంలో ఇటీవల మద్యం సేవిస్తూ తనిఖీల్లో పట్టుబడిన వారికి శిక్ష విధించడంతో పాటు మరికొందరి రెండు వేల నుండి మూడు వేల వరకు జరిమానా విధించారని తెలిపారు.

## ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించ డంలో ముందంజలో పి ఆర్ టి యు ఎంఈఓ జీ.వెంకట్



కామేపల్లి, జనవరి 2 ప్రభాతవార్త:

ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారంలో పి ఆర్ టి యు ముందు వరుసలో నిలుస్తుందని మండల విద్యాశాఖాధికారి జి.వెంకట్ వెల్లడించారు.శుక్రవారం కామే పల్లి మండలం ముచ్చర్ల జాస్తిపల్లి ప్రభు త్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పి ఆర్ టి యు మండల శాఖ క్యాలెండర్లను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో అనే క ఏళ్లుగా ఉపాధ్యాయుల సమస్యల కో సం పోరాడుతూ వివిధ మేనేజ్మెంట్ల ఉ పాధ్యాయుల సమస్యల పట్ల అవగాహ నతో సమస్యలను పరిష్కరించడంలో ముందుంటుందని పేర్కొన్నారు .నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. జిల్లా ఉపాధ్యక్షులు గుడిపూడి శ్రీనివాసరావు మాట్లాడుతూ అనేక సంవత్సరాలుగా వివిధ రకాల పెండింగ్ బిల్లులను వెంటనే మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. మండల అధ్యక్ష కార్యదర్శులు పిట్టల. రాములు,తేజావత్ వెంకన్న.రాష్ట్ర బాధ్యులు లాకావత్ బాలాజీ, నునావత్ వెంకన్న, జిల్లా బాధ్యులు హరిప్రసాద్, వెంకట్ రెడ్డి,మండల బాధ్యులు జైబా, మాలిక, పవన్, రాంబాబు, రామయ్య, మాధవరావు, లాల్ సింగ్, గౌస్, శ్రీనివాస్ వెంకటేశ్వర్లు, దశరథ్ రామ్, వి వెంకన్న, వెంకటేష్, తదితరులు పా ల్గొన్నారు.

## క్రైస్తవులంటేనే ప్రేమతత్వం కలిగి ఉండాలి

కారేపల్లి జనవరి 2 ప్రభాతవార్త

క్రైస్తవులంటేనే ప్రేమతత్వం కలిగి ఉండాలని ప్రజలందరికీ క్షేమం కోసమే ప్రార్థనలు నిర్వహిస్తున్నామని సికింద్రాబాద్ కు చెందిన పాస్టర్ అక్బర్ ఖాన్ అన్నారు. సింగరేణి మండలంమాదారం ప్రభు యేసు ప్రార్థన మందిరంలో తన్నీరు పురుషోత్తమ చౌదరి ఆధ్వర్యంలో శుక్రవారం ఉపవాస ప్రార్థనలు నిర్వహించారు. ఈ సందర్భంగా అక్బర్ ఖాన్ మాట్లాడుతూ క్రైస్తవులు ఎలా ఉండాలి ఉపవాసాలు ఎలా చేయాలి దేవుడికి ఎంత దగ్గర ఉండాలి వివరించారు. ఏసుక్రీస్తు బోధనలు ఇప్పటికీ, ఎప్పటికీ ప్రపంచంలోని మానవాళికి మార్గదర్శకమని అన్నారు. అన్ని మతాల సారాం శం మానవత్వమేనని, ఆయన ఎంచుకున్న మార్గం అందరికీ దిక్సూచిగా నిలుస్తున్నదని కొనియాడారు. ఇతరులపై ప్రేమ, సహనం, శాంతి, సేవాభా వం వంటి గొప్ప గుణాలను ఆచరించాలని శాంతి దూత ఇచ్చిన సందేశం మ నందరికీ ఆదర్శంగా నిలుస్తుందని తెలిపారు. భాగం రూప నాగేశ్వరరావు మాదారం గ్రామ సర్పంచ్ అజ్మీర ఉమా నరేష్ పాపినేని సత్యనారాయణ కాసాన్ లక్ష్మీ ‌నారాయణ కుర్ర శీను మోతిలాల్ శ్యామలాల్ పాపిని నాగేశ్వరరావు తదితరులున్నారు.

## 4న జాస్తిపల్లిలో సిపిఎం వైరా డివిజన్ విస్తృత స్థాయి సమావేశం

**ముఖ్య అతిథులుగా హాజరవుతున్న సిపిఎం రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ, పోతినేని,నున్నా**

**కామేపల్లి లో జరిగిన విలేకరుల సమావే శంలో వెల్లడించిన సిపిఎం వైరా డివిజన్ కార్యదర్శి భూక్యా వీరభద్రం**

కామేపల్లి, జనవరి 2 ప్రభాతవార్త:

భవిష్యత్ పోరాటాల రూపకల్పన కోసం సిపిఎం వైరా డివిజన్ కమిటీ ఆధ్వర్యం లో ఈనెల 4న కామేపల్లి మండల పరిధి లోని జాస్తిపల్లి గ్రామంలో వైరా డివిజన్ స్థాయి విస్తృత సమావేశం జరుగుతుంద ని సిపిఎం వైరా డివిజన్ కార్యదర్శి భూ క్యా వీరభద్రం తెలిపారు.కామేపల్లి సిపి ఎం కార్యాలయంలో శుక్రవారం జరిగిన విలేకరుల సమావేశంలో జిల్లా కమిటీ సభ్యులు దిగ్గి కృష్ణ, డివిజన్ కమిటీ స భ్యులు బాదావత్ శ్రీనివాస్,కొత్త శివరా మకృష్ణ (చిన్న)తో కలిసి మాట్లాడారు. ప్రజా సమస్యలపై ఆందోళన పోరాటాలు, ఇంటింటికి సిపిఎం కార్యక్రమం విస్తృత స్థాయి సమావేశంలో పిలుపు ఇవ్వబోతు న్నమని ఆయన తెలిపారు.విస్తృత స్థాయి సమావేశానికి ముఖ్యఅతిథులుగా సిపి ఎం తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ,రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు పోతినే ని సుదర్శన్ రావు,జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు తో పాటు జిల్లా డివిజన్ నాయకులు పాల్గొంటారని ఆయన తెలి పారు,డివిజన్ వ్యాప్తంగా కారేపల్లి,ఏన్కూ ర్, వైరా మున్సిపాలిటీ, వైరా మండలం, కొణిజర్ల మండలం నుంచి 300 మంది ప్రతినిధులు, ప్రజా సంఘాల నాయకులు హాజరవుతున్నట్లు ఆయన వెల్లడించారు, ఆహ్వానితులంతా సకాలంలో హాజరై విస్తృత స్థాయి సమావేశం ను జయప్ర దం చేయాలని అయన కోరారు.



## టీఎస్ టిటిఎఫ్ క్యాలెండర్ ను ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్ రాష్ట్ర ఉపాధ్యక్షులు లింగా నాయక్

కామేపల్లి, జనవరి 2 ప్రభాతవార్త :



ఖమ్మం కలెక్టరేట్ కార్యాలయంలో తెలం గాణ స్టేట్ ట్రైబల్ టీచర్ ఫెడరేషన్ ( టీఎస్ టిటిఎఫ్ ) క్యాలెండర్ ను జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి చేతుల మీదు గా శుక్రవారం ఆవిష్కరించడం జరిగింది. అనంతరం జిల్లా విద్యాశాఖ అధికారిణి చైతన్య జైని చే కూడా ఆవిష్కరించడం జరిగింది.నూతన సంవత్సరం క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమంలో టీఎస్ టిటిఎ ఫ్ రాష్ట్ర అధ్యక్షులు బానోత్ ఈరు నాయ క్,రాష్ట్ర ఉపాధ్యక్షులు జి.లింగా నాయక్, ఖమ్మం జిల్లా అధ్యక్షులు మంగ్యా నాయ క్, ప్రధాన కార్యదర్శి పాపాలాల్, మహ బూబాబాద్ జిల్లా అధ్యక్షులు భద్రు నాయక్,ఖమ్మం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ సీతారాం,కామేపల్లి మండల అధ్యక్షులు దేవా సింగ్, ప్రధాన కార్యదర్శి దశ్రూ,నా యకులు రాము తదితరులు పాల్గొన్నారు.



# అధికారులకు, ప్రజలకు మధ్య వారధి వార్తపత్రిక

- భద్రాచలం సీఐ నాగరాజు, భద్రాద్రి దేవస్థానం ఏఈఓ శ్రావణ్
- వార్త పత్రిక నూతన క్యాలెండర్ ఆవిష్కరణ

**భద్రాచలం టౌన్, ప్రభాతవార్త :**





అధికారులకు ప్రజలకు మధ్య వాహన వార్త పత్రిక అని భద్రాచలం సీఐ నాగరాజు, భద్రాచలం శ్రీ సీతారామచంద్ర స్వామి వారి దేవస్థానం సహాయ కార్య నిర్వహణ అధికారి శ్రావణ్ కుమార్ లు అన్నారు. వార్త రీజినల్ మేనేజర్ జాగు వెంకటరత్నం ఆదేశాల మేరకు శుక్రవారం వార్త పత్రికకు సంబంధించిన నూతన సంవత్సర క్యాలెండర్ ను భద్రాచలం శ్రీ సీతారామచంద్ర స్వామి వారిలో ఆవిష్కరించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన సీఐ నాగరాజు, ఏఈఓ శ్రావణ్ కుమార్ మాట్లాడుతూ... నిజాలను నిర్భయంగా రాయడంలో వార్త పత్రిక ముందుంజ అని, ఈ సంవత్సరం కూడా ప్రజల సమస్యలను వెలుగులోని తీసుకుని వచ్చి పరిష్కార దిశగా తమ వంతు పాత్ర వహించాలని, వార్త పత్రిక దిన దినాభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బ్యూరో చీఫ్ పీ.వీ. నరసింహారావు, జిల్లా స్టాపర్ శంకర్, మణుగూరు స్టాపర్ లు వెంకట్, కిషోర్, సత్తుపల్లి స్టాపర్ త్రిమూర్తులు, భద్రాచలం రిపోర్టర్లు శ్రీ శ్రీ, వెంకట్, రాంబాబు, లక్ష్మీ నరసింహ నాయుడు, లలిత జ్యోతి, జిల్లాలోని తదితర మండలాల పాత్రికేయులు పాల్గొన్నారు.

# కె.ఎల్.ఆర్ బస్సు ప్రమాదంపై సమగ్ర విచారణ జరిపించాలి

- విద్యార్థులకు మెరుగైన వైద్యం అందించాలి...
- సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు ఏజే రమేష్ డిమాండ్


**భద్రాచలం,క్రైమ్ ప్రభాతవార్త:**



కేఎల్ఆర్ ఇంజనీరింగ్ కాలేజ్ బస్సు ప్రమాదంపై సమగ్ర విచారణ జరిపించాలని, ప్రమాదంలో గాయపడిన విద్యార్థిని, విద్యార్థులకు తక్షణమే మెరుగైన వైద్యం అందించాలని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు ఏజే రమేష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రమాదానికి గురైన విద్యార్థులను హుటాహుటిన భద్రాచలం ప్రభుత్వ ఏరియా హాస్పిటల్ కు తరలించగా భద్రాచలం ప్రభుత్వ ఏరియా హాస్పిటల్ నందు చికిత్స పొందుతున్న విద్యార్థులను సిపిఎం బృందం పరామర్శించింది. గాయపడిన విద్యార్థుల పరిస్థితి గురించి డాక్టర్లను వివరాలు అడిగి తెలుసుకోవడం జరిగింది. 32 మంది విద్యార్థులు గాయపడ్డారని వారందరికీ వైద్యం అందించడం జరుగుతుందని అందులో ఐదుగురు విద్యార్థులకు తీవ్ర గాయాలయ్యాయని ఒక విద్యార్థికి సీరియస్ గా ఉందని వైద్యులు తెలిపారు. వారిని మెరుగైన వైద్యం కోసం ప్రైవేటు హాస్పిటల్స్ కి తరలించడం జరిగిందని అన్నారు. ఈ సందర్భంగా సిపిఎం బృందం ప్రమాదానికి గల కారణాలను విద్యార్థులను అడిగి తెలుసుకోవడం జరిగింది.విద్యార్థులు తెలిపిన సమాచారం మేరకు రెండు బస్సులు ఉండగా గత వారం రోజుల క్రితం ఒక బస్సు రిపేరు అవడంతో రెండు బస్సుల నందు ప్రయాణించాల్సిన విద్యార్థులను ఒక బస్సులోనే తీసుకువెళ్లడం జరుగుతుందని, ఓవర్ లోడ్ తో ప్రయాణించడంతోపాటు అతివేగంగా డ్రైవర్ బస్సు నడపడం ద్వారా ఈ ప్రమాదం జరిగిందని ఏ. జె. రమేష్ అన్నారు. బస్సు రిపేరు అయితే ప్రత్యామ్నాయంగా మరో బస్సును ఏర్పాటు చేయాలి తప్ప రెండు బస్సుల్లో ప్రయాణించే విద్యార్థులు మొత్తాన్ని ఒక బస్సులోనే తరలించడం సరైనది కాదని అన్నారు. కాలేజీ బస్సులకు సంబంధించి కేఎల్ఆర్ అధికారులు ఫిట్ నెస్ సర్టిఫికెట్ ఇచ్చారా ? ఇచ్చి ఎంత కాలమైంది ? విద్యా సంవత్సరం ప్రారంభం లోనే బస్ ల అన్నింటిని తనిఖీలు చేశారా ? లేదా ? తదితర అంశాలన్నింటిపైన సమగ్ర విచారణ చేయాలని డిమాండ్ చేశారు.ఎప్పటికప్పుడు ఆర్టీవో అధికారులు పరిశీలించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం భద్రాచలం పట్టణ కార్యదర్శి గడ్డం స్వామి, కార్యదర్శి వర్గ సభ్యులు వై వెంకట రామారావు, పట్టణ కమిటీ సభ్యులు కుంజా శ్రీనివాస్, కోరాడ శ్రీనివాస్, ఎస్ భూపేంద్ర, ఎన్. నాగరాజు తదితరులు పాల్గొన్నారు..

# యాదవ్ సామాజిక వర్గం ప్రజాప్రతినిధులకు ఘన సన్మానం

**బూర్గంపహాడ్, ప్రభాతవార్త:**





బూర్గంపహాడ్ మండల పరిధిలోని లక్ష్మీ మ్మపురం లో గురువారం అఖిల భారత యాదవ మహాసభ ఆధ్వర్యంలో బూర్గంపహాడ్ మండల శ్రీ కృష్ణ యాదవ సేవా సమితి చైర్మన్ గల్లా నాగభూషయ్య యాదవ్ అధ్యక్షతన ఇటీవల జరిగిన స్థానిక సంస్థల ఎన్నికల లో పోటీ చేసి సర్పంచ్ ఉప సర్పంచ్ వార్డు సభ్యులు గా విజయం సాధించిన యాదవ ప్రజాప్రతినిధులకు ఘనంగా సన్మానించారు . ముందుగా టేకులచెరువు గ్రామం నుంచి సర్పంచిగా గెలిచిన బోళ్ల సైదమ్మ శ్రీశైలం యాదవ్, కోయగూడెం గ్రామం నుంచి సర్పంచిగా గెలిచిన కొండమ్మ కొండలరావు, మోతే ఉపసర్పంచ్ గా గెలిచిన మోడెం రాధాకృష్ణ యాదవ్, వార్డు సభ్యులు గా నాగినేనిప్రోలు రెడ్డిపాలెం గొమ్మూరు నుండి ఉప్పర్ల మోహన్ యాదవ్, టేకుల చెరువు నుండి శ్రీ బోళ్ళ శ్రీశైలం యాదవ్, జక్కుల సునీత రాంబాబు యాదవ్ ,బండారి సుశీల వెంకన్న యాదవ్, లక్ష్మీ మ్మపురం నుండి బూరం రేణుక, బోళ్ళ మహేశ్వరి, ఇటీవలే జైపూర్ లో జరిగిన అందాల పోటీలలో మిస్ టీన్ తెలంగాణగా ప్రీతి ప్రకాష్ యాదవ్ ను ఘనంగా సన్మానించారు .ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ బూరం శ్రీనివాసరావు యాదవ్, అఖిల భారత యాదవ మహాసభ మండల అధ్యక్షులు చేతుల పెదవీర్రాజు కార్యదర్శి డేగల ధర్మయ్య, లక్ష్మీ మ్మపురం కన్వీనర్ వీరబోయిన లింగయ్య టేకుల చెరువు గ్రామ కన్వీనర్ పాండవుల దర్గయ్య, ముసలమడుగు గ్రామ కన్వీనర్ మేకల నరసింహారావు, సారపాక కో కన్వీనర్లు కన్నెబోయిన కృష్ణారావు, పిడుగు కొండలరావు, మెండే చంద్రశేఖర్, తాటికాయల సతీష్, బండారి సత్యనారాయణ ,సాపిరాల పెద్దిరాజు ,వీరబోయిన సంజీవరావు, పోల్నేడి వెంకట్రామారావు, గల్లా మోహన్ రావు ,జి ఆంజనేయులు, పాండురంగారావు, పిడుగు వంశీ, రమేష్ ,కన్వీనర్ కో కన్వీనర్లు కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు




# ఉన్నతమైన ఆలోచనలతో కొత్త సంవత్సరాన్ని ప్రారంభిద్దాం..

- భద్రాచలం ఎంఆర్ఓ ధనియాల వెంకటేశ్వర్లు
- రేషన్ డీలర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నూతన సంవత్సర వేడుకలు

**భద్రాచలం,టౌన్ ప్రభాతవార్త:** ఉన్నతమైన ఆలోచనలతో కొత్త



సంవత్సరాన్ని ప్రారంభించాలని భద్రాచలం తాసిల్దార్ ధనియాల వెంకటేశ్వర్లు కోరారు. శుక్రవారం తాసిల్దార్ కార్యాలయంలో రేషన్ డీలర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన నూతన సంవత్సర వేడుకలలో తాసిల్దార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత సంవత్సరం లో జరిగిన అనుభవాలను తీసుకొని భవిష్యత్తుపై ప్రణాళిక బద్ధంగా ముందుకు వెళ్లాలని కోరారు. భద్రాచలం రేషన్ డీలర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అనేక రకాల సామాజిక సేవా కార్యక్రమాలలో పాల్గొనటం అభినందనీయమని అన్నారు. ప్రజలకు నాణ్యమైన సేవలు అందించడం లో రేషన్ డీలర్ల కీలకపాత్ర అని ఎమ్మార్వో అభిప్రాయపడ్డారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన సన్నబిప పథకం ప్రజలకు ఎంతో మేలు జరుగుతుందని కొత్తగా కార్డులు పొందిన ప్రతి కుటుంబానికి సన్నబియ్యాన్ని పంపిణీ చేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు సందీప్ పట్టణ రేషన్ డీలర్స్ పండు తదితరులు పాల్గొన్నారు.

# కె.ఎల్.ఆర్ ఇంజనీరింగ్ కాలేజ్ బస్సు ప్రమాదంపై పొదేం దిగ్భ్రాంతి

**భద్రాచలం టౌన్ ప్రభాతవార్త :** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వాపురం మండలం మొండికుంట సమీపంలో శుక్రవారం ఉదయం జరిగిన బస్సు ప్రమాద ఘటన పై రాష్ట్ర అటవీ అభివృద్ధి శాఖ కార్పొరేషన్ చైర్మన్ పొదేం వీరయ్య దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు.ప్రమాదంలో గాయపడిన విద్యార్థులను వెంటనే భద్రాచలం ప్రభుత్వ ఏరియా ఆసుపత్రికి తరలించగా పొదెం వీరయ్య గారు స్వయంగా ఆసుపత్రికి వెళ్లి చికిత్స పొందుతున్న క్షతగాత్ర విద్యార్థులను పరామర్శించారు. వారి ఆరోగ్య పరిస్థితిపై వైద్యులను అడిగి తెలుసుకొని, గాయపడిన విద్యార్థులకు అత్యుత్తమ వైద్యం అందించాలని ఆరోగ్యశాఖ అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు.ఈ ఘటనలో మొత్తం 32 మంది విద్యార్థులు గాయపడగా, అందులో ఐదుగురికి తీవ్ర గాయాలు కాగా, ఒకరి పరిస్థితి విషమంగా ఉన్నట్లు వైద్యులు తెలిపారు. అవసరమైన వారికి మెరుగైన చికిత్స నిమిత్తం ప్రైవేట్ ఆసుపత్రులకు తరలించే ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా పొదెం వీరయ్య ఈ ప్రమాదానికి గల కారణాలపై సమగ్ర విచారణ జరపాలని రెవెన్యూ, రవాణా మరియు సంబంధిత శాఖ అధికారులను ఆదేశించారు. విద్యార్థుల భద్రతే ప్రథమ ప్రాధాన్యంగా చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు.ప్రమాదంలో గాయపడిన విద్యార్థులు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షి స్తూ, ప్రభుత్వం వారి వెంట ఉంటుందని పొదెం భరోసా ఇచ్చారు. ఆయన వెంట భద్రాచలం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పరిమి శ్రీనివాసరావు, కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.



# 2026 టీఎస్ యుటిఎఫ్ - టిఎఫ్ డైరీ ఆవిష్కరణ

**భద్రాచలం టౌన్ ప్రభాతవార్త :**

భద్రాచలం మండల కమిటీ ఆధ్వర్యంలో 2026 సంవత్సరానికి సంబంధించిన టీఎస్ యుటిఎఫ్–టిఎఫ్ డైరీని మండల విద్యాశాఖ అధికారి తోటపల్లి రమ గారు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, డైరీతో పాటు ఉపాధ్యాయులకు అందించిన అధ్యాపక దర్శిని ఉపాధ్యాయులకు సమగ్ర మార్గదర్శకంగా ఉపయోగపడుతుందని అన్నారు. ప్రతి ఉపాధ్యాయుడు దీనిని శ్రద్ధగా అధ్యయనం చేసి, విద్యా వ్యవస్థ అభివృద్ధికి మరింత సేవలందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో టీఎస్ యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి విజయకుమార్ పాల్గొని మాట్లాడుతూ, 2026 సంవత్సరం పోరాటాల సంవత్సరం గా టీఎస్ యుటిఎఫ్ భావిస్తుందని, రాబోవు కాలంలో సర్వీస్ నిబంధనలు రూపొందించాలని, ఈ సర్వీస్ టీచర్లకు టెట్ నుంచి మినహాయింపు ఇవ్వాలని, ఆమోదయోగ్యమైన పిఆర్సి ప్రకటించాలని, రిటైర్ అయిన ఉపాధ్యాయులకు బెనిఫిట్స్ మంజూరు చేయాలని, బకాయి బడ్డ డిఏలను వెంటనే ప్రకటించాలని తదితర ఉపాధ్యాయుల సమస్యల పోరాట కార్యక్రమాలు




పెద్ద ఎత్తున టీఎస్ యుటిఎఫ్ నిర్వహించనున్నదని, ఉపాధ్యాయులు పెద్ద సంఖ్యలో భాగస్వామ్యం కావాలని తెలియజేశారు. వృత్తి నైపుణ్యాలను పెంపొందించడంలో ఇలాంటి డైరీలు కీలక పాత్ర పోషిస్తాయని తెలిపారు. సీనియర్ ఉపాధ్యాయులు రాజా శ్రీనివాస్, మండల అధ్యక్షులు కొమరం శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి పి.ఎస్.వి. ప్రసాద్ బాబు, సాంస్కృతిక కార్యదర్శి పూసం భారతి పాల్గొని తమ అభిప్రాయాలను వెల్లడించారు. అలాగే ప్రభుత్వ ఉన్నత పాఠశాల కాంప్లెక్స్ ఇంచార్జ్ పూర్ణతో పాటు ఉపాధ్యాయులు విజయలక్ష్మి ్ర, రజిని, సుజాత, పరిణీత, మమత, అమీనాభి, రమాదేవి తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొని డైరీ ఆవిష్కరణను విజయవంతం చేశారు.

# పి.ఆర్.టి.యు టిఎస్ వాల్ క్యాలెండర్ 2026 ఆవిష్కరణ

**దుమ్ముగూడెం ప్రభాతవార్త:**

ఎస్.ఎన్ ఎ. యం. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నరసాపురం నందు పిఆర్టియు రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు కారంపూడి దశమ్ బాబు ఆవిష్కరించారు ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారంలో పి ఆర్ టి యు ఎప్పుడు ముందుంటుందని రిటైర్డ్ ఉపాధ్యాయులకు రావాల్సినటువంటి పెన్షన్ బెనిఫిట్స్ ,మెడికల్ బిల్లులు, సరెండర్ లీవు, సప్లిమెంటరీ బిల్లులు చెల్లించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో పి ఆర్ టి యు దుమ్ముగూడెం మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు దగ్గుపల్లి



శ్రీనివాస రావు, బోళ్ల మల్లికార్జునరావు, ఆర్. నాగరాజు ,ఎల్ శివ ,వెంకట్రావు, మధుసూదన్ రావు, స్వామి ,కేజియా, సాయి కుమారి, జ్యోతి, అనురాధ, ధరణి సౌందర్య తదితరులు పాల్గొన్నారు

# దుమ్ముగూడెంలో ఘనంగా పొదెం వీరయ్య జన్మదిన వేడుకలు

**దుమ్ముగూడెం ప్రభాతవార్త:** దుమ్ముగూడెం మండలంలో శుక్రవారం తెలంగాణ ఫారెస్ట్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ భద్రాచలం నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే పొదెం వీరయ్య 59వ జన్మదిన సందర్భంగా జన్మదిన వేడుకలు కాంగ్రెస్ పార్టీ మండల కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. దుమ్ముగూడెం మండలంలోని అచ్యుతాపురం, దుమ్ముగూడెం గ్రామాలలో గ్రామస్తులు,గ్రామ పెద్దలు, పార్టీ కార్యకర్తలు సమక్షంలో కేకు కటింగ్ నిర్వహించి గ్రామం పరిధిలోగల వృద్ధులకు వికలాంగులకు దుప్పట్ల పంపిణీ నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వీరమాచినేని వినీల్ మాట్లాడుతూ పొదెం వీరయ్య గారు నీతి, నిజాయతి కలిగిన వ్యక్తి అని రాజకీయాలలో మచ్చలేని వ్యక్తిగా పేరు తెచ్చుకున్నారని ప్రజలకి మంచి చేయడం లో వీరయ్య గారు ఎప్పుడు ముందు ఉంటారని అన్నారు. వారి జన్మదిన సందర్భంగా సేవా కార్యక్రమాలు చేయడం సంతోషంగా ఉందని అన్నారు. వారు ఇలాంటి మరిన్ని జన్మదిన చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ మండల అధ్యక్షులు బైరెడ్డి సీతారామారావు, లంకా శ్రీనివాసరావు, మండల కాంగ్రెస్ ఉపాధ్యక్షులు మోటుపల్లి నటరాజస్వామి, తెల్లం హరికృష్ణ,



పైడిగూడెం చిన్న నల్లబెల్లి సర్పంచులు కంగాల వెంకటేష్,తునికి జయరావు జిల్లా మీడియా అండ్ కమ్యూనికేషన్ చైర్మన్ కనుబుద్ధి దేవా,పర్ణశాల పంచాయతీ ఉపసర్పంచ్ వాగే శ్రీధర్, డివిజన్ సేవాదళ్ అధ్యక్షులు పిలకా వెంకటరమణారెడ్డి,యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు సిద్ధి ప్రవీణ్,సీనియర్ కాంగ్రెస్ నాయకులు సిరపు అప్పల రెడ్డి, గడ్డం బాలాజీ, కెల్లా శేఖర్, జీరి సత్యనారాయణరెడ్డి,కొండపల్లి నరేంద్ర, సందీప్ రెడ్డి,సంగీత రావు, సోయం నరసింహ రావు,పిసోడి మారయ్య,సోయం సత్తిబాబు, పూణేం కన్నయ్య,తెల్లం రాజు,తెల్లం వీరాస్వామి,కొమరం గజేంద్ర ఆదివాసీ నాయకులు మల్లు దొర మహిళా నాయకులు మడకం ఐశ్వర్య, గంట్ల ప్రశాంతి, బుర్రి లావణ్య,పాయం నర్సి రత్నం, శివ, వంశీ,నలగట్ల కుమార్ ఈ కార్యక్రమం లో గ్రామ ప్రజలు, కాంగ్రెస్ కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# పిఆర్టియు టీఎస్ జిల్లా క్యాలెండర్ ఆవిష్కరణ

**దుమ్ముగూడెం ప్రభాతవార్త:**

ప్రభుత్వ ఆశ్రమ బాలికల ఉన్నత పాఠశాల రామచంద్రుని పేట దుమ్ముగూడెం మండలం నందు శుక్రవారం పిఆర్టియు టీఎస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా....2026 క్యాలెండర్ ఓపెనింగ్ టి.రాధాకృష్ణ హెచ్ఎం, పిఆర్టియు టిఎస్ రాష్ట్ర కార్యదర్శి బి.సైదులుతో కలిసి క్యాలెండర్ ఆవిష్కరణ చేసి ఉన్నారు. ఈ కార్యక్రమం యందు ఉపాధ్యాయులకు మరియు ఉద్యోగులకు రావలసిన డి.ఏ.లు, పెండింగ్ బిల్స్, పిఆర్సి,హెల్త్ కార్డ్స్, రిటైర్మెంట్ బెనిఫిట్స్, అన్ని సమస్యలను పరిష్కరించవలసిందిగా ప్రభుత్వాన్ని కోరుచున్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయినీ,




ఉపాధ్యాయులు టి. గోపాలకృష్ణ,పద్మ,శాంతి, కృష్ణకుమారి, అనూష, జయ, సరస్వతి, శ్రీదేవి జయమ్మ, పార్వతి, భీమరాజు, బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# నాణ్యమైన విద్యతోనే ప్రభుత్వ పాఠశాలలు బలోపేతం..

## - మండల విద్యా శాఖ అధికారి ఎన్.వి.యన్.ఏ.వాసవీ దేవి

**ఏన్కూరు, జనవరి 02, ప్రభాతవార్త :**

ప్రాథమిక..ఉన్నత పాఠశాలలో నాణ్యమైన విద్యతోనే బలోపేతం చేయడం లో ఉపాధ్యాయులు కీలక పాత్ర పోషించాలని ఏన్కూరు మండల విద్యా శా ఖ అధికారి యన్.వి.యన్.ఏ.వాసవీ దేవి అన్నారు.మండల కేంద్రమైన ఏ న్కూరులోని మండల ఎమ్మార్సీ భవనం నందు 2026 సంవత్సరానికి సం బంధించిన టీఎస్ యూటిఎఫ్ డైరీలు..వాల్ క్యాలెండర్లను ఆమె ఆవిష్కరిం చారు.ఈ సందర్భంగా మండల విద్యాశాఖ అధికారి వాసవి దేవి మాట్లాడు తూ..ప్రభుత్వ పాఠశాలల పరిరక్షణ..నాణ్యమైన విద్య అందించడంలో ఉపా ధ్యాయులు బాధ్యతగా తీసుకొని కృషి చేయాలని ఆమె సూచించారు.విద్యా వ్యవస్థ అభివృద్ధికి టీఎస్ యూటీఎఫ్ చేపడుతున్న కార్యక్రమాలు అభినంద నీయమని ఆమె పేర్కొన్నారు.అదే విధంగా టీఎస్ యూటీ ఎఫ్ జిల్లా కార్యద ర్శి డిఎస్.నాగేశ్వరరావు మాట్లాడుతూ.. 2026లో ఉపాధ్యాయుల సర్వీస్ నిబంధనలు రూపొందించి..పర్యవేక్షణ అధికారుల ఖాళీలను భర్తీ చే యాలని ఆయన అన్నారు.పాఠశాల విద్యాశాఖలో పర్యవేక్షణ లోపం వల్ల స మస్యలు తలెత్తుతున్నాయని ఆయన తెలిపారు.గిరిజన సంక్షేమ శాఖలో ప నిచేస్తున్న పండిట్స్.. పీఈటి పోస్టులు అప్ గ్రేడు చేసి పదోన్నతులు కల్పించా లని..కన్వర్టెడ్ ఆశ్రమ పాఠశాలలు స్థాపించి నేటికీ 13 సంవత్సరాలు గడు స్తున్న ఒక్క పోస్టు కూడా నేటికీ మంజూరు చేయకుండా కాలయాపన చేస్తు న్నారని..తాత్కాలిక ఉపాధ్యాయులతో సర్దుబాటు చేయటం వల్ల గిరిజన విద్యార్థులు తీవ్రంగా నష్టపోతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.

క న్వర్టెడ్ ఆశ్రమ పాఠశాలల్లో ఉపాధ్యాయ పోస్టులు వెంటనే మంజూరు చేసి పదోన్నతి ద్వారా భర్తీ చేయాలని ఆయన కోరారు.

# భద్రాచలంలో స్కూల్ బస్సు డ్రైవర్లకు డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు

**భద్రాచలం,క్రైమ్ ప్రభాతవార్త:**





విద్యార్థుల భద్రతే లక్ష్యంగా భద్రాచలం పట్టణ పోలీసులు తనిఖీలు చేపట్టారు. స్థానిక శ్రీ చైతన్య పాఠశాలలో విద్యార్థులను తీసుకెళ్లే స్కూల్ బస్సు మరియు ఆటో డ్రైవర్లకు పట్టణ ఎస్ఐలు స్వప్న, శ్యామ్ శుక్రవారం డ్రంక్ అండ్ డ్రైవ్ పరీక్షలు నిర్వహించారు. మద్యం సేవించి వాహనాలు నడపడం వల్ల విద్యార్థుల ప్రాణాలు ప్రమాదంలో పడే అవకాశం ఉందని, డ్రైవర్లు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని ఈ సందర్భంగా పోలీసులు హెచ్చరించారు. నిబంధనలు అతిక్రమిస్తే కఠిన చర్యలు తప్పవని స్పష్టం చేశారు.

## - విద్యార్థులకు గుడ్ టచ్ బ్యాడ్ టచ్‌పై అవగాహన

తనిఖీల అనంతరం ఎస్ఐ స్వప్న పాఠశాల విద్యార్థులతో ముఖాముఖి మాట్లాడారు. ప్రస్తుత సమాజంలో పిల్లలు ఎదుర్కొంటున్న వేధింపుల పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచిస్తూ, వారికి గుడ్ టచ్ మరియు బ్యాడ్ టచ్ (మంచి స్పర్శ చెడు స్పర్శ) గురించి వివరంగా వివరించారు. ఈ సందర్భంగా ఎస్ఐలు స్వప్న, శ్యాం ప్రసాద్ మాట్లాడుతూ... ఎవరైనా అపరిచిత వ్యక్తులుమిమ్మల్నిఅసభ్యంగా.తాకినప్పుడు భయపడకుండా వెంటనే తల్లిదండ్రులకు లేదా ఉపాధ్యాయులకు తెలియజేయాలి. అపరిచితులు ఇచ్చే తినుబండారాలను తీసుకోకూడదు. ఏదైనా ఆపద కలిగితే వెంటనే ..డయల్ 100కు సమాచారం ఇవ్వాలి.విద్యార్థుల భద్రత విషయంలో అటు పాఠశాల యాజమాన్యం, ఇటు తల్లిదండ్రులు నిరంతరం అప్రమత్తంగా ఉండాలని పోలీసులు కోరారు.

# సాయి మందిరాన్ని సందర్శించిన పొదేం వీరయ్య

**భద్రాచలం కల్చరల్,ప్రభాతవార్త:**



జూనియర్ కళాశాల సెంటర్లో ఉన్న శ్రీ సాయి బాబా వారి మందిరాన్ని రాష్ట్ర ఫారెస్ట్ డెవలప్మెంట్ చైర్మన్ పొదెం వీరయ్య సందర్శించారు. శుక్రవారం ఆయన పుట్టినరోజు సందర్భంగా బాబా వారి దర్శనార్థం విచ్చేసినట్లు చెప్పారు. ఆలయ చైర్మన్ కొమ్మనాపల్లి ఆదినారాయణ, వైస్ చైర్మన్ టు కొమ్మనాపల్లి వెంకటరమణ, కోశాధికారి గొర్ల వెంకటేశ్వరరావు వారిని స్వాగతం పలికి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలుపుతూ శాలువాతో సత్కరించి చిత్రపటం అందించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# కమ్యూనిస్టు ఉద్యమానికి ఏబీ బర్దన్ సేవలు చిరస్మరణీయం

- ప్రజల కోసం అంకితభావంతో పోరాడిన నేత ఏపీ బర్దన్
- బర్దన్ ఆశయాలను ముందుకు తీసుకెలదాం
- సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్కె సాబీర్ పాషా



**కొత్తగూడెం, జనవరి 2 ప్రభాతవార్త:**
కమ్యూనిస్టు ఉద్యమానికి, ప్రజలకు అందించిన సేవలు చిరస్మరణీయమని సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా అన్నారు. సిపిఐ జాతీయ మాజీ ప్రధాన కార్యదర్శి ఏ బి బర్ధన్ పదో వర్ధంతిని శుక్రవారం ఘనంగా నిర్వహించారు. తొలుత బర్ధన్ చిత్రపటానికి పూలమాలు వేసి నివాళులర్పించారు. అనంతరం జరిగిన సభలో సాబీర్ పాషా మాట్లాడుతూ... ఏపీ బర్ధన్ తన జీవితమంతా కార్మికులు, రైతులు, పేద ప్రజల హక్కుల కోసం అంకితభావంతో పోరాడారని, పార్టీ సిద్ధాంతానికి కట్టుబడి, ప్రజా ఉద్యమాలకు నాయకత్వం వహించిన మహానేతగా బర్ధన్ చరిత్రలో నిలిచారని అన్నారు. పార్లమెంటరీ వ్యవస్థలోనూ, ఉద్యమ రంగంలోనూ కమ్యూనిస్టు విలువలను కాపాడుతూ ముందుకు నడిపించిన నేత అని పేర్కొన్నారు. మతోన్మాద, కార్పొరేట్ శక్తులకు వ్యతిరేకంగా ఆయన సాగించిన పోరాటం నేటికీ ఆదర్శంగా నిలుస్తోందని తెలిపారు. బర్ధన్ బాటలో నడుస్తూ పార్టీని మరింత బలోపేతం చేయాల్సిన బాధ్యత ప్రతి కమ్యూనిస్టుపై ఉందని అన్నారు. ప్రస్తుత రాజకీయ పరిస్థితుల్లో ఆయన ఆశయాలు మరింత ముందుకు తీసుకెళ్లాల్సిన ఆవసం ఉందని, పార్టీ శ్రేణులు ప్రజల మధ్యకు వెళ్లి ఉద్యమాలను బలోపేతం చేయాలని పిలుపునిచ్చారు. నివాళులర్పించిన వారిలో సిపిఐ జిల్లా నాయకులు జి వీరాస్వామి, దమ్మాలపాటి శేషయ్య, వంగ వెంకట్, భూక్యా శ్రీనివాస్, పట్టణ నాయకులు మాచర్ల శ్రీనివాస్, ధర్మరాజు, రాములు, బోయిన విజయ్ కుమార్, సత్యనారాయణాచారి, మాతంగి లింగయ్య, మల్లయ్య, ధనలక్ష్మి ్మ, షాహీన్ పాల్గొన్నారు.

## డీఎస్పీకి శుభాకాంక్షలు తెలిపిన దిశా కమిటీ

**కొత్తగూడెం టౌన్, జనవరి 2 ప్రభాతవార్త:**
దిశా ప్రొటెక్షన్ వెల్ఫేర్ ఫౌండేషన్ నేషనల్ చైర్మన్ బీవీ రాజు ఆదేశాల మేరకు ఉపాధ్యక్షురాలు కళ్యాణి ఆదేశాల మేరకు కొత్తగూడెం డిఎస్పీ రెహమాన్ ను కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షురాలు పూజల లక్ష్మీ ్మ, జిల్లా జనరల్ సెక్రెటరీ పిట్టల కమలమ్మ, టౌన్ ప్రెసిడెంట్ బొల్లం అరుణమ్మ కొత్త సంవత్సరం శుభాకాంక్షలు తెలిపి శాలువా, బొకే స్వీట్లతో మర్యాదపూర్వకంగా శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రుద్రంపూర్ మండల ప్రెసిడెంట్



రజిని, జ్యోతి, యేసుమని, పావని తదితరులు పాల్గొన్నారు.

# చీపురుగూడెం వద్ద రూ.4.90 లక్షలతో రిటైనింగ్ వాల్

- వర్షాలకు కోతకు గురైన తారు రోడ్డు..
- పొంచి ఉన్న ప్రమాదం "వార్త" కథనానికి
- స్పందించిన పీఆర్ ఇంజనీరింగ్ శాఖ



**జూలూరుపాడు, ప్రభాతవార్త, జనవరి 2 :**
మండల పరిధిలోని బేతాళపాడు గ్రామపంచాయతీ చీపురుగూడెం సమీపంలో ఏడాది కురిసిన భారీ వర్షాలకు తారు రోడ్డు కోతకు గురైంది. రోడ్డు అంచు నుంచి ఒకవైపు ఉన్న మట్టి వరదకు పూర్తిగా కొట్టుకుపోయింది. దీంతోపాటు తారు రోడ్డుకు రెండు వైపులా మాగాణి భూములు ఉన్నాయి. కోతకు గురైన తారు రోడ్డు పక్కన సుమారు ఐదు అడుగుల వరకు లోతట్టు ఉంది. పాపకొల్లు, అన్నారుపాడు, గుండ్లరేవు, బేతాళపాడు పలు ప్రాంతాల నుంచి చింతలతండా మీదుగా కొత్తగూడెం మరోవైపు కరివారిగూడెం, కొమ్ముగూడెం గ్రామాల వరకు ప్రజలు తమ అవసరాల నిమిత్తం రాత్రింబవళ్లు రాకపోకలు సాగిస్తుంటారు. ద్విచక్ర వాహనాలతో పాటు కార్లు, ట్రాక్టర్లు ఈ రోడ్డుపై తిరుగుతుంటాయి. మారుమూల గ్రామాల నుంచి ప్రజలు ఈ మార్గం నుంచే కొత్తగూడెం పట్టణానికి వెళ్తుంటారు. వీరితో పాటు కొత్తగూడెం పట్టణంలోని పలు విద్యాసంస్థలు, కళాశాలలకు చెందిన బస్సులు కూడా ఈ మార్గం గుండానే ప్రయాణిస్తుంటాయి. సింగిల్ రోడ్డుగా ఉన్న తారు రోడ్డు వరద ప్రవాహానికి కొట్టుకుపోవడంతో ఎప్పుడు ఏ ప్రమాదం జరుగుతుందోనని ఈ ప్రాంత జనం ఆందోళన చెందారు. ఈ నేపధ్యంలోనే "చీపురుగూడెం టూ చింతలతండా రోడ్డు... పొంచి ఉన్న ప్రమాదం.. జర జాగ్రత్త" అనే కథనం నవంబర్ 23వ తేదీన వార్త దినపత్రికలో ప్రచురితం కావడంతో సమస్య అధికారుల దృష్టికి వెళ్లింది. ఇందుకు కొత్తగూడెం పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ శాఖ తక్షణమే స్పందించింది. పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ విభాగానికి చెందిన ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ శ్రీనివాసరావు ఆదేశాల మేరకు డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ నాగేందర్ సూచనలతో మండల ఇంజనీర్ కార్తీక్ రెడ్డి దెబ్బతిన్న తారు రోడ్డు ప్రాంతాన్ని పరిశీలించారు. అనంతరం తగు చర్యల కోసం అంచనా నివేదికను తయారు చేశారు. వరదల కారణంగా దెబ్బతిన్న రోడ్ల మరమ్మత్తుల కోసం ప్రభుత్వం మంజూరు చేసే ప్రత్యేక నిధులను నిధుల నుంచి 4.90 లక్షలను ఇంజనీరింగ్ అధికారులు కేటాయించారు. దెబ్బతిన్న రోడ్డుకు ఒకవైపు రిటైనింగ్ వాల్ నిర్మాణ పనులను సైతం ప్రారంభించారు. కోతకు గురైన తారు రోడ్డు వద్ద ప్రమాదాల నివారణకు తక్షణ చర్యలు చేపట్టిన కొత్తగూడెం పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ శాఖకు ఆ ప్రాంత ప్రజలు కృతజ్ఞతలు తెలుపుతున్నారు.

# పల్లె ప్రకృతి వనానికి పూర్వ వైభవం తెస్తాం

- సర్పంచ్ కృష్ణవేణి



**చంద్రుగొండ ప్రభాతవార్త :**
గ్రామంలోనే శిథిలావస్థకు చేరిన పల్లె ప్రకృతి వనానికి పూర్వ వైభవం తెస్తామని సర్పంచ్ కృష్ణవేణి తెలిపారు శుక్రవారం మద్దుకూరు గ్రామంలో ఉన్న పల్లె ప్రకృతి వనాన్ని ఆమెతోపాటు ఉప సర్పంచ్ శ్రావణ్ కుమార్ తో పాటు బి ఆర్ఎస్నాయకులు మరియు గుంపెన సొసైటీ మాజీ వైస్ చైర్మన్ నల్లమోతు వెంకటనారాయణ ఆధ్వర్యంలో పంచాయతీని అభివృద్ధి పథంలో నడిపిస్తానని సర్పంచ్ కొడెం కృష్ణవేణి అన్నారు. పల్లె ప్రకృతి వనం పునరుద్ధరణ పనులకు ఆమె భూమి పూజ చేసి ప్రారంభించారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గత పంచాయతీ పాలకవర్గం పల్లి ప్రకృతి వనాన్ని నిరుపయోగంగా మార్చడంతో చెట్లని ఎండిపోయి దర్శనమిస్తున్నాయి అన్నారు దీనిపై స్పందించిన గుంపెర సొసైటీ మాజీ వైస్ చైర్మన్ నల్లమోతు వెంకటనారాయణ ఆర్థిక సహకారంతో పల్లె ప్రకృతి వనాన్ని వినియోగంలోకి తీసుకొస్తామని ఆమన్నారు రాజకీయాలకు అతీతంగా పంచాయతీని అభివృద్ధి చేసేందుకు తనవంతుగా కృషి చేస్తానన్నారు ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ బి. శ్రావణ్ కుమార్ వార్డు సభ్యులు కుంజ అశ్వని పద్దం కనకమహాలక్ష్మి ్మ శారద తదితరులు పాల్గొన్నారు.




## జిల్లా కలెక్టర్కు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన కొత్వాల...

**పాల్వంచ టౌన్, జనవరి 2 ప్రభాతవార్త:**



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ జితేష్ వీ పాటిల్ కు రాష్ట్ర మార్క్ఫెడ్ మాజీ డైరెక్టర్, డీసీఎంఎస్ మాజీ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. శుక్రవారం ఐడిఓసిలోని కలెక్టర్ కార్యాలయంలో కొత్వాల తోపాటు కాంగ్రెస్ నాయకులు శాలువా కప్పి, బొకేలతో కలెక్టర్ ను సత్కరించారు. అదే విధంగా అడిషనల్ కలెక్టర్ విద్య చందనకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమాల్లో కాంగ్రెస్ నాయకులు మహీపతి రామలింగం, వై. వెంకటేశ్వరరావు, పైడిపల్లి మహేష్ తదితరులు పాల్గొన్నారు.



## పాల్వంచలో సోలార్ షోరూమ్ ప్రారంభం..

**పాల్వంచ టౌన్, జనవరి 2 ప్రభాతవార్త:**



జిల్లా ప్రజలు విద్యుత్ ఖర్చును ఆదా చేసుకునే దిశగా ఇంటి పైకప్పుపై సోలార్ ఏర్పాటు చేసుకోవాలనుకునే వారి కోసం పాల్వంచ కేంద్రంగా మహదేవ్ ఎంటర్ప్రైజెస్ ఆధ్వర్యంలో సోలార్ షోరూమ్ను ఏర్పాటు చేశారు. శుక్రవారం ఈ షోరూమ్ను ఘనంగా స్థానిక అధికారులు, ప్రజాప్రతినిధులతో ప్రారంభించారు. ప్రధానమంత్రి సూర్యఘర్ సోలార్ యోజన కింద ప్రభుత్వ సబ్సిడీతో సోలార్ ప్యానెల్స్ను ఏర్పాటు చేసుకునే అవకాశం ఉందని నిర్వాహకులు తెలిపారు. ఈ పథకం ద్వారా నెలనెలా వచ్చే విద్యుత్ బిల్లులను జీరో స్థాయికి తీసుకురావచ్చని పేర్కొన్నారు. ప్రభుత్వం 78 వేల రూపాయల వరకు సబ్సిడీని అందుబాటులోకి తెచ్చిందని నిర్వాహకులు నరేష్ పేటేటి వివరించారు. మరింత సమాచారం కోసం 99593 19282, 97053 65111 నంబర్లను సంప్రదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పేటేటి నరసింహారావు, రామలక్ష్మి ్మ, పేటేటి నరేష్, కంబంపాటి సిరీష, కాసిన శ్రీను, తాటికొండ రామకృష్ణ, బొమ్మ కిరణ్, సంకటి శ్రీను, చిన్న శ్రీను, గుంటి అశోక్, ముల్లంగి రామిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఉచిత సౌరవిద్యుత్ పథకాన్ని పరిశీలిస్తున్న ఎస్ఈ శ్రీనివాసచారి





**బోనకల్, ప్రభాతవార్త :** మండలంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఉచిత సౌర విద్యుత్ పథకాన్ని ఖమ్మం ఎస్ఈ శ్రీనివాసచారి, సోలార్ డివిజనల్ మేనేజర్ అజయ్ బాబు మండల కేంద్రంలోని వారు పరిశీలించారు. ఈ సందర్భంగా ఎస్ఈ శ్రీనివాసచారి మాట్లాడుతూ... గృహ జ్యోతి లబ్ధిదారులకు సుమారు రూ.1.40 లక్షల విలువైన సోలార్ ప్యానళ్లను ఉచితంగా ఇన్‌స్టాల్ చేస్తున్నట్లు తెలిపారు. ఈ నెలాఖరు వరకు అన్ని కనెక్షన్లు పూర్తి చేస్తామని, ఈ పథకం ద్వారా లబ్ధిదారులకు విద్యుత్ ఆదాతో పాటు అదనపు ఆదాయం కూడా లభిస్తుందని అధికారులు పేర్కొన్నారు.




## అంగరంగ వైభవంగా అయ్యప్ప స్వామి పడిపూజ కార్యక్రమం

బోనకల్, ప్రభాతవార్త :



మండల పరిధిలోని చొప్పకట్లపాలెం గ్రామంలోని భక్తాంజనేయ స్వామి దేవాలయంలో అయ్యప్ప స్వామి సేవా సమితి ఆధ్వర్యంలో గురువారం రాత్రి రావుట్ల సత్యనారాయణ చారి గురుస్వామి, గుడి అర్చకులు వజ్రాల రాధాకృష్ణమాచారి గురుస్వాములచే అయ్యప్ప స్వామి పడిపూజ, స్వామివారికి పంచామృత అభిషేకాలు కార్యక్రమం ఘనంగా నిర్వహించడం జరిగినది. స్వాములకు అల్పాహారం, భక్తులకు తీర్థప్రసాదాలు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమానికి అయ్యప్ప మాల ధరించిన స్వాములు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## ముదిగొండ గ్రామ సమస్యలపై దృష్టి

**- సర్పంచ్ కట్టకూరి ఉపేందర్**

ముదిగొండ ప్రభాతవార్త :



మండల కేంద్రమైన ముదిగొండ మేజర్ పంచాయతీలో నెలకొన్న వివిధ సమస్యలపై చర్చించేందుకు సర్పంచ్ కట్టకూరి ఉపేందర్ ఆధ్వర్యంలో గ్రామసభ నిర్వహించారు. ఈ సమావేశంలో పంచాయతీ సెక్రటరీతో పాటు వార్డు మెంబర్లు పాల్గొన్నారు. గ్రామంలో తాగునీటి సరఫరా, పారిశుద్ధ్యం, డ్రైనేజీ, రోడ్లు, వీధిదీపాలు తదితర మౌలిక వసతులపై వార్డు మెంబర్లు తమ అభిప్రాయాలు, సమస్యలను సర్పంచ్ దృష్టికి తీసుకువచ్చారు. ప్రజల నుంచి వచ్చిన సూచనలను నమోదు చేసి, వాటి పరిష్కారానికి చర్యలు చేపట్టాలని సర్పంచ్ కట్టకూరి ఉపేందర్ అధికారులకు సూచించారు. గ్రామాభివృద్ధే లక్ష్యంగా ప్రతి సమస్యను ప్రాధాన్యతతో పరిష్కరిస్తామని, ప్రజల సహకారంతో ముదిగొండను ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుతామని సర్పంచ్ తెలిపారు. గ్రామసభలో పారదర్శకంగా నిర్ణయాలు తీసుకుని త్వరితగతిన పనులు ప్రారంభించనున్నట్లు పేర్కొన్నారు.

## టిబి వ్యాధిపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలి

**- జిల్లా క్షయ నివారణ అధికారి డాక్టర్ వరికూటి సుబ్బారావు**

ముదిగొండ ప్రభాతవార్త:



టిబి వ్యాధిపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని జిల్లా క్షయ నివారణ అధికారి డాక్టర్ వరికూటి సుబ్బారావు అన్నారు. శుక్రవారం మండలంలోని పీహెచ్‌సీ ముదిగొండను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆసుపత్రిలో రోగులకు అందుతున్న వైద్య సేవలపై ఆరా తీశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ క్షేత్రస్థాయిలో చిన్న పిల్లల్లో టిబి వ్యాధిని ముందుగానే గుర్తించాల్సిన అవసరం ఉందన్నారు. పిల్లల్లో శ్వాసకోశ వ్యాధులు టిబి కారణంగా ఊపిరితిత్తులకే కాకుండా ఇతర శరీర అవయవాలకు కూడా సోకే అవకాశం ఉందని తెలిపారు. టిబి లక్షణాలు కనిపిస్తే సమీప ప్రభుత్వ ఆసుపత్రిని సంప్రదించి సరైన చికిత్స తీసుకుంటే వ్యాధిని నియంత్రించవచ్చని వివరించారు. టిబి వ్యాధిపై వైద్య సిబ్బంది ప్రజలకు పూర్తిస్థాయిలో అవగాహన కల్పించాలని, ఇందుకోసం హెల్త్ క్యాంపులు నిర్వహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల వైద్యాధికారి డాక్టర్ మణి హర్షిత్, సిహెచ్‌ఓ మధుసూదనరావు, ల్యాబ్ టెక్నీషియన్ రెడ్డెబోయిన రామారావు, సూపర్వైజర్లు లత, పద్మావతి, ఫార్మసిస్ట్ సత్యవతి, స్టాఫ్ నర్సులు కుమారి, శారదా తదితర పాల్గొన్నారు.

## విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలి

**- అంగన్వాడి సెంటర్లో దుస్తులు పంపిణీ చేసిన గోవిందపురం (ఎల్) సర్పంచ్ మంద కరుణ**

బోనకల్, ప్రభాతవార్త:



మండల పరిధిలోని గోవిందపురం గ్రామ సర్పంచ్ మంద కరుణ శుక్రవారం గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, అంగన్వాడీ కేంద్రాలను పరిశీలించారు. అంగన్వాడి కేంద్రంలోని చిన్నారులకు ప్రభుత్వం అందించిన ఏకరూప దుస్తులను మరియు చిన్నారుల తల్లులకు బాలామృతం ప్యాకెట్లు ఉపసర్పంచ్ కారంగుల చంద్రయ్య, తో కలిసి పంపిణీ చేశారు. ఉన్నత పాఠశాలలో విద్యార్థులతో ముచ్చటించి, మెనూ పరిశీలించారు. విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని అన్నారు. విద్యార్థులు మంచిగా చదువుకొని ఉన్నత శిఖరాలకు ఎదగాలని కోరారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి కె మురళి, పాఠశాల ప్రిన్సిపల్ పిడి నారాయణరావు, టీచర్ బాలస్వామి, అంగన్వాడి టీచర్ కళ్యాణపు రాణి, పడగల జయలక్ష్మి వార్డ్ మెంబర్ రవి, పుప్పకాయల అంజలి, కొత్తపల్లి రమేష్ వల్లంకొండ వెంకటేశ్వర్లు, పాఠశాల సిబ్బంది చిన్నారుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.



## కార్యాలయాలలో ఉద్యోగులకు మెరుగైన వసతులు ఏర్పాటు చేయాలి

- జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి
- ప్రభుత్వ కార్యాలయాల మరమ్మత్తులు, సౌకర్యాలపై ప్రతిపాదనలు సమర్పించాలి
- పర్యాటకుల సౌకర్యార్థం హరిత హోటల్ నిర్మాణానికి అనువైన స్థలం సేకరించాలి
- జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ కార్యాలయాల పరిస్థితులను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్



**ఖమ్మం, జనవరి 02, ప్రభాతవార్త :** ప్రజా సేవలలో నాణ్యత పెంచే దిశగా ప్రభుత్వ కార్యాలయ మరమ్మత్తులు, మౌలిక వసతుల అభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తామని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. ఖమ్మం జిల్లా కేంద్రంలో ఉన్న వివిధ శాఖల ప్రభుత్వ కార్యాలయాలను జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి శుక్రవారం సందర్శించారు. బస్ డిపో రోడ్‌లోని డిఆర్డీఏ భవనం, ఆర్ అండ్ బీ ఇంజనీరింగ్ కార్యాలయం, బాల రక్షా భవనం, గిరిజన భవనం, ఆర్ అండ్ బీ గెస్ట్ హౌజ్‌తో పాటు పలు ప్రభుత్వ శాఖల కార్యాలయాలను అదనపు కలెక్టర్ పి. శ్రీనివాసరెడ్డి తో కలిసి కలెక్టర్ ప్రస్తుత పరిస్థితులను సమగ్రంగా పరిశీలించారు. కార్యాలయాల్లో ఉద్యోగులు, సిబ్బందితో కలెక్టర్ నేరుగా మాట్లాడి మౌలిక వసతులు, పని వాతావరణం, సదుపాయాలపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. కార్యాలయ భవనాల స్థితిగతులు, మరమ్మత్తుల అవసరం, విద్యుత్, నీటి సౌకర్యాలు, పారిశుధ్యం, ఫర్నిచర్ వంటి అంశాలపై కలెక్టర్ ప్రత్యేకంగా దృష్టి సారించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ..వివిధ పనుల నిమిత్తం వచ్చే ప్రజలకు మెరుగైన సేవలు అందించే ప్రభుత్వ ఉద్యోగులు, సిబ్బందికి కార్యాలయంలో మౌలిక సదుపాయాల కల్పనకు ప్రాధాన్యత ఇస్తామని కలెక్టర్ స్పష్టం చేశారు. ప్రభుత్వ కార్యాలయ భవనాల మరమ్మత్తులు, అవసరమైన మౌలిక వసతుల కల్పనపై శాఖల వారీగా సమగ్ర ప్రతిపాదనలు సిద్ధం చేసి తక్షణమే సమర్పించాలని సంబంధిత అధికారులను కలెక్టర్ ఆదేశించారు. గిరిజన భవనం, ఆర్ అండ్ బీ గెస్ట్ హౌజ్‌ల ప్రస్తుత పరిస్థితులను కూడా క్షేత్రస్థాయిలో పరిశీలించిన కలెక్టర్, అవసరమైన అభివృద్ధి పనులు చేపట్టి భవనాలను పూర్తిస్థాయిలో వినియోగంలోకి తీసుకురావాలని సూచించారు. ప్రజలకు మెరుగైన సేవలు అందించాలంటే ఉద్యోగులకు అనుకూలమైన కార్యాలయ వాతావరణం ఎంతో అవసరమని కలెక్టర్ అన్నారు. అనంతరం జిల్లాలో పర్యాటక ప్రాంతాలకు వచ్చే పర్యాటకుల సౌకర్యార్థం మెరుగైన విడిది, భోజనం, వసతి కోసం నూతనంగా నిర్మించనున్న హరిత హోటల్ కు అనువైన ప్రదేశం, కావాలసిన స్థలం సేకరణకు ఖమ్మం కేంద్రంలో ఎన్ఎస్పీ క్యాంప్ తో పాటు పలు ప్రాంతాల ప్రభుత్వ భూములను కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి పరిశీలించారు. భవిష్యత్తు అవసరాలను దృష్టి పెట్టుకొని ప్రజలకు అనుగుణంగా ఉన్న ప్రభుత్వ స్థలాలను సేకరించాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం అర్బన్ తహసీల్దార్ సైదులు, సర్వేయర్లు నాగేశ్వరరావు, చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# ఈవీఎం గోడౌన్‌ను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్







**కొత్తగూడెం, జనవరి 2 ప్రభాతవార్త:**
శుక్రవారం నాడు స్థానిక ఆర్డీవో కార్యాలయం ప్రాంగణంలో ఈవీఎం గోడౌన్ ను జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... ప్రధాన ఎన్నికల అధికారి ఆదేశాల మేరకు ఈవీఎం భద్రతకు సంబంధించి ప్రతినెల తనిఖీ చేయడం జరుగుతుందని, ఇందులో భాగంగా శుక్రవారం సందర్శించడం జరిగిందని తెలిపారు. ఈ పరిశీలనలో భాగంగా సీసీ కెమెరా గదిలో కెమెరాల పనితీరును పరిశీలించారు. అనంతరం ఆయన గోడౌన్ పరిసర ప్రాంతంలో పరిశుభ్రంగా ఉంచాలని, అనుమతి లేనిదే ఎవరిని లోపలికి అనుమతించరాదని అధికారులకు సెక్యూరిటీ గార్డ్ కు తెలిపారు. అనంతరం తనిఖీ రిజిస్టర్లు సంతకం చేశారు. ఈ తనిఖీలో కలెక్టర్ వెంట ఎన్నికల సూపర్డెంట్ రంగ ప్రసాద్, ఎన్నికల సిబ్బంది నవీన్, తదితరులు పాల్గొన్నారు.

## సిపిఐ వందేళ్ల ఉత్సవసభకు ఉప్పెనలా కదలిరావాలి

**- 18న ఖమ్మంలో జరగనున్న సభ ప్రజాఉద్యమాలను మరింత ప్రేరణ**

**- ప్రతిగడప నుంచి సిపిఐ శతాబ్ది ఉత్సావాలను తరలి రావాలి**

**- సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్‌కె సాబీర్ పాషా**



**కొత్తగూడెం, జనవరి 2 ప్రభాతవార్త :**
సిపిఐ శతవసంతాల ముగింపు వేడుకలను పురస్కరించుకొని ఈ నెల 18న జరగనున్న భారీ బహిరంగ సభకు జిల్లా ప్రజలు ఉప్పెనలా కదలిరావాలని సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా పిలుపునిచ్చారు. సిపిఐ జిల్లా కార్యాలయం శేషగిరిభవన్‌ఖిలో శుక్రవారం వేడుకలకు సంబంధించిన ప్రచార గోడ ప్రతులను ప్రదర్శించి విడుదల చేశారు. ఈ సందర్భంగా సాబీర్ పాషా మాట్లాడుతూ వందేళ్ల ఉత్సవ సభను ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్నామని, ఐదు లక్షల మందితో ప్రజా ప్రదర్శన, కళా ప్రదర్శనలు నిర్వహిస్తున్నామన్నారు. జాతీయ, అంతర్జాతీయ కమ్యూనిస్టు నాయకత్వం ఈ సభలో పాల్గొంటారని తెలిపారు. బహిరంగ సభ విజయవంతం అయ్యేందుకు ఈ నెల 3 నుంచి 7 వరకు జిల్లా వ్యాపితంగా ప్రచారజాతా చేపట్టబోతున్నట్లు తెలిపారు. సిపిఐ జాతీయ నాయకులు, పార్టీ కంట్రోల్ కమిషన్ కేంద్ర చైర్మన్ డాక్టర్ కె నారాయణ ప్రచారజాతాను చర్లలో ప్రారంభిస్తారని, 7న సుజాతనగర్లో జరిగే జత ముగింపు సభకు సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు ముఖ్య అతిధులుగా హాజరవుతున్నారని తెలిపారు. సిపిఐ వందేళ్ల చరిత్ర ప్రజల పోరాటాలతో ముడిపడి ఉందని, కార్మికులు, రైతులు, పేదల హక్కుల కోసం సాగిన ఉద్యమాలే పార్టీకి అసలైన బలం అని పేర్కొన్నారు. దేశంలో పెరుగుతున్న ఆర్థిక అసమానతలు, కార్పొరేట్ దోపిడీకి వ్యతిరేకంగా సిపిఐ ఉద్యమం మరింత బలపడేందుకు వందేళ్ల ఉత్సావాలు దోహదపడతాయన్నారు. జనవరి 18న ఖమ్మంలో జరగనున్న బహిరంగ సభ చారిత్రకంగా నిలవనుందని, సభకు ప్రజలు పెద్ద ఎత్తున తరలిరావాలని కోరారు. వందేళ్ల ఉత్సవాలు కేవలం వేడుకలు కాకుండా భవిష్యత్ పోరాటాలకు దిశానిర్దేశం కావాలని అన్నారు. ప్రతి కమ్యూనిస్టు కార్యకర్త ఈ సభను జయప్రదం చేయాల్సిన బాధ్యత వహించాలని సూచించారు. సిపిఐ వందేళ్ల ఉత్సవాలు ప్రజా ఉద్యమాలకు నూతన ఉత్సాహం నింపుతాయని ఆశాభావం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో జి వీరాస్వామి, దమ్మాలపాటి శేషయ్య, వంగ వెంకట్, భూక్యా శ్రీనివాస్, పట్టణ నాయకులు మాచర్ల శ్రీనివాస్, ధర్మరాజు, రాములు, బోయిన విజయ్ కుమార్, సత్యనారాయణాచారి, ధనలక్ష్మి ్ర, షాహీన్ మాతంగి లింగయ్య, మల్లయ్య, ధర్మ తదితరులు పాల్గొన్నారు.

# బస్సు ప్రమాదంపై సమగ్రమైన విచారణ నిర్వహించాలి...

**కొత్తగూడెం ఎడ్యుకేషన్, జనవరి 2 ప్రభాతవార్త:**
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచలో ప్రముఖ ఇంజనీరింగ్ కళాశాల కేఎల్ఆర్ ఇంజనీరింగ్ కళాశాల యాజమాన్యం నిర్లక్ష్యంతోనే బస్సు ప్రమాదం జరిగిందని, ఈ ప్రమాదంపై కళాశాల యాజమాన్యాన్ని బాధ్యులుగా చేస్తూ పోలీసులు కేసు నమోదు చేసి కఠినమైన చర్యలు తీసుకోవాలని తెలంగాణ ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ విద్యార్థి యువజన సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోట శివశంకర్ డిమాండ్ చేశారు. భవిష్యత్తులో విద్యార్థుల ప్రాణాలతో చెలగాట మాడే కళాశాల యాజమాన్యాలపై ప్రభుత్వం కఠిన వైఖరి అవలంబించాలని ఒక బస్సులో 40 మంది విద్యార్థులు ప్రయాణించాల్సిన బస్సులో 60 మంది విద్యార్థులతో అధిక లోడుతో పాత బస్సులను ఫిట్నెస్ లేని బస్సులను నడపడం వల్లనే కే ఎల్ ఆర్ కళాశాల బస్సు ప్రమాదం జరిగిందని దీనిపై ఆర్టిఓ సమగ్రమైన విచారణ నిర్వహించి తగు చర్యలు తీసుకోవాలన్నారు. రవాణా అధికారులు కూడా జిల్లా వ్యాప్తంగా ఉన్న స్కూల్ బస్సులు కాలేజీ బస్సులపై మరొకసారి ఆకస్మిక తనిఖీలు నిర్వహించి ఎంత మంది విద్యార్థులు బస్సులలో ప్రయాణించాలి ఎంతమంది విద్యార్థులతో బస్సులు



నడుపుతున్నారు అధిక లోడుతో ఎక్కువ మంది విద్యార్థులతో నడిపే బస్సులపై కఠినమైన చర్యలు తీసుకోవాలని విద్యార్థుల ప్రాణాలతో చెలగాటమాడుతున్న కేఎల్ఆర్ కళాశాల యాజమాన్యం పై క్రిమినల్ కేసులు నమోదు చేసి తగు చర్యలు తీసుకోవాలని, భవిష్యత్తులో విద్యార్థుల ప్రాణాలతో చెలగాటమాడకుండా రవాణా అధికారులు పటిష్టమైన రవాణా భద్రత చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

## కొట్టి తారమ్మకు నివాళి...

**లక్ష్మీ ్మదేవిపల్లి, జనవరి 2 ప్రభాతవార్త:** లక్ష్మి ్మదేవిపల్లిమండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కొట్టి వెంకటేశ్వరావు మాతృమూర్తి కొట్టి తారమ్మ దశదినకర్మకార్యం శుక్రవారం జరిగింది. కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు తూము చౌదరి పాల్గొని నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు పెదబాబు, పూనెం శ్రీనివాస్, మైనార్టీ జిల్లా కార్యదర్శి ఎండీ గౌస్ పాషా, వేపలగడ్డ సర్పంచ్ సేవ, కలసాని.సంపత్ మేస్త్రి హఫీజ్ మేస్త్రీ తాటి.సర్వయ్య, భూక్యా.అనంతరాములు తదితరులు పాల్గొన్నారు.






చుంచుపల్లి, జూలూరుపాడు, సుజాతనగర్

## రాష్ట్ర క్రాస్ కంట్రీ ఛాంపియన్‌షిప్‌లో భద్రాద్రి జిల్లా అథ్లెట్లు ప్రతిభ

**- అభినందించిన జిల్లా క్రీడా అధికారి ఎం.పరమధామరెడ్డి**

**కొత్తగూడెం టౌన్, జనవరి 2 ప్రభాతవార్త:**



తెలంగాణ రాష్ట్ర అథ్లెటిక్స్ అసోసియేషన్ అద్వర్యం లో హైదరాబాద్ గచ్చిబౌలి అథ్లెటిక్స్ స్టేడియంలో గురువారం ముగిసిన రాష్ట్రా క్రాస్ కంట్రీ ఛాంపియన్‌షిప్ లో భద్రాద్రి జిల్లా అథ్లెట్లు 19 మంది బాలికలు 10 కిలోమీటర్లు పరుగుపందెం విభాగంలో 25 పాయింట్లు సాధించి ఛాంపియన్‌షిప్ గెలుపొందారని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ జనరల్ సెక్రటరీ కె.మహీధర్ తేలిపారు. మహిళాల 10 కిలోమీటర్లు పరుగుపందెంలో పాల్వంచ కు చెందిన ఉషారాణి, అకంపాలెంకు చెందిన టబు, పాల్వంచ కు చెందిన హర్షిత, శ్యామల, మొదటి 10 స్థానాల్లో మెరుగయన ఫలితాలు సాధించి ఛాంపియన్‌షిప్‌ను కైవసం చేసుకున్నారని, అంతేకాక భద్రాచలం కు చెందిన సరిత, కాచనపల్లి కి చెందిన దుర్గ. బాలికల 2 కిలోమీటర్లు పరుగుపందెంలో ముడు, అయిదు స్తానాలు సాధించారు అని తెలిపారు. ఈ సందర్బముగ క్రీడాకారుల ను, కోచ్ లు నాగేందర్, యెర్రయ్య, నాగరాజు, శివ లను భద్రాద్రి జిల్లా క్రీడా అధికారి ఎం.పరంధామరెడ్డి, రాష్ట్ర అథ్లెటిక్స్ అసోసియేషన్ కార్యదర్శి కె. సారంగపాణి, జిల్లా అథ్లెటిక్స్ అధ్యక్షుడు జి.రాధాకృష్ణ,జాతియ్ కోచ్ నాగపురి రమేష్, స్పోర్ఆథర్టీ కోచ్ శ్రీనివాస్ లు అభినందించారు.

## యూరియా కొరత లేదు... రైతులు కొనుగోలు చేసుకోండి...

**- వ్యవసాయ శాఖ అన్నపురెడ్డిపల్లి మండలాధికారిణి అనూష**

**- అన్నపురెడ్డిపల్లి మండలంలోని రైతులకు అందుబాటులో 2370 యూరియా బస్తాలు**

**అన్నపురెడ్డిపల్లి, జనవరి 02,ప్రభాతవార్త:**



వ్యవసాయంలో ప్రధాన నత్రజని ఎరువుగా రైతులు వాడే యూరియా కొరత లేదని.వ్యవసాయ శాఖ అన్నపురెడ్డిపల్లి మండలాది కారిణి(ఏఓ)అనూష శుక్రవారం తెలిపారు. అన్నపురెడ్డిపల్లి మండలంలో 2370 యూరియా బస్తాలు నిల్వలు ఉన్నాయని. అందులో గుంపెన గ్రామంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘంలో 423 యూరియా బస్తాలు.ప్రైవేట్ డీలర్స్ షాపుల్లో 1947 యూరియా బస్తాలు రైతులకు అందుబాటులో ఉన్నాయని వివరించారు.ఆధార్ కార్డు,పట్టాదారు పాసుపుస్తకం లేదా పహాణి పత్రాలుతో రైతులు యూరియాను కొనుగోలు చేయవోచ్చని కోరారు.

# కాలువలో బోల్తా పడిన ప్రైవేట్ స్కూల్ బస్సు

- 20 మందిపైగా విద్యార్థులకు గాయాలు.....
- బస్సులో 107 మంది విద్యార్థులు....
- పెను ప్రమాదం నుంచి బయటపడ్డ విద్యార్థులు...
- విద్యార్థులను పెనుబెల్లి, తిరువూరు, హాస్పటల్‌కి తరలించిన 108 సిబ్బంది...
- బస్సు ప్రమాదంపై మంత్రి పొన్నం విచారం...
- స్కూల్ యాజమాన్యంపై చర్యలకు కలెక్టర్‌ను ఆదేశించిన మంత్రి

**సత్తుపల్లి జనవరి 2 ప్రభాతవార్త :**

ఖమ్మం జిల్లా సత్తుపల్లి నియోజకవర్గ పరిధిలోని యంసూర్ మండలంలోని మోద్దులగూడెం గ్రామానికి చెందిన వివేకానంద విద్యాలయానికి చెందిన ప్రైవేటు బస్సు విద్యార్థినీ విద్యార్థులను సాయంత్రం ఇళ్లకు తరలిస్తున్న సమయంలో డ్రైవర్ అతివేగంగా నిరక్ష ్యంగా బస్సు ను నడపడంతో నాగార్జునసాగర్ కెనాల్ పక్కనే ఉన్న దిమ్మును ఢీకొని కాలువలో పల్టీ కొట్టిన సంఘటన గణేష్ పాడు గ్రామ సమీపంలో శుక్రవారం సాయంత్రం జరిగింది. కాలువలో నీళ్లు లేకపోవడంతో విద్యార్థిని విద్యార్థులకు ఎలాంటి ప్రాణహాని లేకుండా పెను ప్రమాదం నుంచి బయటపడగలిగారు. బస్సు పల్టీ కొట్టిన ఎమ్మట్లోనే సమీపంలోని గ్రామాలకు చెందిన వారు వెంటనే సంఘటన ప్రదేశం కొచ్చి విద్యార్థిని విద్యార్థులను బస్సులో నుంచి బయటికి లాగటంతో చాలా మంది విద్యార్థిని విద్యార్థులకు సురక్షి తంగా బయటపడగలిగారు. బస్సులో లెక్కకు మించి విద్యార్థిని విద్యార్థులని ఎక్కించుకొని పాఠశాల సమయం అయిన తర్వాత ఇళ్లకు పంపించే సమయంలో డ్రైవరు అతి వేగంగా నిరక్ష ్యంగా నడపడం వల్లే ఈ ప్రమాదం జరిగిందని విద్యార్థిని విద్యార్థులు గ్రామస్తులు 108 సిబ్బందికి వివరించారు. ఆర్టిఏ రూల్స్ కు విరుద్ధంగా ప్రవేట్ స్కూల్ యాజమాన్యం విద్యార్థిని విద్యార్థులను లెక్కకు మించి ఎక్కించటం వల్ల డ్రైవర్ మద్యం సేవించి అతివేగంగా నిరక్ష ్యంగా బస్సు నడపడం వల్లే ఈ ప్రమాదం జరిగిందని బస్సులో ప్రయాణించే విద్యార్థిని విద్యార్థులు, గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. మొద్దులగూడెం గ్రామంలోని వివేకానంద ఇంగ్లీష్ మీడియం స్కూల్ కి చెందిన స్కూలు బస్సు సాయంత్రం బడి వేళలు పూర్తయినమ్మట్లోనే పిల్లలను ఇళ్లకు చేర్చే అందుకు వెళుతున్న ఈ బస్సు అదుపుతప్పి కాలువలో పడ్డ ఎమ్మట్లోనే సమీప గ్రామస్తులు హుటా హుటిన వచ్చి108 కి సమాచారం ఇవ్వటంతో బస్సులోన దెబ్బలు తగిలిన చిన్నారులను 20 మందికి పైగా ఏంసూరు108 ఈఎంటి మాధవరావు, పైలెట్ ప్రశాంత్ గౌడ్, సిబ్బంది పెనుబెల్లి ప్రభుత్వ ఏరియా హాస్పిటల్ కు చికిత్స నిమిత్తం తరలించారు. హాస్పటల్లో గోదా సమ్మిత్ కుమార్, ఎలమర్తి జితేందర్ రెడ్డి ,సాధన చాందిని, యశ్వంతు, కంచర్ల ప్రశాంతు, లు చికిత్స పొందుతుండగా, మరికొందరినీ తల్లిదండ్రులు తిరువూరు ప్రైవేట్ హాస్పటల్కి చికిత్స నిమిత్తం తరలించారు. తిరువూరులో ఎంతమంది చికిత్స పొందుతున్నారు అన్నది తెలియాల్సి ఉంది. స్కూల్



బస్సు ప్రమాదంపై విచారం వ్యక్తం చేసిన మంత్రి పొన్నం...సత్తుపల్లి నియోజకవర్గం లోని పెనుబల్లి మండలం గణేష్ పాడు సమీపంలో శుక్రవారం సాయంత్రం స్కూల్ బస్సు పల్టీ కొట్టి పలువురు విద్యార్థులకు తీవ్ర గాయాలైన సంఘటనపై రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తీవ్ర విచారం వ్యక్తం చేశారు. పరిమితికి మించి విద్యార్థులను బస్సులో తీసుకెళ్లడం పట్ల మంత్రి పాఠశాల యాజమాన్యంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సంఘటనపై మంత్రి పొన్నం జిల్లా కలెక్టర్ దురిశెట్టి అనుదీప్ కి ఫోన్ ద్వారా తెలుసుకొని విద్యార్థులకు మెరుగైన వైద్యం అందించాలని, ప్రమాదానికి కారణమైన స్కూలు యజమాన్యంపై చర్యలు తీసుకోవాలని మంత్రి కలెక్టర్ ను ఆదేశించారు.

- సంఘటన ప్రదేశాన్ని పరిశీలించిన ఏసీపీ వసుంధర యాదవ్..

మోద్దులగూడెం గ్రామానికి చెందిన వివేకానంద స్కూల్ బస్ కాలవలో పడ్డ ప్రమాదం సమాచారం తెలుసుకున్న కల్లూరు ఏసిపి వసుంధర యాదవ్ ఐపిఎస్ ఆధ్వర్యంలో సత్తుపల్లి పట్టణ, రూరల్ సిఐలు తుమ్మలపల్లి శ్రీహరి, ముత్తులింగం, ఎస్సై కవిత, తన సిబ్బందితో సంఘటన ప్రదేశం వద్దకు వచ్చి జరిగిన సంఘటనను గ్రామస్తులను అడిగి తెలుసుకున్నారు. ప్రమాదం జరిగిన వెంటనే వైద్య సిబ్బందిని, 108 సిబ్బంది నీ, అగ్నిమాప కసిబ్బందిని, రూరల్ సీఐ ముత్తలింగం హుటా హుటీను పంపించినట్లు ప్రభాతవార్త కు తెలిపారు. ప్రమాదం జరిగిన సంఘటనపై కేసు నమోదు చేసి పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.



## శిథిలావస్థలో ఉన్న మెగా ఫుడ్ పార్క్‌లోని యంత్రాలు....

- ఫుడ్ పార్క్‌ను పరిశీలించిన ఐఐసీ సీఈ నరేందర్ రెడ్డి బృందం
- పార్కుకి హెచ్చించిన 120 కోట్లు వృధా...

**సత్తుపల్లి జనవరి 2 ప్రభాతవార్త :**





సత్తుపల్లి మండలం లోని బుగ్గపాడు గ్రామంలో 200 ఎకరాలు విస్తీర్ణంలో దాదాపు 120 కోట్ల రూపాయలు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ నిధులతో ఏర్పాటుచేసిన మెగా ఫుడ్ పార్కులోని యంత్రాలు తుప్పుబట్టి శిథిలావస్థకు చేరటంతో పత్రిక లో వచ్చిన వార్తలకు (వార్త కాదు) స్పందించిన రాష్ట్ర ఐఐసీ నరేందర్ రెడ్డి బృందం శుక్రవారం వచ్చి మెగా ఫుడ్ పార్క్ లోని అన్ని యంత్రాలను క్షుణ్ణంగా పరిశీలించారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల నీధులైన 120 కోట్ల రూపాయలతో ఇక్కడ వివిధ రకాల విలువైన యంత్రాలను నియమించి ఈ ఫుడ్ పార్కులో వ్యవసాయ ఆధారిత ప్రాంతాలైన ఈ గ్రామాల్లోని రైతాంగానుకు ఈ ఫుడ్ పార్క్ ఎంతో మేలు చేస్తుందని ప్రభుత్వం ఎంతో ఆశించినప్పటికీ ఇక్కడికి ఏ పారిశ్రామికవేత్తలు రాకపోయేటప్పటికి ఏ లక్ష ్యం కోసం అయితే కోట్లాది రూపాయలు పెట్టి ఇక్కడ యంత్రాలు ఏర్పాటు చేశారు ఆ లక్ష ్యం నెరవేరక కోట్ల రూపాయలు నీళ్లలో పోసిన పన్నీరుల తయారైందని ఈ మెగా ఫుడ్ పార్క్ పై గ్రామస్తుల నుంచి తీవ్ర స్థాయిలో ఆరోపణలు వస్తున్నాయి. ఈ నిర్మాణాలు చేపట్టి ఏళ్ల తరబడి ఉపయోగించుకోకుండా ఉండటంతో ఏసీ రూమ్లో అమోనియం ప్లాంటు పూర్తిగా దెబ్బతిని అడ్మినిస్ట్రేషన్ బిల్డింగ్ శిథిలావస్థకు చేరి నాసిరకం ఇసుక సిమెంట్లతో నిర్మించిన రోడ్లు శుభ్రంగా దెబ్బతిని కోల్డ్ స్టోరేజీ షట్టర్లు కూడా పూర్తిగా దెబ్బతిని నిరుపయోగంగా పడు ఉన్నాయి. వీటన్నిటిపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు పరిశ్రమల శాఖ ముఖ్య కార్యదర్శి శశాంక్ గోయల్ సూచనలు మేరకు రాష్ట్రం స్థాయి నుంచి వచ్చిన సి ఇ నరేందర్ రెడ్డి బృందం పూర్తిస్థాయిలో విచారణ చేసి ప్రభుత్వానికి మెగా ఫుడ్ పార్క్ లోని దెబ్బతిన్న విలువైన యంత్ర సామాగ్రి, దెబ్బతిన్న సిమెంట్ రోడ్లు సైతం నివేదిక ప్రభుత్వానికి అందిస్తామని సీఈ నరేందర్ రెడ్డి పత్రికలకు తెలిపారు.




## యూరియా పంపిణీ కేంద్రాన్ని సందర్శించిన పోలీస్ కమిషనర్ సునీల్ దత్

**ఖమ్మం క్రైమ్, ప్రభాతవార్త:**



కొణిజర్ల లోని యూరియా పంపిణీ కేంద్రాలను పోలీస్ కమిషనర్ సునీల్ దత్ సందర్శించారు. సజావుగా పంపిణీ జరిగేలా చూసేందుకు ప్రాథమిక వ్యవసాయ క్రెడిట్ సొసైటీ (పీఏసీఎస్) సిబ్బంది, వ్యవసాయ అధికారి, ఎస్ హెచ్ వో,రైతులతో నేరుగా మాట్లాడారు. వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. రైతులకు ఏలాంటి ఇబ్బంది లేకుండా అవసరమైన యూరియా అందుబాటులో ఉండేలా అధికారులు చర్యలు తీసుకున్నారని, ఆందోళన చెందవద్దని రైతులకు విజ్ఞప్తి చేశారు. లబ్ధిదారునికి పట్టాపాస్‌బుక్ మరియు ఆధార్ ఆధారంగా కూపన్లు జారీ చేయబడుతున్నాయని, కూపన్లు ఉన్నవారికి మాత్రమే సొసైటీలలో యూరియా జారీ చేయబడుతున్నాయని తెలిపారు. రైతులు పుకార్లను నమ్మకూడదని తగినంత యూరియా అందుబాటులో ఉందని నిబంధనల ప్రకారం పంపిణీ చేయబడుతుందని తెలిపారు.

## హెడ్ కానిస్టేబుళ్లుగా పదోన్నతి పొందిన కానిస్టేబుళ్లను అభిందించిన పోలీస్ కమిషనర్

**ఖమ్మం క్రైమ్, ప్రభాతవార్త:**



హెడ్ కానిస్టేబుళ్లుగా పదోన్నతి పొందిన 2012 బ్యాచ్ ఏఆర్ కానిస్టేబుళ్ల టి.రాము, టి. రవి ని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ హెడ్ కానిస్టేబుల్ పదోన్నతి చిహ్నాన్ని అలంకరించి అభినందించారు.

## గుంటు మల్లేశ్వర స్వామి దేవాలయంలో లలిత సహస్రనామ పారాయణం

**ఖమ్మం కల్చరల్ జనవరి 2 ప్రభాతవార్త:** ఖమ్మం ట్రంక్ రోడ్లో గల శ్రీ గుంట మల్లేశ్వర స్వామి దేవాలయంలో శుక్రవారం సందర్భంగా శ్రీ లలిత సహస్రనామ పారాయణం నిర్వహించారు. భక్తబృందం ఆధ్యాత్మిక కార్యక్రమంలో భాగంగా ఈ పారాయణాన్ని పఠించారు. అనంతరం



భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు ఈ కార్యక్రమంలో ఈవో చుండూరు రామకోటేశ్వరావు అర్చకులు దాములూరు వీరభద్ర శర్మ దాములూరు కృష్ణ శర్మ సిబ్బంది తోటకూర వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# రవాణా శాఖ అధికారులు తనిఖీలు నిర్వహించాలి

- ప్రమాదాలను అరికట్టాలి
- ప్రమాద బాధితుల వైద్య ఖర్చు యాజమాన్యం భరించాలి
- మాజీ ఎమ్మెల్యే రేగా కాంతారావు

**అశ్వాపురం, ప్రభాతవార్త జనవరి 02:**





మొండికుంట సమీపంలో కళాశాల బస్సు ప్రమాదం పై మాజీ ఎమ్మెల్యే రేగా కాంతారావు తీవ్రంగా స్పందించారు.ప్రమాద సంఘటన విషయం తెలిసిన వెంటనే ప్రమాద ఘటనా స్థలానికి హుటాహుటిన చేరుకున్నారు.ప్రమాదం జరిగిన కొంత సమయానికే చేరుకొని ప్రమాదం జరిగిన తీరుతెన్నులను డ్రైవర్ని అడిగి తెలుసుకున్నారు.గాయాలతో ఉన్న విద్యార్థులను 108 ద్వారా భద్రాచలం ప్రభుత్వాసుపత్రికి తరలించే సహాయక చర్యల్లో పాల్గొన్నారు. బస్సు ప్రమాదం జరిగిన తీరు తీరుతెన్నుల పై పూర్తిస్థాయిలో విచారణ చేపట్టాలని,ప్రమాదంలో గాయపడిన విద్యార్థులకు యాజమాన్యమే మెరుగైన వైద్యం చేయించాలని,తీవ్రంగా గాయపడిన విద్యార్థులకు మెరుగైన వైద్యంతోపాటు పరిహారం చెల్లించాలని, కళాశాలలో విద్యార్థుల తరలింపు కోసం ఉపయోగిస్తున్న బస్సులను తక్షణమే రవాణా శాఖ అధికారులు తనిఖీలు చేసి, కాలం చెల్లిన వాహనాలు ను సీజ్ చేయాలని,కాలేజీ, పాఠశాలల విద్యార్థుల కోసం నడుపుతున్న బస్సులకు అనుభవజ్ఞులైన డ్రైవర్లనే నియమించేలా చర్యలు చేపట్టాలన్నారు.ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా నడుపుతున్న కళాశాలలు పాఠశాలలను మూసివేయాలని,ఇకపై ఇటువంటి ప్రమాదాలు జరగకుండా కళాశాల యాజమాన్యం పటిష్టమైన చర్యలు చేపట్టాలని అధికారులను డిమాండ్ చేశారు.

## విద్యార్థులకు బహుమతులు

**మణుగూరు, ప్రభాతవార్త, జనవరి 02 :**

మణుగూరులో గ్రేస్ సర్వీస్ సొసైటీ ఆధ్వర్యంలో శుక్రవారం నూతన సంవత్సరం సందర్భంగా 600 మంది విద్యార్థులకు బహుమతుల పంపిణీ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం గ్రేస్ సంస్థల అధినేత పి. జాకబ్ ఆధ్వర్యంలో జర్గగా ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మండల విద్యాశాఖ అధికారి జి.స్వర్ణ జ్యోతి హాజరై విద్యార్థులకు నూతన సంవత్సర బహుమతులను అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, విద్యార్థులు చదువుతో పాటు సృజనాత్మకతను పెంపొందించుకోవాలని, నూతన సంవత్సరాన్ని లక్ష్యసాధనతో ప్రారంభించాలని సూచించారు. ఇంత మంచి కార్యక్రమం ఏర్పాటు చేసిన గ్రేస్ యాజమాన్యాన్ని అభినందించారు.ఈ కార్యక్రమంలో మణుగూరు గ్రేస్ క్యాంపస్ ఇంచార్జ్ మాథ్యూ పుల్లారావు,గ్రేస్ మిషన్ స్కూల్ ప్రిన్సిపల్ మల్లేశ్వరరావు, గ్రేస్ ఐ టి ఐ సిబ్బంది విద్యార్థులు గ్రేస్ సర్వీస్ సొసైటీ సభ్యులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.




## సిపిఐ ప్రచార జాతను విజయవంతం చేయండి

- సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు సరెడ్డి పుల్లారెడ్డి

**పినపాక, ప్రభాతవార్త, జనవరి 2:**

జనవరి 18 న ఖమ్మంలో జరిగే సిపిఐ 100 సంవత్సరాల ముగింపు వేడుకలను విజయవంతం చేయాలని సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు సరెడ్డి పుల్లారెడ్డి పిలుపునిచ్చారు.ఏడూళ్ళ బయ్యారం క్రాస్ రోడ్ లో గల సిపిఐ కార్యాలయంలో శుక్రవారం జరిగిన సమావేశానికి పార్టీ మండల కార్యదర్శి పద్మనాభ రాజు అధ్యక్షత వహించారు.ముఖ్యఅతిథిగా సరెడ్డి పుల్లారెడ్డి పాల్గొని మాట్లాడుతూ సిపిఐ పార్టీ ఆవిర్భవించి వంద సంవత్సరాలు అయినా సందర్భంగా 5 లక్షల మందితో బహిరంగ సభ నిర్వహించనున్నామని, సభను విజయవంతం చేయాలని కోరుతూ జిల్లా వ్యాప్తంగా సిపిఐ పార్టీ కార్యకర్తలు ప్రచార జాత నిర్వహిస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని జనవరి 18 న జరగనున్న బహిరంగ సభకు నియోజకవర్గం నుంచి పెద్ద ఎత్తున ప్రజలు తరలిరావాలని అయన పిలుపునిచ్చారు. కార్యక్రమంలో జిల్లా సమితి సభ్యులు పత్తిపాటి నాగేశ్వరరావు,గద్దం మనోహర చారి,మండల కార్యదర్శి పద్మనాభ రాజు, సిపిఐ మండల సహాయ కార్యదర్శి గద్దం వెంకటాచారి,ఏఐటీయూసీ మండల కార్యదర్శి తోగటి కుమార్, ఐలయ్య రమణమ్మ తదితరులు పాల్గొన్నారు.



## పాల్వంచ కేఎల్ఆర్ బస్సు ప్రమాదంపై సమగ్ర విచారణ జరపాలి

- సీపీఎం మండల కార్యదర్శి సత్ర పల్లి సాంబశివరావు



**మణుగూరు, ప్రభాతవార్త, జనవరి 03:** అశ్వాపురం మండలం మొండికుంట అడవిలో కేఎల్ఆర్ ఇంజనీరింగ్ కళాశాల బస్సు బోల్తా పడిన సంఘటనపై అధికారులు సమగ్ర విచారణ జరిపి బాధ్యులపై చర్యలు చేపట్టాలని, ఇంజనీరింగ్ విద్యార్థులను అన్ని విధాలుగా కళాశాల యాజమాన్యం ఆదుకోవాలని వారికి ఏం జరిగినా యాజమాన్యం బాధ్యత వహించాలని మణుగూరు మండల సిపిఎం కార్యదర్శి సత్రపల్లి సాంబశివరావు అన్నారు. ఆయన శుక్రవారం మణుగూరులో విలేకరులతో మాట్లాడారు.ఇంజనీరింగ్ విద్యార్థులను కేఎల్ఆర్ కళాశాల యాజమాన్యం అన్ని విధాలుగా ఆదుకోవాలని అన్నారు. యాక్సిడెంట్ పై కేఎల్ ర్ కళాశాల యాజమాన్యం బాధ్యత వహించాలన్నారు. కళాశాల యాజమాన్యం విద్యార్థుల పట్ల చిన్నచూపు చూస్తున్నారని 40 మంది విద్యార్థులు ఎక్కాల్సిన బస్సులో 60 మంది విద్యార్థులను ఎలా ఎక్కించారని అయన ప్రశ్నించారు. విద్యార్థులను బస్సు ఎక్కే కానుండి సురక్షితంగా కళాశాలకు తీసుకెళ్లి మరల ఇంటికాడ దింపే బాధ్యత యాజమాన్యం తీసుకోవాలని కానీ విద్యార్థులను పట్టించుకోకుండా వారి ప్రాణాలతో జీవితాలతో చెలగాటమాడుతున్న కేఎల్ఆర్ కళాశాల యాజమాన్యం పై ప్రభుత్వం తక్షణమే చర్యలు చేపట్టాలన్నారు. భవిష్యత్తులో ఇలాంటివి జరగకుండా చూడాలని, దెబ్బలు తగిలిన విద్యార్థులను వైద్య ఖర్చులు మొత్తం కళాశాల యాజమాన్యం భరించాలని, దీనికి బాధ్యత యాజమాన్యం వహించాలని అయన డిమాండ్ చేశారు.ఇప్పటికైనా సీట్లకు సరిపడా విద్యార్థుల ను ఎక్కించి ,ఫిట్నెస్ కలిగిన బస్సులను నడపాలని, అర్హత కలిగిన డ్రైవర్లు నడిపే విధంగా చూడాలని

## స్నేహపూర్వక క్రికెట్ టోర్నీ

**మణుగూరు, ప్రభాతవార్త, జనవరి 02:**

మణుగూరు ఫోటో అండ్ వీడియో గ్రాఫర్స్ అండ్ వీడియో గ్రాఫర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శుక్రవారం స్థానిక నేతాజీ సుభాష్ చంద్రబోస్ క్రీడా మైదానంలో స్నేహ పూర్వక క్రికెట్ టోర్నీ నిర్వహించారు. ఈ టోర్నీ లో అసోసియేషన్ సభ్యులను మూడు జట్లుగా చేసి ట్రయాంగిల్ సిరీస్ జరగ్గా మూడు జట్లులు తలపడగా విజేతగా అసోసియేషన్ అధ్యక్షుడు కృష్ణ మోహన్ ఎలెవన్ జట్టు నిలిచిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు గాజుల పూర్ణ చందర్ రావు, అధ్యక్షులు వన్నం కృష్ణమోహన్, సెక్రటరీ శ్రీను, పాల్గొన్నారు.






## మాజీ ఎమ్మెల్యే పోదెం వీరయ్య కలిసిన పీరినాకి నవీన్

**మణుగూరు, ప్రభాతవార్త, జనవరి 02:**




మాజీ ఎమ్మెల్యే, మాజీ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు, ఏఐసీసీ సభ్యులు, తెలంగాణ రాష్ట్ర అటవీ అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ పోదెం వీరయ్యను శుక్రవారం మణుగూరు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పీరినాకి నవీన్ మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

## పాల్వంచ కేఎల్ఆర్ బస్సు బోల్తాపై సమగ్ర విచారణ చేపట్టాలి

- సీపీఐ మణుగూరు పట్టణ కార్యదర్శి దుర్గ్గాల సుధాకర్

**మణుగూరు, ప్రభాతవార్త, జనవరి 02:**




పాల్వంచ కేఎల్ఆర్ బస్సు బోల్తా పై సమగ్ర విచారణ చేపట్టాలని సీపీఐ మణుగూరు పట్టణ కార్యదర్శి దుర్గ్గాల సుధాకర్ అన్నారు.ఆయన శుక్రవారం మణుగూరులో విలేకరులతో మాట్లాడారు. ఇంజనీరింగ్ విద్యార్థులను కేఎల్ఆర్ కళాశాల యాజమాన్యం అన్ని విధాలుగా ఆదుకోవాలన్నారు. యాక్సిడెంట్ పై కేఎల్ ర్ కళాశాల యాజమాన్యం బాధ్యత వహించాలన్నారు. కళాశాల యాజమాన్యం విద్యార్థుల పట్ల చిన్నచూపు చూస్తున్నారని, 40 మంది రెండు బస్సులు వేసి నడపాల్సిన విద్యార్థులను కేవలం ఒకే బస్సుతో రోజు ఇరుకు తో విద్యార్థులు బస్సు ఎక్కిస్తున్నారన్నారు. కళాశాల యాజమాన్యం ఇంత జరుగుతున్న కనీసం వారిని పట్టించుకోలేదన్నారు. ఈ ప్రమాదం లో గాయపడిన ఇంజనీరింగ్ విద్యార్థులను కేఎల్ఆర్ కళాశాల యాజమాన్యం అన్ని విధాలుగా ఆదుకోవాలని కోరారు.

## ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు దిగ్భ్రాంతి

- ప్రమాద బాధితులకు పలువురి పరామర్శ

**అశ్వాపురం, ప్రభాతవార్త జనవరి 02:**



కేఎల్ఆర్ కాలేజీ బస్ ప్రమాదంపై ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. బాధితులకు మెరుగైన వైద్యం అందించాలని ఆరోగ్య అధికారులకు ఆదేశాలిచ్చారు.ఈ ప్రమాద ఘటన వివరాలను తెలుసుకొని తక్షణ చర్యలు చేపట్టాలన్నారు. సంబంధిత హాస్పిటల్ సూపరింటెండెంట్ను ఫోన్ ద్వారా సంప్రదించిగాయపడిన విద్యార్థులకు తక్షణమే మెరుగైన వైద్యం అందించాలన్నారు.

**పలువురి పరామర్శ:** భద్రాచలం ప్రభుత్వ ఆసుపత్రిలో క్షతగాత్రులైన విద్యార్థులను పలువురు పరామర్శించి మనోధైర్యాన్ని అందించారు. ఈ కార్యక్రమాల్లో కాంగ్రెస్ పార్టీ నాయకులు గాదె కేశవరెడ్డి, బి ఆర్ ఎస్ మండల అధ్యక్షుడు కోడి అమరేందర్, ఏఐఎస్ ఎఫ్,డివైఫ్ఐ, పీడీఎస్ యు, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.



# మున్సిపల్ ఎన్నికల సన్నాహక సమావేశం

ఇల్లందు అర్బన్, జనవరి 2, ప్రభాతవార్త :

పట్టణం లోని "ఆర్య వైశ్య కళ్యాణ మండపం" లో జరిగిన మున్సిపల్ ఎన్నికల సన్నాహక సమావేశంలో జిల్లా అధ్యక్షులు బైరెడ్డి ప్రభాకర్ రెడ్డి పాల్గొని నాయకులకు దిశా నిర్దేశం చేశారు.మాట్లాడుతూ పంచాయతీ ఎన్నికల స్ఫూర్తి తో మున్సిపల్ ఎన్నికల్లో కూడా సత్తా చాటాలని పిలుపునిచ్చారు,ఈ సందర్భంగా 24 వార్డులనుండి పోటీకి ఉత్సాహంగా ఉన్న ఆశావహులైన వారి పేర్లు నమోదు చేయగా 36 మంది సిద్ధంగా ఉండడం ఎంతో సంతోషకరమని ఆనందం వ్యక్త పరుస్తూ వార్డుల్లోని సమస్యలు గుర్తించి పోరాటం చేస్తూ,కేంద్ర ప్రభుత్వ పథకాలు పొందిన లబ్ధిదారులను కలిసి ఓటు ను అభ్యర్థించాలని కోరారు,అదేవిధంగా ఈ 12 సంవత్సరాలలో ఇల్లందు మున్సిపాలిటీకి కేంద్రం ద్వారా ఎన్ని నిధులు వచ్చాయో తెలుపుతూ,మున్సిపాలిటీ పరిధిలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం కొరకు స్థానికి ఈఎంఎల్ఏ సిఫారసు చేసిన కాంట్రాక్టర్ అందుబాటులో లేక నిరుపేదల గృహ నిర్మాణం నిలిచిపోవడం,పైన ఆందోళన నిర్వహించాలని



కోరుతూ ఎట్టి పరిస్థితుల్లో ఈ సారి ఇల్లందు మున్సిపాలిటీలో బీజేపీ జండా ఎగరాలని, ఎగురుతుందని ఆశాభావం వ్యక్తపరిచారు. పట్టణ అధ్యక్షరాలు శ్రీమతి సుచిత్ర పాసి అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మావునూరి మాధవ్, జిల్లా ఓబీసీ నాయకులు శాసనాల రామయ్య, జిల్లా మహిళా మోర్చ నాయకురాలు పెద్దబోయిన సునీత, మోకాళ్ల శిరీష,ప్రధాన కార్యదర్శి రేవల్ల నాగరాజు, కార్యదర్శి మందవరాజు శ్రీనివాస్, రాజ్ కుమార్ పాసి, శ్రీనివాస్ బొడపాటి శ్రీనివాస్, శివశంకర్, సేనాపతి మురళీ కృష్ణ,హంటర్ సతీష్,రాహుల్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు విద్యా సామగ్రి పంపిణీ చేసిన అటవీ శాఖ అధికారులు

ఖమ్మం జనవరి 2, ప్రభాతవార్త:



నూతన సంవత్సర పిలుపుకు స్పందనగా వచ్చిన విద్యా సామగ్రి పంపిణీపర్యావరణ హితమైన వేడుకలను ప్రోత్సహించే దిశగా, నూతన సంవత్సర సందర్భంగా ఖమ్మం జిల్లా కలెక్టర్ మిఠాయిలు బహుమతులకు బదులుగా పుస్తకాలు, పెన్లు, పెన్సిళ్లు వంటి విద్యా సామగ్రిని తీసుకురావాలని ప్రజలకు ఇచ్చిన పిలుపును అనుసరించి, జిల్లా అటవీ



శాఖాధికారి శ్రీ సిద్ధార్థ విక్రమ్ సింగ్ అటవీ శాఖ అధికారులు, సిబ్బంది విద్యార్థులకు విద్యాసామాగ్రి పంపిణీ చేశారు."విద్యే సమాజ అభివృద్ధికి పునాది. మీ చిన్న సహకారం ఒక విద్యార్థి భవిష్యత్తుకు వెలుగుదారి" అనే సందేశంతో ఇచ్చిన ఈ పిలుపుకు ప్రజల నుంచి విశేష స్పందన లభించింది. ఖమ్మం జిల్లా, మామిళ్లగూడెంలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల లో విద్యార్థులకు పంపిణీ చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో భద్రాద్రి సర్కిల్‌కు చెందిన డా. భీమా నాయక్, డి ఎఫ్ ఓ సిద్ధార్థ విక్రమ్ సింగ్, మంజుల పాల్గొన్నారు.ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు కె. పద్మజ , మండల విద్యాధికారి శైలజా లక్షి ్మ ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# కొత్త సంవత్సరంలో కొత్తగా పంచాయతీ కార్యాలయాన్ని ప్రారంభించిన సర్పంచ్ స్రవంతి

చంద్రుగొండ ప్రభాతవార్త:



చంద్రుగొండ మండలంలోని పంచాయతీ పాలకవర్గం పంచాయతీ అభివృద్ధి లక్ష ్యంగా అడుగులు వేస్తూన్న క్రమంలో మండలంలో గ్రామపంచాయతీ విభజనలో భాగంగా గానుగుపాడు గ్రామపంచాయతీ నుండి విడిపోయి రేపల్లెవాడ నూతన గ్రామపంచాయతీగా ఏర్పడిన నాటి నుండి అదే గ్రామంలో ఓ ఇంటిని అద్దెకు తీసుకొని పంచాయతీ కార్యాలయంగా మార్చుకొని పంచాయతీ పాలన నిర్వహిస్తున్న క్రమంలో గత వారం రోజుల క్రితం పంచాయతీ ఎన్నికలలో అధికార పార్టీ అభ్యర్థి పై బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి స్రవంతి అత్యధిక మెజారిటీతో గెలుపొంది పంచాయితీ సర్పంచ్ గా బాధితులు చేపట్టి పంచాయతీలో పాలకవర్గం ప్రజలందరకు సౌకర్యంగా పరిపాలన లో భాగంగా గ్రామపంచాయతీలో ఉన్న ప్రభుత్వ పాఠశాలలో ఖాళీగా ఉన్న ఓ గదిని సంబంధిత అధికారుల చొరవతో గ్రామంలోని బిఆర్ఎస్ సీనియర్ నాయకులు కొందరి ఆర్థిక సహాయంతో గదిని మరమ్మతులను చేయించి పెయింటింగ్ తో పాటు పలు పని ఫర్నిచర్ సామాగ్రిని కొనుగోలు చేసి కొత్త సంవత్సరం లో అనగా శుక్రవారం రేపల్లె వాడ గ్రామంలోనే మండల



తాసిల్దార్ సంధ్యారాణి మరియు ఎంపీడీవో అశోక్ కుమార్ ఆధ్వర్యంలో సర్పంచ్ స్రవంతి తాత్కాలిక పంచాయతీ కార్యాలయాన్ని ప్రారంభించినారు ఈ సందర్భంగా సర్పంచ్ స్రవంతి మాట్లాడుతూ పార్టీలకు అతీతంగా పంచాయతీ అభివృద్ధి చేయడం జరుగుతుంది అని తెలిపారుగ్రామంలోనే నూతనంగా నిర్మిస్తున్న పంచాయితీ కార్యాలయం పూర్తి అయ్యేంతవరకు ఇక్కడ నుండే పంచాయితీ కార్యకలాపాలు నిర్వహించి. నూతన భవనం పూర్తి కాగానే ఆ భవనంలోనికి మార్చటం జరుగుతుందని అన్నారు ఇకపోతే పార్టీలను పక్కనపెట్టి పంచాయతీ అభివృద్ధి జరిగే అందుకు గ్రామ పంచాయతీ ప్రజలతోపాటు నాయకులు సహకరించాలని సూచించారు కేంద్ర ప్రభుత్వం. రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చే నిధులు దుర్వినియోగం కాకుండా అభివృద్ధికి వెచ్చిస్తానని అన్నారు. నాతోటి పాలకవర్గంతో కలిసి గ్రామాన్ని ఆదర్శ గ్రామపంచాయతీగా తీర్చిదిద్దామన్నారు ఈ సందర్భంగా మండల అధికారుల తో పాటు గ్రామస్తులు సర్పంచ్ స్రవంతి తో పాటు ఉప సర్పంచ్‌గాలి పద్మ ల,ను మరియు వార్డు సభ్యుడు లను శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ సంధ్యారాణి ఎంపీడీవో అశోక్ కుమార్ ఎంఈఓ ఎం సత్యనారాయణ గ్రామ కార్యదర్శి బన్సీలాల్ బిఆర్ఎస్ నాయకులు సత్తి నాగేశ్వరావు, మారుతిసత్యనారాయణ పుచ్చకాయల. నడివి కృష్ణయ్య వార్డ్ నెంబర్ తదితరులు పాల్గొన్నారు

# ఎరువుల దుకాణాలు తనిఖీ వ్యవసాయ అధికారి అనిల్ కుమార్

**ఆళ్లపల్లి జనవరి 02 ప్రభాతవార్త:** మండల కేంద్రంలో ఎరువులు దుకాణాలలో వ్యవసాయ అధికారి అనిల్ కుమార్ తన సిబ్బందితో శుక్రవారం ఆకస్మిక తనిఖీ చేయడం జరిగిందని అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండల వ్యాప్తంగా గ్రామాలలో ఉన్నటువంటి ఎరువులు దుకాణాలలో వ్యవసాయ యాసంగి సీజన్ కు రైతులకు ఎటువంటి ఇబ్బందులు పడకుండా సరిపడ యూరాయా ఎరువులు దుకాణాలలోనే అందుబాటులో



ఉందని రైతులు సద్వినియోగం చేసుకోవాలని వారన్నారు. రైతులు ఎలాంటి ఆందోళన చెందవద్దని యాసంగిలో వారు వేసిన పంట యొక్క విత్తనాలు బిల్లులు ఆధారంగా వారు ఎరువులను పొందవచ్చని అన్నారు. పెర్టిలైజర్ ఎరువుల దుకాణాలు వారికి మొబైల్ యాప్ పై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో గౌరిశెట్టి శ్రీనివాసరావు మాజీ జెడ్పిటిసి హనుమంతరావు రైతులు పాల్గొన్నారు.

# ఇల్లెందు వార్త

**ఇల్లెందు, గుండాల, టేకులపల్లి**

# మంత్రి, ఎమ్మెల్యే, ముఖ్య నేతలను కలిసిన బిసి నేతలు

ఇల్లందు అర్బన్, జనవరి 2, ప్రభాతవార్త:



బీసీ లకు 42 శాతం రిజర్వేషన్ కోసం సహకరించాలని కోరుతూ శుక్రవారం తెలంగాణ రాష్ట్ర బిసి జెఏసి కన్వీనర్ మడత వెంకట్ గౌడ్, రాష్ట్ర జెఏసి చైర్మన్ జాజుల శ్రీనివాస్ గౌడ్ ల ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్, కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు, మాజీ మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్, బీజేపీ ఎమ్మెల్యే మహేశ్వర్ రెడ్డి లను కలిసి వినతిపత్రం అందజేశారు. 42 శాతం రిజర్వేషన్లు కల్పించిన తర్వాతే ఎంపీటీసీ, జడ్పిటిసి ఎన్నికలు నిర్వహించేందుకు సహకరించాలని కోరారు.

# మంచినీటి సమస్యనుపరిష్కరించాలి

ఇల్లందు, జనవరి 2, ప్రభాతవార్త:



ఇల్లందు మున్సిపల్ పరిధిలోని 10వ వార్డులో నెలకొన్న మంచినీటి సమస్యను పరిష్కరించాలని బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు మహమ్మద్ జబ్బార్ కోరారు. శుక్రవారం ఆ వార్డు ప్రజలతో కలిసి మంచినీటి సమస్యను పరిష్కరించాలని కోరుతూ మున్సిపల్ మేనేజర్ అంకుషావళి కి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా జబ్బార్ మాట్లాడుతూ 10వ వార్డులో గత 30 ఏళ్లుగా సుమారు 50 కుటుంబాలు బోరు నీటిని వాడుతున్నారన్నారు. బోరు రిపేర్ కు కావడం వల్ల 5, 6 నెలలు గడుస్తున్నాయని పేర్కొన్నారు. ప్రస్తుతం సరఫరా అవుతున్న మిషన్ భగీరథ నీళ్లు కూడా 3, 4 రోజులకు ఒకసారి వస్తున్నాయన్నారు. అదే విషయాన్ని అనేకసార్లు మున్సిపల్ అధికారులు, నీటి సరఫరా సిబ్బందికి విన్నవించిన ఎలాంటి స్పందన లేదని తెలిపారు. దీంతో వేరే ప్రత్యామ్నాయం లేక వార్డు ప్రజలతో కలిసి మున్సిపల్ అధికారులకు వినతిపత్రం అందజేయడం జరిగిందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నారాపాక వసంతరావు, భావనారాయణ, పొన్నం అనిల్ పాల్గొన్నారు.

# వద్దిరాజు, నామ కు శుభాకాంక్షలు తెలిపిన నేతలు

ఇల్లందు, జనవరి 2, ప్రభాతవార్త:



రాజ్యసభ సభ్యుడు వద్దిరాజు రవిచంద్ర, మాజీ యంపి నామ నాగేశ్వరరావును శుక్రవారం మాజీ వార్డు కౌన్సిలర్ జెకె శ్రీనివాస్, టీబీజికెఎస్ సెంట్రల్ నాయకుడు ఎస్. రంగనాథ్ లు మర్యాదపూర్వకంగా కలసి పూల మొక్కలను అందజేసి శాలువాతో సన్మానించారు. అనంతరం నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. రాష్ట్ర ప్రజలు సంతోషంగా ఉండాలని ఆకాంక్షి ంచారు.

## ప్రభుత్వ పథకాలు సద్వినియోగం చేసుకోవాలి



కూసుమంచి, జనవరి 2 (ప్రభాతవార్త) :

ప్రభుత్వం అందిస్తున్న పథకాలను సద్వినియోగం చేసుకోవాలని అంగన్ వాడీ సూపర్ వైజర్ సువర్చల సూచించారు. శుక్రవారం కూసుమంచి మండలకేంద్రంలోని నాలుగు అంగన్ వాడీ కేంద్రాలలో ప్రీస్కూల్ విద్యార్థులకు ప్రభుత్వంనుంచి మంజూరైన ఏకరూప దుస్తుల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రాజెక్ట్ సీడీపీవో ఆదేశానుసారం పిల్లలకు మంజూరైన దుస్తుల పంపిణీకార్యక్రమానికి గ్రామ ప్రజాప్రతినిధులను ఆహ్వానించి, చిరు సన్మానం చేశామన్నారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ కొండ క్రిష్ణవేణి, ఉప సర్పంచ్ చెన్ను వెంకటరమణలను ముఖ్య అతిథులుగా ఆహ్వానించి వారిచే పిల్లలకు దుస్తులు అందజేశారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో సర్పంచ్ మాట్లాడుతూ.. ప్రభుత్వం చిన్నపిల్లల సంక్షేమాన్ని కోరి వారికి అంగన్ వాడీ కేంద్రాలలో సకల సౌకర్యాలు కల్పిస్తున్నది అన్నారు. తల్లిదండ్రులు తమ పిల్లలను పాఠశాలకు వెళ్లే వయసు వచ్చేవరకు అంగన్ వాడీ కేంద్రాలకు పంపించి కేంద్రాలలో ప్రభుత్వంనుంచి అందిస్తున్న పోషకాహారం, యూనిఫాం, పిల్లల కోసం ఏర్పాటు చేస్తున్న ఆట వస్తువులను ఉపయోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సూపర్ వైజర్ సువర్చల, ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు, అంగన్ వాడీ టీచర్స్ పుష్పలత, లక్ష్మీకాంతమ్మ, వరలక్ష్మి, పద్మ, ఆయాలు తదితరులు పాల్గొన్నారు.

## అంగన్ వాడీ కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి



కూసుమంచి, జనవరి 2 (ప్రభాతవార్త) :

ప్రభుత్వం అందిస్తున్న పథకాలను సద్వినియోగం చేసుకోవాలని రాజుపేట బజార్ సర్పంచ్ భూక్యా శిరీష అన్నారు. శుక్రవారం గ్రామంలోని అంగన్ వాడీ కేంద్రంలో సెక్టార్ సూపర్ వైజర్ ఉమశ్రీ ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రీస్కూల్ పిల్లలకు యూనిఫాం పంపిణీ కార్యక్రమానికి సర్పంచ్ ముఖ్యఅతిథిగా హాజరై విద్యార్థులకు ఏకరూపదుస్తులు పంపిణీ చేశారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో సర్పంచ్ మాట్లాడుతూ.. అంగన్ వాడీ కేంద్రాలలో అందిస్తున్న సౌకర్యాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. తల్లిదండ్రులు తమ పిల్లలను పాఠశాలకు వెళ్లే వయసు వచ్చేవరకు అంగన్ వాడీ కేంద్రాలకు పంపించి కేంద్రాలలో ప్రభుత్వంనుంచి అందిస్తున్న పోషకాహారం, యూనిఫాం, పిల్లల కోసం ఏర్పాటు చేస్తున్న ఆట వస్తువులను ఉపయోగించుకోవాలని కోరారు. అంగన్ వాడీ కేంద్రాలకు పంపించడం వల్ల పిల్లలకు పాఠశాల అంటే భయం పోతుందని తెలిపారు. ప్రాథమిక దశలో వారికి విద్యాబోధన సులభతరం అవుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సూపర్ వైజర్ ఉమశ్రీ, విద్యార్థుల తల్లిదండ్రులు, అంగన్ వాడీ టీచర్స్ హైమావతి, సునీత, పంచాయతీ కార్యదర్శి కోట శ్రీను, ఆయాలు, పాల్గొన్నారు.

## జిల్లా కలెక్టర్‌ను కలిసిన రామన్నగూడెం సర్పంచ్

అశ్వారావుపేట రూరల్, జనవరి 2, ప్రభాతవార్త



రామన్నగూడెం పంచాయతీలో ఉన్న సమస్యలపై జిల్లా కలెక్టర్‌ను శుక్రవారం కలుసుకొని వినతిపత్రాలు అందజేశారు. ా రామన్నగూడెం గ్రామ పంచాయతీ సర్పంచ్ మడకం నాగేశ్వరరావు ఆధ్వర్యంలో పంచాయతీ ఉన్న భూసమస్యలపై, గ్రామ పంచాయతీ అబివృద్ధి పనులకు సంబంధించి నిధులు మంజూరి కోసంకలెక్టర్‌కు వినతిపత్రం అందజేశారు. దీనిపై సానుకూలంగా స్పందించిన జిల్లాకలెక్టర్ సమస్యలు పరిష్కరిస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ కోర్స కళ్యాణి, మాజీ సర్పంచ్ మడకం స్వరూప, వార్డు సబ్యులు మొడియంరమాదేవి, మాడి దుర్గ, పీసా కార్యదర్శి మాడి సీతారాముడు,పంచాయతీ ప్రజలు పాల్గొన్నారు.

## వాహన దారులకు అసౌకర్యం కలగకుండా సర్పంచ్ చర్యలు



దమ్మపేట, జనవరి 2 ప్రభాతవార్త:

దమ్మపేట పంచాయతీ పరిధిలో వాహన దారులకు అసౌకర్యం కలగకుండా సర్పంచ్‌ప్రత్యేక చర్యలు చేపట్టారు. దమ్మపేట పట్టణ కేంద్రంలో పలు రహదారి కూడల వద్ద వాహన దారులకు ఇబ్బందిగా మారడంతో సమస్యను గుర్తించిన సర్పంచ్ పగడాల రమాదేవి నివారణ చర్యలు చేపట్టారు. ఈ క్రమంలో శుక్రవారం గుంతలను సిమెంట్, కాంక్రీట్‌తో పూడ్చి వాహన దారులకు ఎలాంటి అసౌకర్యం లేకుండా పనులను దగ్గరుండి పర్యవేక్షిస్తూ పనులను చేపించారు.

## కొబ్బరి సాగుకు రాయతీలు పెంపుదల జియోట్యాగ్ తప్పనిసరి



అశ్వారావుపేట రూరల్, జనవరి 2 ప్రభాతవార్త

ఈ ఏడాది నుండి కొబ్బరి సాగు విస్తీర్ణం పెంపుదలకు కేంద్ర ప్రభుత్వంరైతులకు రాయితీలు పెంపుదల చేసిందని, ఈ రాయితీలు పొందాలంటే కొబ్బ క్షేత్రం జియో ట్యాగ్ తప్పనిసరి చేసారని సిడిబి( కోకోనట్ డెవలప్మెంట్ బోర్డ్ కొబ్బరి అభివ ద్ధి మండలి) డిప్యూటీ డైరెక్టర్ డాక్టర్ మంజునాథ్ రెడ్డి తెలిపారు. కొబ్బరి అభివ ద్ధి మండలి తెలంగాణ విభాగం ఆద్వర్యంలో శుక్రవారం కొబ్బరి సముదాయం సాధికారత కార్యక్రమాన్ని స్థానిక కాసాని పద్మ శేఖర్ గార్డెన్ లో కొబ్బరి రైతు తలశిల ప్రసాద్ అద్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆయన పాల్గొని మాట్లాడుతూ తెలంగాణలో కొబ్బరి సాగు మరింత పెరిగితేనే ఇక్కడ ప్రాంతీయ కార్యాలయం ఏర్పాటు అవుతుందని, అందుకోసం ప్రయత్నం చేస్తున్నామని అన్నారు. రైతులకు మండలి అమలు చేసే పథకాలను, కొబ్బరి సాగు విస్తీర్నం నిబంధనలను, న్యూక్లియస్ కొబ్బరి విత్తనాల తోట స్థాపన, చిన్న కొబ్బరి నర్సరీల స్థాపన, కేరా సురక్ష భీమాపథకం లాంటి అంశాలను రైతులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో కొబ్బరిఅభివృద్ధి మండలి అధికారులు ఏడీ రఘుతన్, డీఓ శరత్ హెచ్ ఎన్, హెచ్‌ఈ ఈశ్వర్, రైతులు తుంబూరు మహేశ్వర రెడ్డి, కొక్కెరపాటి పుల్లయ్య, తుమ్మరాంబాబు, ఆళ్ళ నాగేశ్వరరావు, పసుపులేటి ఆదినారాయణ, సీమకుర్తి వెంకటేశ్వరరావు, పద్మ శేఖర్ పాల్గొన్నారు.

## దారాను సన్మానించిన ఆటోయూనియన్ సభ్యులు



దమ్మపేట, జనవరి 2, ప్రభాతవార్త

స్థానిక ఆటో యూనియన్ ప్రెసిడెంట్ సంకు రమేష్ అధ్యక్షతన శుక్రవారంజరిగిన ఈ కార్యక్రమంలో మాజీ వైస్ ప్రెసిడెంట్ దారా యుగంధర్, పెద గొల్లగూడెం బిఆర్ఎస్ వైస్ ప్రెసిడెంట్ ఆటో యూనియన్ ముత్తినిరామకృష్ణని ఘనంగా సత్కరించారు. ఆటో యూనియన్‌కు వారు అందిస్తున్న సేవలనుగుర్తిస్తూ, సంకు రమేష్ ఆధ్వర్యంలో దారా యుగంధర్, ముత్తిని రామకృష్ణలన శాలువాతో కప్పి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా దారా యుగంధర్‌మాట్లాడుతూ ఆటో కార్మికుల కష్టసుఖాలు తనకు తెలుసని, యూనియఌ సభ్యులందరికీ ఏ ఆపద వచ్చినా ఎల్లప్పుడూ అండగా ఉంటానని మాట ఇచ్చారు. యూనియన్ బలోపేతానికి తన వంతు సహకారం అందిస్తానని పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో మోలాలి, హరి, రాంబాబు, బాబురావు, శ్రీరామ్మూర్తి, యూనియన్ సభ్యులు పాల్గొన్నారు.




## రైతు పేరు నమోదు తప్పనిసరి

దమ్మపేట రూరల్ జనవరి 2 ప్రభాతవార్త :



రైతు పేరు నమోదు తప్పనిసరి అని, రైతులకు ఎరువులు సరిపడ అందుబాటులో ఉన్నాయని రైతులు ఆందోళన చందాల్సిన అవసరం లేదని అశ్వరావుపేట వ్యవసాయ సంచాలకులు పి. రవికుమార్ అన్నారు. శుక్రవారం మల్లారం రైతు వేదికలో మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ యాసంగి 20 26 సీజన్లో అశ్వరావుపేట నియోజకవర్గ పరిధిలోని వరి, 9144, ఎకరాలు, మొక్కజొన్న, 10009 ఎకరాలు, వేరుశెనగ, 2098 ఎకరాలు, పొగాకు 2255 ఎకరాలలో ఇతర పంటలు 16 81 ఎకరాల్లో సాగు అవుతున్నాయన్నారు. మొత్తం పంటల సాగు 25,198 ఎకరాల్లో సాగు అవుతుందని విస్తీర్ణం ఇంకా పెరిగే అవకాశం ఉందన్నారు. ప్రస్తుతం ఎరువుల లభ్యతకు లోటు లేదని సహకార సంఘాల ద్వారా ఎరువుల పంపిణీ జరుగుతుందన్నారు. రైతు అవసరాల బట్టి ఎరువులు అందుబాటులో ఉంచుతామన్నారు. రైతు పేరు నమోదు తప్పనిసరని సంబంధిత క్లస్టర్ వ్యవసాయ విస్తరణ ధికారులు లేదా మీ సేవ కేంద్రాల ద్వారా తప్పనిసరిగా పేరు నమోదు చేయించుకోవాలన్నారు. తద్వారా కేంద్ర ప్రభుత్వ పథకాలకు ఎటువంటి ఆటంకం లేకుండా అమలు చేయడం జరుగుతుందన్నారు. కావున ప్రతి ఒక్క రైతు పేరు నమోదు చేయించుకోవాలని కోరారు. కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి చంద్రశేఖర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## రహదారులు మరమత్తులు



దమ్మపేట రూరల్ జనవరి 2 ప్రభాతవార్త

:మండల కేంద్రంలోని రహదారులు భారీ వర్షాలకు గుంతలు పడి దెబ్బతిన్నాయి. గుంతలను సిమెంట్ కాంక్రీట్ వేసి పూడ్చే కార్యక్రమాన్ని శుక్రవారం చేపట్టారు. ఎన్నో రోజులుగా రహదారులపై గుంతలు ఏర్పడి ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కొన్నారు. గుంతలను పూడ్చే కార్యక్రమాన్ని దమ్మపేట పంచాయితీ సర్పంచ్ పగడాల రమాదేవి రాంబాబు, ఉప సర్పంచ్ ఆంగో శ్రీనివాసరావు లు దగ్గరుండి పర్యవేక్షించారు. రహదారులపై గుంతలు పూడ్చడంతో గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో వార్డు సభ్యులు పాల్గొన్నారు.

## దమ్మపేటకు తహసిల్దారుని నియమించండి

దమ్మపేట రూరల్ జనవరి 2 ప్రభాతవార్త



: దమ్మపేట తాహసిల్దార్ కార్యాలయానికి వెంటనే తాహసిల్దారును నియమించాలని బిజెపి ఆధ్వర్యంలో శుక్రవారం డిప్యూటీ తాహసిల్దార్ కు వినతిపత్రం అందించారు. సందర్భంగా బిజెపి నాయకులు మాట్లాడుతూ దమ్మ పేట తాహసిల్దార్ కార్యాలయంలో ఇక్కడ పనిచేసిన తహసిల్దార్ బదిలీ అయిన తర్వాత నెలలు గడుస్తున్న ఇప్పటివరకు తాహసిల్దారును నియమించకపోవడంతో సామాన్య ప్రజలు, రైతులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. ముగ్గురు మంత్రులు పనిచేస్తున్న ఉమ్మడి ఖమ్మం జిల్లాలో ఇలాంటి పరిస్థితి ఏంటని ప్రశ్నించారు. తక్షణమే అధికారులు స్పందించి తాహసిల్దారుని వెంటనే నియమించవలసిందిగా కోరారు. కార్యక్రమంలో బిజెపి పార్టీ నాయకులు తంబళ్ల రవి, గొట్టిపుల్ల శ్రీనివాసరావు, కొలిక పోగు ముసలయ్య, పసుపులేటి నాగరాజు, సోయం వెంకట్, కారం రత్నకుమారి, ఆళ్ళ సుజాత కృష్ణవేణి తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే కృషితోనే విప్పలమడక గ్రామాభివృద్ధి

**భవిష్యత్తులో మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు**

**విప్పల మడక సర్పంచ్ హెమీమా చక్రపాణి**

వైరా రూరల్ జనవరి 2 ప్రభాతవార్త

వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ కృషితోనే విప్పలమడక గ్రామ అభివృద్ధిసాధ్యమవుతుందని ఆ గ్రామ సర్పంచ్ మేడా హెమీమా చక్రపాణి అన్నారు. విప్పలమడక గ్రామంలోని 1వ వార్డులో రెండు సీసీ రోడ్ల నిర్మాణానికి మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద రూ.8 లక్షలు మంజూరయ్యాయి. ఈ నిధులతో సీసీ రోడ్లు నిర్మించేందుకు శుక్రవారం గ్రామ సర్పంచ్ మేడా హెమీమా చక్రపాణి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఎమ్మెల్యే కృషితో ఇప్పటికే ఎస్సీ కాలనీలో కోటి రూపాయలతో సీసీ రోడ్ల నిర్మాణం జరుగుతుందని చెప్పారు. అంతేకాకుండా ఎస్సీ



కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి నిధులు మంజూరు చేయిస్తానని ఎమ్మెల్యే స్పష్టమైన హామీ ఇచ్చారని పేర్కొన్నారు. ఎమ్మెల్యే రాందాస్ నాయక్ సహకారంతో భవిష్యత్తులో గ్రామాభివృద్ధికి మరిన్ని నిధులు మంజూరవుతాయని ఆశాభావం వ్యక్తం చేశారు. తమ గ్రామ అభివృద్ధికి నిధులు మంజూరు చేయిస్తున్న ఎమ్మెల్యే రాందాస్ నాయక్ కు ఆమె ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచులు పారుపల్లి కృష్ణారావు, తుమ్మల జాన్ పాపయ్య, మాజీ ఎంపీటీసీ ఆకుల ప్రసాద్, ఉప సర్పంచ్ బూర్గు లుర్ధమ్మ, వార్డు సభ్యులు ముత్తమాల నాగజ్యోతి, పారుపల్లి నిఖిత, గరిడేపల్లి శ్రీనివాసరావు, కాశిమాల సామేలు, బూర్గు నందిని, నాయకులు కొల్లికొండ వీరభద్రరావు, వీరపనేని చెన్నకేశవరావు, దేవభక్తిని సాంబయ్య, వీరపనేని తిరుపతయ్య, దేవభక్తిని అర్జున్ రావు, బూర్గు రత్తయ్య, కొపెల అన్నపూర్ణరావు, బూర్గు యోహాన్, ముత్తమాల జోత్స్న, రుద్రాక్షల రాంబాబు, గరిడేపల్లి సత్యనారాయణ, మోతుపల్లి రామారావు, లింగాల వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

### కామేపల్లి మండల మిషన్ భగీరథ కాంట్రాక్ట్

# కార్మికుల యూనియన్ ఎన్నిక ఏకగ్రీవం

**అధ్యక్షులుగా గోకినేపల్లి నాగరాజు**

**ఉపాధ్యక్షులుగా చల్లా లక్ష్మయ్య**

**ప్రధాన కార్యదర్శిగా బానోత్ రవి**

**సహాయ కార్యదర్శిగా గుడిమెట్ల**

**శేఖర్ కోశాధికారిగా కనికరపు**

**వినయ్ ఎన్నిక**

కామేపల్లి, జనవరి 2 ప్రభాతవార్త:

కామేపల్లి మండల మిషన్ భగీరథ కాం ట్రాక్ట్ కార్మికుల యూనియన్ ఎన్నిక ఏకగ్రీ వంగా జరిగింది. మండల పరిధిలోని కాం ట్రాక్ట్ కార్మికులు శుక్రవారం మెయిన్ ట్యాం క్ వద్ద సమావేశమై తమ సమస్యల పరి ష్కారానికై ఐ ఎన్ టి యు సి యూనియన్ ను ఏకగ్రీవంగా ఏర్పాటు చేశారు. మండల అధ్యక్షులుగా గోకినేపల్లి నాగరాజు, ఉపా ధ్యక్షులుగా చల్లా లక్ష



్మయ్య, ప్రధాన కార్యద ర్శిగా బానోత్ రవి, సహాయ కార్యదర్శిగా గుడిమెట్ల శేఖర్, కోశాధికారిగా కనికరపు వినయ్ లను ఎన్నుకున్నారు, యూనియ న్ అభివృద్ధికి, కార్మికుల న్యాయమైన సమస్యల పరిష్కారానికై శక్తివంచన లేకుండా కృషి చేస్తామని నూతనంగా ఎన్నికైన యూనియన్ ప్రతినిధులు స్పష్టం చేశారు. తమ కృషికి ప్రతి ఒక్కరు సహక రించాలని కోరారు. అదే విధంగా యూని యన్ కార్యవర్గ సభ్యులుగా చిల్లా కోటేశ్వర రావు, బత్తుల మల్లయ్య, నేరెళ్ల వెంకటేశ్వ ర్లు, తమ్మిశెట్టి సంపత్ కుమార్, దేవేండ్ల కొండ, ఎర్రబోయిన కృష్ణయ్య, బొరిగొర్ల వెంకటేశ్వర్లు, వాంకుడోత్ శ్రీకాంత్, దొంగల పవన్ కుమార్, పుట్ట వెంకటేష్, కనికరపు సంపత్, సిహెచ్ రమేష్, పొదిలి నగేష్ కుమార్ లను ఎన్నుకోవడం జరిగింది. కాగా నూతనంగా ఏకగ్రీవంగా ఎన్నికైన యూనియన్ ప్రతినిధులను, సభ్యులను మండల కాంగ్రెస్ అధ్యక్షులు గింజల నర్సింహారెడ్డి, జిల్లా కాంగ్రెస్ నాయకులుతోటకూరి శివయ్య, షేక్ ఫత్తే మహమ్మద్, గుజ్జర్లపూడి రాంబాబు తదితరులు శాలు వా కప్పి అభినందించారు. కార్మికుల సమ స్యల పరిష్కారానికి కృషి చేస్తామని పేర్కొ న్నారు. కార్మికులకు ఎల్లప్పుడూ అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. కార్మికుల న్యాయమైన సమస్యలను ఇల్లందు ఎమ్మె ల్యే కోరం కనకయ్య, తెలంగాణ రాష్ట్ర అగ్రి కల్చర్ కమిషన్ సభ్యులు రామ్ రెడ్డి గోపా ల్ రెడ్డి, దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరించ డం జరుగుతుందని ఈ సందర్భంగా స్ప ష్టమైన హామీని ఇచ్చారు.

# పంచాయతీలో పారిశుద్ధ్యం పై ప్రణాళిక

**పాత కమలాపురం సర్పంచ్**

**బాబురావు సర్పంచులు**

**సన్మానించిన సిబ్బంది**

కారేపల్లి జనవరి 2 ప్రభాతవార్త

పంచాయతీలో పారిశుధ్య నిర్వహణపై ప్రత్యేక ప్రణాళిక ద్వారా పూర్తి చేస్తామని పాత కమలాపురం గ్రామ సర్పంచ్ తేజావత్ బాబురావు అన్నారు. మండల పరిధిలోని పాత కమలాపురం అంగన్వాడి వాడి కేంద్రంలో శుక్రవారంగ్రామ ఆరోగ్య పారిశుధ్య పోషకాహార కమిటీ) సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఆరోగ్య సిబ్బంది నూతనంగా ఎన్నికైన బాబురావు ఉప సర్పంచ్ బానోతు స్వాతి లను శాలవతో కప్పి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ మాట్లాడుతూ గ్రామ స్థాయిలో ఆరోగ్య సమస్యలను చర్చించి, పరిష్కారాలు కనుగొనడానికి, ఆరోగ్య కార్యక్రమాలను




పర్యవేక్షి ంచడానికి, ఈ సమావేశం దోహదం చేస్తుందన్నారు. సమాజ భాగస్వామ్యాన్ని పెంపొందించడానికి నెలవారీగా నిర్వహించే ఒక ముఖ్యమైన వేదిక; అన్నారు. దీని ద్వారాఆరోగ్య వ్యవస్థను మెరుగు పరచడానికి వీలుంటుంది అన్నారు. పంచాయతీ పాలకవర్గం పారిశుధ్యం పై ప్రత్యేక దృష్టి సారించిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి హట్కర్ పార్వతి ఏఎన్ఎం ఊ కె విజయ ఎమ్మెల్యే హెచ్ పి తేజశ్రీ అంగన్వాడీ టీచర్ అనసూర్య ఆదమ్మ వినోద రాధా ఆశ వర్కర్లు రమాదేవి హైమావతి మారోని కమిలి గ్రామ పెద్దలు మాజీ ఎంపీటీసీ ఎంపీటీసీల మండల అధ్యక్షుడు ధారావత్ పాండ్యా నాయక్ మాజీ రైతు బంధు కన్వీనర్ మండల గుగులోత్ శ్రీనివాస్ కాటిని రామారావు కొత్త అచ్చయ్య కొడిమళ్ల హనుమంతు తదితరులు పాల్గొన్నారు.




## హరీష్ రావును కలిసిన బానోత్ మంజుల మదన్ లాల్

వైరా టౌన్ జనవరి 2 (ప్రభాతవార్త)



తెలంగాణ రాష్ట్ర మాజీ మంత్రి తన్నీరు హరీష్ రావును హైదరాబాదులో ఆయన నివాసంలో వైరా మాజీ శాసనసభ్యులు బానోత్ మదన్లాల్ సతీమణి మంజుల మదన్లాల్ మర్యాదపూర్వకంగా కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం టిఆర్ఎస్ రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్రన్ ఆయన స్వగృహంలో మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగిచాన్ని అందజేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. కిలారు కిరణ్, కారుకొండ బోస్, తన్నీరు జ్యోతి, పల్లెపు రాము, కిలారు విజయమ్మ, లింగారావు కృష్ణ, గోవిందు చందు తదితరులు పాల్గొన్నారు.

## రైతులకు యూరియా కూపన్స్

వైరా రూరల్ జనవరి 2 ప్రభాతవార్త



వైరా మండలంలో పుణ్యపురం పూసలపాడు గొల్లెన్న పహాడ్ ,లక్షి ్మపురం, బ్రాహ్మణపల్లి గ్రామాల్లో యూరియా పంపిణీ చేయడం జరిగింది. పంపిణీ కార్యక్రమం ఉదయం 6 గంటల నుండి ఏఈవోలు ముందస్తుగా గ్రామాలలో యూరియా కూపన్స్ రైతులకి డిస్ట్రిబ్యూట్ చేయడం జరిగింది. తదనంతరం వెంటనే రైతులు సొసైటీలో యూరియా తీసుకోవడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని మండల వ్యవసాయ అధికారి గారు వైరా మండల తహసీల్దార్ సురేష్ గారు ఎంపీడీఓ బి సక్రియ మరియు వైరా సబ్ ఇన్స్పెక్టర్స్ పుప్పాల రామారావు, పవన్ లు పర్యవేక్షి ంచారు. ఈ రోజున కూపన్స్ ద్వారా మండలంలో 1628 యూరియా బాగ్స్ ఎటువంటి అవంచనియ ఘటనలు జరగకుండా డిస్ట్రిబ్యూట్ చేయడం జరిగిందని మండల వ్యవసాయ అధికారి గారు తెలియజేసారు.. సరిపడనంత ఉన్నదని రైతులు కృత్రిమ కొరతను దయచేసి సృష్టించవద్దని మండల వ్యవసాయ అధికారి కోరడం జరిగింది అవసరమైన రైతులు మాత్రమే యూరియా తీసుకోవాల్సిందిగా కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆయా సర్పంచులు యంగలి మరియమ్మ, ఆళ్ళ వెంకట్రావు, నూతి వెంకటేశ్వరావు గారు వ్యవసాయ విస్తరణ అధికారులు వాసంతి, రాజేష్, కీర్తి పంచాయతీ సెక్రటరి లు గ్రామ పాలన అధికారులు పాల్గొనడం జరిగింది.

## ప్రధాన రహదారిపై చెడిపోయి ఉన్న సరుకుల లారీ

కామేపల్లి, జనవరి 2 ప్రభాతవార్త:



అసలే ఇరుకు దారి దాంట్లో చెడిపోయిన సరుకుల లారీ. అందుకు సంబంధించిన వివరాల్లోకి వెళితే...మండల కేంద్రమైన కామేపల్లి లో ప్రధాన రహదారి ఇరుకుగా ఉంటుంది. డ్రైనేజీ రోడ్డు వెడల్పు లేకుండ ఉండటంతో గత కొన్ని ఏళ్లుగా ప్రజలు అనేక ఇబ్బంది పడుతున్నారు. ఇది ఇలా ఉండగా గత మూడు రోజులుగా సరుకుల లోడుతో వచ్చిన లారీ ప్రధాన రహదారిపై చెడిపోవడంతో వాహన దారులు, స్కూల్ విద్యార్థులు, ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారు. నూతన పాలకవర్గం ప్రధా న రహదారిపై దృష్టి సారించి రోడ్డు వెడ ల్పు తో పాటు డ్రైనేజీని ఏర్పాటు చేయా లని గ్రామస్తులు కోరుతున్నారు.

# చింతపేటలో వాటర్ లీకేజీ సమస్యకు పరిష్కారం

**ములకలపల్లి, జనవరి 02 ప్రభాతవార్త :**

మండల పరిధిలోని జగన్నాధపురం పంచాయతీ చింతపేట గ్రామంలో గత కొంతకాలంగా ప్రజలను వేధిస్తున్న ప్రధాన సమస్యకు ఎట్టకేలకు పరిష్కారం లభించింది. గ్రామ వాటర్ ట్యాంక్ సమీపంలో గత రెండేళ్లుగా కొనసాగుతున్న నీటి లీకేజీ సమస్యను సర్పంచ్ కుంజా వినోద్ దగ్గరుండి పరిష్కరించి, గ్రామస్తుల కష్టాలను తీర్చారు. చింతపేట గ్రామ వాటర్ ట్యాంక్ వద్ద పైపుల లీకేజీ కారణంగా గత రెండేళ్లుగా నిరంతరం నీరు వృథాగా పోవడమే కాకుండా, ఆ ప్రాంతమంతా బురదమయంగా మారింది. నిలిచిన నీటి వల్ల దుర్వాసన రావడంతో పాటు దోమలు విపరీతంగా పెరిగిపోయాయి. దీనివల్ల స్థానిక ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడడమే కాకుండా, వ్యాధుల బారిన పడే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేస్తూ వచ్చారు. ఈ దీర్ఘకాలిక సమస్యను స్థానిక వార్డు మెంబర్ సున్నం మంగ సర్పంచ్ కుంజా వినోద్ దృష్టికి తీసుకెళ్లారు. సమస్య తీవ్రతను గుర్తించిన



సర్పంచ్, వెంటనే స్పందించి క్షేత్రస్థాయిలో పరిశీలన చేపట్టారు. పంచాయతీ సిబ్బందితో కలిసి యుద్ధ ప్రాతిపదికన మరమ్మత్తు పనులు ప్రారంభించి, లీకేజీని అరికట్టారు. సర్పంచ్ స్వయంగా పనులను పర్యవేక్షి ంచి సమస్యను పరిష్కరించడంతో గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో కూరం రామకృష్ణ, సున్నం నాగేష్‌తో పాటు పంచాయతీ సిబ్బంది మరీదు రామ్ సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# గ్రామాలలో సిసి రోడ్లు మంజూరు

**ఆళ్లపల్లి జనవరి 02 ప్రభాతవార్త:**

మర్కోడు గ్రామపంచాయతీలో పంచాయతీ పాలకవర్గం లేక రెండు సంవత్సరాలు ఇబ్బంది పడుతున్న ప్రజలు నూతన గ్రామపంచాయతీ పాలకవర్గం ఏర్పడ్డాక మర్కోడు గ్రామపంచాయతీలో శుక్రవారం సర్పంచ్ సుతారి రమాదేవి ఉపసర్పంచ్ వగలబోయిన సతీష్ ఆధ్వర్యంలో పంచాయతీలో ఉన్నటువంటి గ్రామాలలో సిసి రోడ్లు లేని చోట గుర్తించి సిసి రోడ్లు మంజూరు చేయడం కోసం కొలతలు తీసుకోవడం జరిగిందని వారన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు మెంబర్లు గ్రామస్తులు పాల్గొన్నారు.



# సెర్ప్ వి.ఓ.ఏలకు రూ.18 వేల వేతనం ఇవ్వాలి..

**- ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి నరాటి**

**ములకలపల్లి, జనవరి 2 ప్రభాతవార్త :**

సెర్ప్ విభాగంలో పనిచేస్తున్న వి.ఓ.ఏ లకు నెలకు రూ. 18,000 వేతనం చెల్లించాలని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి నరాటి ప్రసాద్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం ములకలపల్లిలో ముదిగొండ మహాలక్ష్మి మ్మ అధ్యక్షతన జరిగిన వి.ఓ.ఏల సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా నరాటి ప్రసాద్ మాట్లాడుతూ, గత 20 ఏళ్లుగా వి.ఓ.ఏలు డ్వాక్రా సంఘాలబలోపేతానికి, గ్రామీణ అభివృద్ధికి అహర్నిశలు శ్రమిస్తున్నారని కొనియాడారు. ఇంతటి కీలక బాధ్యతలు నిర్వర్తిస్తున్న వారికి నేటికీ కేవలం రూ. 5,000 మాత్రమే వేతనం ఇవ్వడం శోచనీయమన్నారు. పెరిగిన ధరల దృష్ట్యా ఈ అరకొర జీతంతో కుటుంబాలను పోషించుకోవడం వారికి అత్యంత భారంగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు.గత ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు




వి.ఓ.ఏలందరికీ రూ. 18,000 వేతనం అమలు చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని ఆయన కోరారు. తక్షణమే ప్రభుత్వం స్పందించి వి.ఓ.ఏల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు.సమావేశం అనంతరం నూతన సంవత్సరం సందర్భంగా నరాటి ప్రసాద్ కేక్ కట్ చేసి కార్యకర్తలకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు దాసం కనక లక్ష్మి, ఏలూరి దుర్గా, ముదిగొండ మహాలక్ష్మి మ్మ, తానం సత్యనారాయణ, సఫియా, లక్ష్మి మ్మ కుమారి, విజయ్, కుమారి తదితరులు పాల్గొన్నారు.

# వ్యక్తిత్వ వికాసమే భవిష్యత్తు

**- విద్యార్థులు సేవాభావం అలవరచుకోవాలి**

**- ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి చిట్టిబాబు**

**అశ్వాపురం/మణుగూరు 02 జనవరి 26:**

జాతీయ సేవ పథకంలో పాల్గొనే విద్యార్థులకు వ్యక్తిత్వ వికాసం, సేవా భావంతో పాటు వారి భవిష్యత్తును బాగుపరచు కోవడమే కాక ప్రజలకు సేవ చేసే భాగ్యం కలుగుతుందని ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి చిట్టిబాబు అన్నారు.శుక్రవారం నాడు అశ్వాపురం మండలం పాములపల్లి గ్రామంలో ఎన్ఎస్ఎస్ యూనిట్ తరపున తెలంగాణ గిరిజన గురుకుల బాలుర డిగ్రీ కళాశాల మణుగూరు ఆధ్వర్యంలో ఏడు రోజుల శీతాకాల శిబిరాన్ని ఆయన ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏడు రోజులపాటు గురుకులం డిగ్రీ కళాశాల విద్యార్థులు గ్రామములో ఇంటింటికి తిరిగి సుచి శుభ్రత మరియు పరిసరాల పరిశుభ్రత గురించి ప్రజలకు అవగాహన కల్పిస్తారని,ప్రతిరోజు గ్రామములో పారిశుద్ధ్య కార్యక్రమాలు,మంచినీటి ట్యాంకులు శుభ్రం చేయడం, మంచినీటి వాడకంలో తీసుకోవలసిన జాగ్రత్తల గురించి ప్రజలకు తెలియజేస్తారని,గ్రామంలో ప్లాస్టిక్ సంచులు వాడక వలన జరిగే అనర్థాల గురించి ఇంటింటికి తిరిగి తెలియజేస్తారని అన్నారు. గ్రామంలోని ప్రజలు ఏడు రోజులపాటు నిర్వహించే శీతాకాల శిబిరాలలో




విద్యార్థులు తెలియజేసే వివిధ అంశాలను క్షుణ్ణంగా అర్థం చేసుకొని పాటించాలని ఆయన అన్నారు.పాములపల్లి గ్రామ సర్పంచ్ సరిత మాట్లాడుతూ గురుకులం డిగ్రీ కళాశాల విద్యార్థులు ప్రత్యేకించి ఈ గ్రామాన్ని ఎంచుకొని గ్రామంలోని ప్రజలకు సేవా భావంతో పారిశుధ్య కార్యక్రమాలు నిర్వహించి అవగాహన కల్పించడానికి వచ్చినందుకు కృతజ్ఞతలు తెలుపుతున్నానన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ సత్యనారాయణ, పంచాయతీ సెక్రెటరీ లవ కుమార్, ఉప సర్పంచ్ లక్ష్మణ్, గ్రామ పెద్ద ఖాన్, కళాశాల అధ్యాపకులు హేమచందర్, రాజేష్, రమాదేవి, పూర్ణావతి, భాస్కర్, రమేష్ మరియు గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రికి శుభాకాంక్షలు తెలిపిన తుళ్లూరి

**అశ్వాపురం, ప్రభాతవార్త జనవరి 02 :**

తెలంగాణ ముఖ్యమంత్రి అనుముల రేవంత్ రెడ్డి ని రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు,ఉమ్మడి ఖమ్మం జిల్లా మాజీ డిసిసిబి డైరెక్టర్ తుళ్లూరి బ్రహ్మయ్య కలిశారు.నూతన సంవత్సర సందర్భంగా హైదరాబాద్ సీఎం కార్యాలయంలో తెలంగాణ ముఖ్యమంత్రివర్యులు అనుముల రేవంత్ రెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియచేశారు.






# తిరువూరు హాస్పటల్లో చికిత్స పొందుతున్న విద్యార్థులు...

**- పరామర్శించి మెరుగైన వైద్యం అందించమని కోరిన ఎమ్మెల్యే....**

**సత్తుపల్లి జనవరి 2 ప్రభాతవార్త :**



నియోజకవర్గ పరిధిలోని ఏంసూరూ మండలం మెద్దులగూడెం గ్రామంలోని వివేకానంద విద్యాలయానికి చెందిన ప్రైవేటు బస్సు గణేష్ పాడు గ్రామ సమీపంలోని నాగార్జునసాగర్ కాలవలో పల్టీ కొట్టిన సంఘటనలో విద్యార్థినీ విద్యార్థులకు తీవ్ర గాయాలైన సంఘటన శుక్రవారం సాయంత్రం జరిగింది. ప్రైవేట్ బస్సులో పరిమితకి మించి 107 మంది విద్యార్థిని విద్యార్థులను తీసుకెళ్తున్న డ్రైవర్ అతివేగంగా మద్యం సేవించి నిరక్ష ్యంగా నడవడం వల్ల ఈ ప్రమాదం జరగ గా ప్రమాదంలో 20 మందికి పైగా విద్యార్థులు గాయాలైన సంఘటనలో 108 ద్వారా పెనుబల్లి ప్రభుత్వ ఆసుపత్రికి, తల్లిదండ్రులు పిల్లలను తిరువూరు ప్రైవేట్ హాస్పిటల్లో మరి కొంతమందిని చేర్పించే చికిత్స చేయిస్తున్న సమాచారం తెలుసుకున్న ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ హాస్పటల్ వద్దకు వెళ్లి చికిత్స పొందుతున్న విద్యార్థినీ విద్యార్థులను పరామర్శించి మెరుగైన వైద్యం అందించాలని డాక్టర్లను ఎమ్మెల్యే డాక్టర్ మట్ట రాగమయి దయానందు కోరారు. ప్రమాదం జరగటం పట్ల ఎమ్మెల్యే డాక్టర్ మట్ట రాగమయి దయానందు తీవ్ర విచారం వ్యక్తం చేశారు. విద్యార్థిని విద్యార్థులు త్వరగా కోలుకోవాలని ఆమె ఆకాంక్షి ంచారు. ఆమె వెంట ఏఎంసీ చైర్మన్ దోమ ఆనంద్ బాబు పలువురు పార్టీ నాయకులు ఉన్నారు.

# కాకర్ల కూడలిలో హైమాస్ట్ కొత్త కాంతులు

**జూలూరుపాడు, ప్రభాతవార్త, జనవరి 2:**



మండల పరిధిలోని మేజర్ గ్రామపంచాయతీ కాకర్ల గ్రామం ప్రధాన కూడలిలో సుమారు లక్ష విలువ చేసే హైమాస్ట్ స్ట్రీట్ లైట్ను శుక్రవారం గ్రామ పంచాయతీతో పాటు, సంబంధిత అధికారులు ఏర్పాటు చేశారు. ఎత్తయిన స్తంభానికి పై భాగంలో వృత్తాకార రింగుకు నలువైపులా వెలుగు వచ్చే విధంగా నాలుగు కాంతివంతమైన ఎల్ఈడి ల్యాంప్స్ అమర్చారు. నిన్నటిదాకా గ్రామంలో వీధిదీపాలు ఉన్నా తక్కువ కాంతి ఉండేది. హైమాస్ట్ స్ట్రీట్ లైట్ కారణంగా ఎల్ఈడి బల్బులు కాంతులు విరజిమ్మటంతో ఆ ప్రాంతం రాత్రి సమయంలో తెల్లగా మెరుస్తుంది. ప్రధాన కూడలిలో ప్రజలతో ఆ ప్రాంతం రాత్రివేళ రద్దీగా ఉంటుంది. హైమాస్ట్ దీపాల కాంతితో ప్రధాన కూడలి ప్రకాశవంతంగా ఉండడంతోపాటు గ్రామ కూడలికి కొత్త అందాన్ని తెచ్చింది. గ్రామస్తులకు సౌకర్యవంతంగా మారింది.

# గ్రామ పంచాయతీలకు మహర్దశ

**పెద్ద పంచాయతీలకు రూ.10 లక్షలు, చిన్న పంచాయతీలకు రూ.5 లక్షలు నిధులు**

నేలకొండపల్లి, జనవరి 2 ప్రభాతవార్త:





ఇటీవల ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సర్పంచ్ లకు కొత్త సంవత్సరం కానుక ప్రకటించారు. పెద్ద పంచాయతీలకు రూ.10లక్షలు, చిన్న పంచాయతీలకు రూ.5 లక్షల చొప్పున నిధులు మంజూరు చేస్తామని చెప్పడంతో సర్పంచ్ లలో జోష్ పెరిగింది. ఖమ్మం జిల్లాలో మొత్తం గ్రామ పంచాయతీలు 565 ఉన్నాయి. వీటిలో పాలేరు అసెంబ్లీ నియోజకవర్గం పరిధిలో 134 గ్రామ పంచాయతీలు ఉన్నాయి. ఇందులో నేలకొండపల్లి మండలంలో 32 గ్రామ పంచాయతీలు ఉన్నాయి. గ్రామ పంచాయతీలలో దాదాపు 90 శాతం చిన్న గ్రామ పంచాయతీలే ఉన్నాయి. పంచాయతీలకు ప్రధాన ఆదాయం 15వ ఆర్థిక సంఘం నుండే వస్తుంది. జనాభా ప్రాతి పధికన వచ్చే ఈ నిధులు తలసరిగా రూ.1670లు చొప్పున వస్తాయి. పెద్ద గ్రామ పంచాయతీలలో రియల్ ఎస్టేట్ వ్యాపారాలు జరిగే చోట, వెంచర్ ఏర్పాటు, వాణిజ్య సముదాయాల ఆదాయంతో కొంత మేర మెరుగైన ఆదాయం వస్తుంది. ఇక చిన్న గ్రామ పంచాయతీలలో కనీసం ఇంటి పన్ను కూడా వసూలు చేయలేని పరిస్థితి ఉంది. బీఆర్ఎస్ హయాంలో 500 జనాభా కలిగిన తండాలను, ఆవాస ప్రాంతాలను పంచాయతీలుగా ఏర్పాటు చేశారు. చిన్న గ్రామ పంచాయతీలకు నిధులు సరిపోక జీతాలు చెల్లించలేక, వీధి డీపాలు ఏర్పాటు చేయలేక, ట్రాక్టర్, ఆటోల ఈఎంఐలు చెల్లించలేక నానా అవస్థలు పడ్డారు. డీజిల్ పోయలేని స్థితిలో మరమ్మతులు చేయలేక ట్రాక్టర్లను మూలన పడేశారు. చాలా గ్రామాలు జీరో బ్యాలెన్స్ తో కొట్టుమిట్టాడుతున్నాయి. కనీసం గ్రామ పంచాయతీ కార్మికులకు వేతనాలు ఇచ్చుకోలేని స్థితి ఉంది. ఇటీవలే బాధ్యతలు స్వీకరించిన సర్పంచ్ లు తాము ఎన్నికల్లో ఇచ్చిన హామీలు నెరవేర్చడం, గ్రామాల్లో చిన్న, చిన్న పనులు చేపట్టడానికి ఎలా ముందుకు వెళ్లాలని ఆలోచిస్తున్న తరుణంలో సీఎం ప్రకటన వారికి కొంత ఊరట నిచ్చింది. ఎమ్మెల్యేలకు ఇచ్చిన విధంగా గ్రామ పంచాయతీలకు సీఎం నిధుల నుంచి స్పెషల్ డెవలప్మెంట్ ఫండ్ ఇవ్వనుండడంతో గ్రామాల్లో అభివృద్ధి పనులకు అడుగులు పడే అవకాశం ఉంటుందని ఆశిస్తున్నారు. రెండు సంవత్సరాలుగా జీపీలకు పాలకవర్గాలు లేకపోవడంతో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ నిధులు నిలిచిపోయాయి. ప్రత్యేకాధికారులు భారంగా నెట్టుకు వచ్చారు. చాలా గ్రామాల్లో కార్యదర్శులు సొంత డబ్బును సౌకర్యాల కల్పన కోసం వెచ్చించారు. 15వ ఆర్థిక సంఘం నిధులు విడుదల కాకపోవడంతో అప్పులు తెచ్చి కార్యదర్శులు పనులు చేట్టారు. అలాగే, మాజీ సర్పంచులు అడ్వాన్స్ గా గ్రామాల్లో పనులు చేపట్టారు. మాజీలతో పాటు కార్యదర్శులకు రూ.లక్షల్లో బకాయిలు పెండింగ్ లో ఉన్నాయి. ఎంబీ రికార్డులు చేయించుకుని గ్రాంటు రాగానే రాబట్టుకునేందుకు మాజీలు జీపీల చుట్టూ తిరుగుతున్నారు. కార్యదర్శులు సైతం అప్పులు తెచ్చిన డబ్బులకు ఎంతకాలం వడ్డీలు కట్టాలని వాపోతున్నారు.సీఎం రేవంత్ రెడ్డి నిర్ణయం అభివృద్ధికి సంకేతంఅజయ్ తండా గ్రామ సర్పంచ్ తేజావత్ శివాజీ వెల్లడి గ్రామ పంచాయతీలలో అభివృద్ధి పనుల కోసం ముఖ్యమంత్రి నిధులు మంజూరు చేస్తామని ప్రకటించడం అభివృద్ధికి సంకేతమని అజయ్ తండా గ్రామ సర్పంచ్ తేజావత్ శివాజీ వెల్లడించారు. గతంలో ఇలా ప్రత్యేక నిధులు ఇచ్చిన దాఖలాలు లేవు. పెద్దపంచాయతీకి రూ.10 లక్షలు, చిన్న పంచాయతీలకు రూ.5 లక్షలు చొప్పున కొత్త సంవత్సరం కానుకగా భావిస్తుమన్నారు. ఈ నిధులతో గ్రామంలో తక్షణం ప్రజల అవసరాలను తీర్చడానికి ప్రయత్నం చేస్తామని ఆయన చెప్పారు.

# ఎన్.ఎస్. పి స్థలాన్ని డ్వాక్రా గ్రూప్ మహిళా సంఘాలకు కేటాయించవద్దు

నేలకొండపల్లి, జనవరి 2 ప్రభాతవార్త:

నేలకొండపల్లి మండల కేంద్రం లోని ఎన్.ఎస్.పి స్థలాన్ని డ్వాక్రా మహిళ సంఘాలకు కేటాయింపు చేయడానికి వెంటనే నిలుపుదల చేయాలని నేలకొండపల్లి పట్టణ సిపిఎం కమిటీ డిమాండ్ చేసింది. ఈ మేరకు శుక్రవారం నేలకొండపల్లి మండల తహసీల్దార్ ఒరుగంటి వెంకటేశ్వర్లును స్థానిక పట్టణ సిపిఎం కమిటీ ఆధ్వర్యంలో నాయకుల బృందం కలిసి వినతిపత్రం అందజేశారు. డ్వాక్రా మహిళలకు పెట్రోల్ బంక్ కోసం కేటాయించిన స్థలం ప్రభుత్వ బాలికల వసతి గృహం ఎదురుగానే ఉన్నదని వారు చెప్పారు. అక్కడ పెట్రోలు బంకు నిర్వహించడం వలన బాలికలకు ఇబ్బందులు కలుగుతాయని వారు చెప్పారు. ప్రభుత్వ కార్యాలయాల దగ్గర పెట్రోల్ బంకు నిర్వహించడం వలన ప్రమాదాలు జరిగే అవకాశం ఉన్నదని వారు చెప్పారు. మహిళలకు పెట్రోలు బంకు నిర్వహణ కోసం వేరొక ప్రభుత్వ స్థలాన్ని కేటాయించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో నేలకొండపల్లి మండల సిపిఎం కార్యదర్శి కెవి రామిరెడ్డి, మండల, పట్టణ సిపిఎం కమిటీ నాయకులు వెంకటాచారి, కోటేశ్వరరావు, ఏటుకూరి రామారావు, గుడవర్తి నాగేశ్వరరావు, మందడపు మురళీకృష్ణ, కే.నరసింహారావు, జవహర్ పాషా, శ్రీదేవి తదితరులు పాల్గొన్నారు.

## డిగ్రీ బ్యాక్ లాగ్ విద్యార్థులకు పరీక్ష ఫీజు చివరి గడువు 31

నేలకొండపల్లి, జనవరి 2 ప్రభాతవార్త:

కాకతీయ విశ్వవిద్యాలయ పరిధిలోని బిఎ/బీబీఎం/బీకాం/బీఎస్సీ/బీసీఏ ఇయర్ వైజ్ డిగ్రీ కోర్సులకు సంబంధించిన డిగ్రీ బ్యాక్లాగ్ విద్యార్థులకు యూనివర్సిటీ మరో అవకాశాన్ని కల్పించినట్లు ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఆలేటి పరంజ్యోతి శుక్రవారం విలేకరులకు తెలిపారు. దీనికి కాకతీయ విశ్వవిద్యాలయం,అకడమిక్ విభాగం నుండి ప్రత్యే క అనుమతి పొందిన ఇయర్ వైజ్ డిగ్రీ బ్యాక్లాగ్ విద్యార్థులు అర్హుల న్నారు. ఒక్కో పేపర్కు రూ.4వేలు చొప్పున ఫీజు ఉంటుందన్నారు. ఈ ఫీజును రిజిస్ట్రార్ ఎగ్జామినేషన్ అకౌంట్ పేరుతో స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా కాకతీయ యూనివర్సిటీ , వరంగల్ బ్రాంచ్, 52026910298 అకౌంట్ నంబరుకు చెల్లించాలన్నారు. అర్హులైన వారు ఫీజు చెల్లించడానికి ఈ నెల 31వ తేదీ చివరి గడువు అని ఆమె చెప్పారు. అనుమతి పొందిన బ్యాక్ లాగ్ విద్యార్థులు కళాశాలలలో ఆన్లైన్ పరీక్ష దరఖాస్తు ఫారాలను పొందవచ్చన్నారు.

## చికిత్స పొందుతూ మహిళ మృతి

నేలకొండపల్లి, జనవరి 2 ప్రభాతవార్త:

ఇంట్లో వంట చేస్తుండుగా ప్రమాదవశాత్తు గ్యాస్ సిలిండర్ పేలి ఇరువురు తీవ్ర గాయాలైన ఘటన లో హైదరాబాదు హాస్పటల్లో చికిత్స పొందుతూ మహిళ మృతి చెందారు. నేలకొండపల్లికి చెందిన ఎలిగేటి ఇందుమతి (50) మంగళవారం వంట చేస్తుండుగా గ్యాస్ లీకై ఒక్కసారిగా మంటలు వ్యాపించగా ఇందుమతికి తీవ్ర గాయాలైయ్యాయి. వెంకటేష్ తల్లిని కాపాడేందుకు ప్రయత్నించే క్రమంలో ఆయన కు కూడ తీవ్రంగా గాయాలైయ్యాయి. కుటుంబ సభ్యులు ఖమ్మం లోని ఓ ప్రవేట్ హస్పిటల్ చికిత్స చేయించారు. ఇందుమతి పరిస్థితి విషమించటంతో హైద్రాబాద్ లో చేర్పించారు. చికిత్స పొందుతూ శుక్రవారం హస్పిటల్ లో మృతి చెందింది.

## ఎన్ఎస్ఎస్ శిబిరాల ద్వారా గ్రామీణ ప్రాంతాల ప్రజల జీవన విధానంపై అవగాహన

తిరుమలాయపాలెం, జనవరి 02(ప్రభాత వార్త)

విద్యార్థినిలు చదువుతోపాటు సమాజంలో ప్రజల జీవన విధానంపై అవగాహన కలిగి ఉండాలని, గ్రామీణ ప్రాంత ప్రజలు జీవన విధానంపై అవగాహన వచ్చేందుకు వారిని చైతన్య పరిచేందుకు ఎన్ఎస్ఎస్ శీతాకాల శిబిరాలు నిర్వహించబడుతున్నాయని కాకతీయ యూనివర్సిటీ ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ వీసం నారాయణ అన్నారు. ఖమ్మం ప్రభుత్వ డిగ్రీ మహిళా కళాశాల ఆధ్వర్యంలో తిరుమలాయపాలెం గ్రామంలో ఏడు రోజులపాటు ఖమ్మం మహిళా డిగ్రీ కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిటీ వన్ ఆధ్వర్యంలో గ్రామంలో పరిసరాల పరిశుభ్రత నిరక్షరాశిత నిర్మూలన ప్రజల ఆరోగ్యంపై అవగాహన ఏడు రోజులపాటు పలు కార్యక్రమాల్లో విద్యార్థినీలు పాల్గొంటారని ఆయన అన్నారు. మొదటి రోజు హైస్కూల్లో ఎన్ఎస్ఎస్ సీతకాల శిబిర ప్రారంభంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. విద్యార్థులు చదువుతోపాటు సమాజంలో ప్రజల జీవన విధానాన్ని వారి స్థితిగతులపై అవగాహన కలిగి ఉండాలని తెలిపారు. ప్రతి విద్యార్థిని ఏడు రోజులపాటు క్రమశిక్షణతో గ్రామాల్లో పరిసరాల పరిశుభ్రత ఆడపిల్లలు విద్య ద్వారా ఎలా విజయాలు సాధిస్తారో విద్యార్థి విద్యార్థినీలు తల్లిదండ్రులకు వివరించాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో మహిళా డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ బానోతు రెడ్డి, తిరుమలాయపాలెం హై స్కూల్ ప్రధానోపాధ్యాయురాలు విజయకుమారి, గ్రామ సర్పంచ్ దారావత్ సుజాత, ఉప సర్పంచ్ శ్రీనివాసరావు, ఎన్ఎస్ఎస్ డిగ్రీ కళాశాల యూనిట్ వన్ పిఓ రామ కుమారస్వామి, పి.సావిత్రి, కవిత, సూర్యకుమారి, జానకిరామ్, సత్యనారాయణ, జానకి, విజయ, డిగ్రీ కళాశాల విద్యార్థినిలు పాల్గొన్నారు.




## ఆయకట్టు లోని ప్రతి ఎకరాకు సాగునీరు అందించడమే లక్ష్యం

నేలకొండపల్లి, జనవరి 2 ప్రభాతవార్త:



చెరువుమాదారం ఎత్తిపోతల పథకం ఆయకట్టుకు ప్రతీ ఎకరాకు సాగు నీరందించే లక్ష్యంతో ముందుకు సాగుతున్నట్లు ఆ లిఫ్ట్ చైర్మన్ యలగాల భూషయ్య వెల్లడించారు. శుక్రవారం చెరువుమాధారం ఎత్తిపోతుల పథకంకు సంబంధించిన పంట కాలువలో ఉన్న జంగిల్ క్లియరెన్స్ ను ఆయన ట్రాక్టర్ ద్వారా తొలిగించి నీటిని విడుదల చేశారు. ఈ సందర్భంగా లిఫ్ట్ చైర్మన్ యలగాల భూషయ్య మాట్లాడుతూ ఆయకట్టు పరిధిలోని నేలకొండపల్లి, ముదిగొండ మండలాల లోని వివిధ గ్రామాలలో పంటలకు సరిపడా సాగు నీరందించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు. ఆయకట్టు చివర భూమి వరకు సాగు నీరు ఇవ్వాలనే లక్ష్యంతో కార్యచరణను రూపొందించినట్లు చెప్పారు. రైతులు, అధికారుల సహాకారంతో లిఫ్ట్ ను విజయవంతంగా నిర్వహించనున్నట్లు ఆయన చెప్పారు. రాష్ట్ర రెవెన్యూ, గృహనిర్మాణ, సమాచారశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడి సహకారంతో చెరువు మాదారం ఎతిపోతుల పథకం ఆయకట్టుకు మంచి రోజులు వస్తున్నాయని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో నేలకొండపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటి మాజీ చైర్మన్ ఎనికే జానకిరామయ్య, అప్పల నరసింహపురం మాజీ సర్పంచ్ మన్నె నగేష్, రైతు ప్రతినిధులు కొండపల్లి శేషయ్య, పర్వత బాబు, బందారు వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ గురుకుల పాఠశాలలో ప్రవేశాలకు దరఖాస్తులు చేసుకోండి

నేలకొండపల్లి, జనవరి 2 ప్రభాతవార్త:

తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో ప్రవేశాలకు విద్యార్థులు దరఖాస్తులు చేసుకోవాలని నేలకొండపల్లి ప్రభుత్వ సాంఘిక, సంక్షేమ గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ శ్రీలత వెల్లడించారు. శుక్రవారం నేలకొండపల్లి సమీపంలోని సింగారెడ్డిపాలెం ప్రభుత్వ సాంఘిక, సంక్షేమ గురుకుల పాఠశాల నందు స్థానిక విలేకరులతో ప్రిన్సిపాల్ శ్రీలత మాట్లాడుతూ 202627 విద్యా సంవత్సరంలో 5వ తరగతి నుంచి 9వ తరగతులలో ప్రవేశాలకు విద్యార్థులు దరఖాస్తులు చేసుకోవాలని ఆమె చెప్పారు. ప్రస్తుతం నాల్గవ తరగతి చదువుతున్న విద్యార్థులు 5వ తరగతి ప్రవేశం కోరకు ఈ నెల 21వ తేదీ లోపు దరఖాస్తులు చేసుకోవాలని ఆమె చెప్పారు. విద్యార్థులు కుల, ఆధార్, జన్మదిన ధ్రువీకరణ పత్రాలతో పాటు రెండు పాస్ పోర్ట్ ఫోటోలతో ఆన్లైన్ లో దరఖాస్తులు చేసుకోవాలని ఆమె అన్నారు. ఒక్కో పాఠశాలకు 80 సీట్లు ఉన్నట్లు చెప్పారు.. దరఖాస్తు చేసుకున్న విద్యార్థులకు ఫిబ్రవరి 22వ తేదీ ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు ప్రవేశ పరీక్ష నిర్వహించనున్నట్లు ఆమె చెప్పారు. ఈ అవకాశంను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు.

## అంగన్వాడి విద్యార్థులకు దుస్తులు పంపిణీ

నేలకొండపల్లి, జనవరి 2 ప్రభాతవార్త:



ఆచార్లగూడెం గ్రామం లోని అంగన్వాడి కేంద్రం నందు శుక్రవారం విద్యార్థులకు దుస్తులను ఆ గ్రామ సర్పంచ్ కొలికపొంగు ఉప్పలమ్మ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆచార్లగూడెం గ్రామ పంచాయతీ కార్యదర్శి మరికంటి నాగేశ్వరరావు, అంగన్వాడి టీచర్ లక్ష్మీకాంతం, ఏఎన్ఎం, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# హిడ్మా ఎన్ కౌంటర్లో కాంగ్రెస్ నేత హస్తం!

**హిడ్మా మృతిపై మావోయిస్టుల పోస్టుమార్టం**

**సంచలన లేఖ విడుదల**


**పిసిసి జనరల్ సెక్రెటరి నల్లపు దుర్గాప్రసాద్ ప్రమేయం**

**మా దగ్గర ఆధారాలు ఉన్నాయి..**

**ప్రజల చేతిలో శిక్ష తప్పదు**

**బికే ఏఎస్ఆర్ డివిజన్ కమిటి విప్లవ పేరిట సంచలన లేఖ విడుదల..**

చర్ల, జనవరి2, (ప్రభాతవార్త) మావోయిస్టు కేంద్ర కమిటీ సభ్యుడు పిఎల్ జిఏ మొదటి బెటాలియన్ కమాండర్ మోస్టు వాంటెడ్ నేత మడివి హిడ్మా 2025 నవంబర్ 18న మారేడుమిల్లి అటవి ప్రాంతంలో జరిగిన ఎన్ కౌంటర్ లో మృతిచెందిన సంఘటన దేశ వ్యాప్తంగా సంచలనం కలిగించిన విషయం తెలిసిందే..హిడ్మాతో పాటు ఆ ఎన్ కౌంటర్లో మరో ఆరుగురు సభ్యులు మృతిచెందారు. ఎన్ కౌంటర్ పై గత కొంతకాలంగా అనేక సందేహాలు వ్యక్తం అవుతూ వచ్చాయి.మారేడుమిల్లి అటవి ప్రాంతంలో జరిగిన ఎదురుకాల్పుల్లో హిడ్మా మృతిచెందారని పోలీసు వర్గాలు వెల్లడించగా అనారోగ్యంతో భాదపడుతూ వైద్యం కోసం విజయవాడ వచ్చిన హిడ్మాను ద్రోహి ఇచ్చిన సమాచారంతో ఆంధ్రా పోలీసులు పట్టుకొని కాల్చిచంపారని పౌర హక్కుల సంఘాలు సానుభూతి పరులు మావో యిస్టు పార్టీ నేతలు ఆరోపించారు. అయితే ఏది నిజం అసలేం జరిగింది అన్నదానిపై కొంత కాలంగా స్తబ్దత నెలకొన్నా నేటి మావోయిస్టుల ప్రకటన ద్వారా సంచలన విషయం వెలుగులోకి వచ్చింది. విప్లవ పేరుతో విడుదలైన లేఖ అసలా నకిలీనా అనే సందేహాలు మేధావి వర్గాల్లో వ్యక్తం అవుతున్నా దాని కంటే ముందు లేఖలోని అంశాలు తీవ్ర చర్చ్ంశనీయంగా మారాయి.



**హిడ్మా ఎన్ కౌంటర్లో కాంగ్రెస్ నేత హస్తం..**

మావోయిస్టు అగ్రనేత హిడ్మా ఎన్ కౌంటర్ కి చర్ల మండలానికి చెందిన ప్రముఖ కాంగ్రెస్ నేత టిపిసిసి జనరల్ సెక్రటరీ నల్లపు దుర్గాప్రసాద్ హస్తం ఉందని భద్రాద్రి కొత్తగూడెం అల్లూరి సీతారామరాజు డివిజన్ కమిటి విప్లవ ఆరోపించారు. ఈ మేరకు శుక్రవారం పత్రికలకు లేఖ విడుదల చేసారు. ఇటీవల చత్తీస్‌గఢ్ అటవి ప్రాంతంలో రహదారి నిర్మాణం చేపట్టిన కాంట్రాక్టర్ తామే హత్యచేసామని అందుకు కారణం పార్టీని మోసం చేసానని స్వయంగా ఒప్పుకున్నాడని అందుకే ప్రజాకోర్టులో శిక్ష వేసామని అన్నారు. ఇంకా మా దృష్టిలో కొంతమంది కాంట్రాక్టర్లు ఉన్నారని వారికి శిక్ష తప్పదని అడవిలోకి వెళ్లము తప్పించుకోవచ్చు అని అనుకుంటున్నారు. కానీ మా కాంమ్రేడ్స్ మీ మద్యనే ఉన్నారని మీకు శిక్ష మీ దగ్గరే వేస్తామని మా కామ్రేడ్ హిడ్మా రాజు మరికొంత మందిని మోసం చేసి మాయమాటలు చెప్పి హాస్పిటల్ కి అని తీసుకు వెళ్లిన కాంట్రాక్టర్ ఎవరో మాకు తెలిసిపోయింది. ఆ కాంట్రాక్టర్ వాయిస్ రికార్డు మాటలు మా దగ్గర ఉన్నాయని సంభందిత కాంట్రాక్టర్ కి సహాయం చేసింది ఎవరో మా విచారణలో తేలిసి ఒదన్నారు. హిడ్మాను తీసుకెళ్లేం దుకు కారు ఏర్పాటు చేసింది చర్లకు చెందిన నల్లపు దురా గ్రప్రసాద్ అని విచారణలో తేలిందన్నారు కొండె వాయి మార్గంలో మద్యలో కారును ఆపి అక్కడ కాంట్రాక్టర్ సహయకుడిగా తెలంగాణా మీదగా ఆంధ్రప్రదేశ్ తీసుకెళ్లి ద్రోహులకు అప్పగించాడని లేఖలో ఆరోపించారు. మా కామ్రేడ్స్ నీకు క్షమా భిక్ష పెడితే నువ్వు మా కాంమ్రేడ్ నే చంపిస్తావా ఖబడ్దార్ దుర్గాప్రసాద్ నీకు ప్రజల చేతిలో శిక్ష తప్పదు అని ఘాటైన హెచ్చరికలు జారీచేసారు. ఇటీవల భద్రాచలంలోని జరిగిన హత్య ఘటనపై లేఖలో పేర్కొన్నారు. కాగా ఆపరేషన్ కగార్ తో మావోయిస్టు పార్టీ ఉణికి కోల్పోయిన దశలో మావోయిస్టు కీలక నేత హిడ్మా ఎన్ కౌంటర్ వెనుక ఓ కాంట్రాక్టర్ అధికార కాంగ్రెస్ పార్టీకి చెందిన కాంగ్రెస్ నేత హస్తం ఉందంటూ విప్లవ పేరుతో విడుదలైన లేఖ రాష్ట్ర వ్యాప్తంగా తీవ్ర సంచలనం కలిగించింది. కాగా మావోయిస్టుల పేరుతో విడుదలైన లేఖపై ఇంటిలిజెన్సీ వర్గాలు ఆరాతీస్తున్నాయి.

# బాలకార్మిక వ్యవస్థ నిర్మూలనకు ప్రతి ఒక్కరూ పాటుపడాలి

**బాల కార్మికులు కనిపిస్తే 1098,100కు సమాచారం అందించండి**

**జిల్లా ఎస్పి రోహిత్ రాజు**

కొత్తగూడెం క్రైమ్, జనవరి 2 ప్రభాతవార్త: జనవరి 1 నుండి 31వ తారీఖు వరకు వరకు నిర్వహించే ఆపరేషన్ స్మైల్12 లో భాగంగా పోలీస్ అధికారులు, చైల్డ్ వెల్ఫేర్ కమిటీ, లేబర్ డిపార్ట్మెంట్, ఎడ్యుకేషన్ డిపార్ట్మెంట్, చైల్డ్ ప్రొటెక్షన్ డిపార్ట్మెంట్, హెల్త్ డిపార్ట్మెంట్ మరియు వివిధ డిపార్ట్మెంట్ అధికారులతో శుక్రవారం జిల్లా ఎస్పీ రోహిత్ రాజు సమావేశమయ్యారు. ఎస్పీ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్ నందు ఈ సమావేశాన్ని నిర్వహించారు. జిల్లాలోని ఐదు సబ్ డివిజన్లయిన కొత్తగూడెం, పాల్వంచ, భద్రాచలం, ఇల్లందు, మణుగూరు లో 05 ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి సమన్వయంతో విధులు నిర్వర్తించి, జిల్లాలో బాల కార్మిక వ్యవస్థను నిర్మూలించడం కోసం కృషి జరుగుతుందని ఈ సందర్భంగా ఎస్పీ తెలిపారు. ఆపరేషన్ స్మైల్ 12 కి సంబందించిన వివిధ శాఖల అధికారులతో సమన్వయ సమావేశ



నిర్వహణతో పాటు, వివిధ విభాగాల అధికారులతో కలిసి ఆపరేషన్ స్మైల్12 పోస్టర్లను ఆవిష్కరించారు. ఈసందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ..అన్ని శాఖల సమన్వయంతో పనిచేసి ఆపరేషన్ స్మైల్ 12 కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని, 18సంవత్సరాల లోపు తప్పిపోయిన, కిరాణం షాపులు, మెకానిక్ షాపులలో, హోటళ్లలో, ఫ్యాక్టరీ లలో పనిచేస్తున్న బాల కార్మికులను మరియు వదిలివేయబడిన పిల్లలను, రోడ్డుపై భిక్షాటన చేస్తున్న పిల్లలను గుర్తించి వారి తల్లిదండ్రులకు కౌన్సిలింగ్ ఇచ్చి, వారికి అప్పగించడం లేదా చైల్డ్ కేర్ హోమ్ కు పంపించడం జరుగుతుందన్నారు. చిన్న పిల్లలతో ఎవరైనా బలవంతంగా బిక్షాటన మరియు వెట్టి చాకిరీ చేయించిన వారిపై నూతన చట్టాలను అనుసరించి క్రిమినల్ కేసులు నమోదు నమోదు చేయడం జరుగుతుందని ఎస్పి హెచ్చరించారు. బాలల హక్కుల సంరక్షణ ద్వారానే సంపూర్ణ మానవ అభివృద్ధి సాధ్యమవుతుందని, ఆ దిశగా అధికారులు సమన్వయంతో పక్కా ప్రణాళిక రుపొందించుకోని, బాల కార్మిక వ్యవస్థను నిర్మూలించేలా చర్యలు చేపట్టాలని ఎస్పీ పేర్కొన్నారు. జిల్లాలో ఎక్కడైనా బాల కార్మికుల కనిపిస్తే 1098, డయల్ 100కు లేదా పోలీసులకు సమాచారం అందించాలని కోరారు. చిన్నపిల్లలు వెట్టిచాకిరికి గురికాకుండా వారి ముఖాల్లో చిరునవ్వులు చిందించేలా ప్రతి ఒక్కరూ తమ కర్తవ్యాన్ని భాద్యతగా నిర్వర్తించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎస్బి ఇన్స్పెక్టర్ శ్రీనివాస్, డీసిఆర్బీ సీఐ శ్రీనివాస్, ఐటి సెల్ ఇన్స్పెక్టర్ రాము, డీడబ్ల్యూఓ స్వర్ణలత లెనినా, సభ్యులు అంబేద్కర్, సాదిక్ పాషా, అసిస్టెంట్ లేబర్ ఆఫీసర్స్ షర్ఫుద్దీన్, డీసీపీవో హరి కుమారి, చైల్డ్ లైన్ కో ఆర్డినేటర్ సందీప్, అసిస్టెంట్ కమీషనర్ ఆఫ్ ఎగ్జామ్స్ మాధవ రావు, కోఆర్డినేటర్ రాజేష్, కమిటీ మెంబెర్స్ షీ టీం ఎస్సై రమాదేవి, ఎస్సైలు విజయ, రాజేష్, సమ్మిరెడ్డి, రాఘవయ్య, లక్ష్మణ్, జిల్లా పరిధిలో ఏర్పాటు చేయబడిన ఆపరేషన్ స్మైల్12 ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.



## యూరియా పంపిణీ కేంద్రాన్ని సందర్శించిన పోలీస్ కమిషనర్ సునీల్ దత్

ఖమ్మం క్రైమ్, ప్రభాతవార్త కొణిజర్ల లోని యూరియా పంపిణీ కేంద్రాలను పోలీస్ కమిషనర్ సునీల్ దత్ సందర్శించారు. సజావుగా పంపిణీ జరిగేలా చూసేందుకు ప్రాథమిక వ్యవసాయ క్రెడిట్ సొసైటీ (శితిదిళీ) సిబ్బంది, వ్యవసాయ అధికారి, ఎస్ హెచ్ వో, రైతులతో నేరుగా మాట్లాడారు. వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. రైతులకు ఏలాంటి ఇబ్బంది లేకుండా అవసరమైన యూరియా అందుబాటులో ఉండేలా అధికారులు చర్యలు తీసుకున్నారని, ఆందోళన చెందవద్దని రైతులకు విజ్ఞప్తి చేశారు. లబ్ధిదారునికి పట్టాపాస్‌బుక్ మరియు ఆధార్ ఆధారంగా కూపన్లు జారీ చేయబడుతున్నాయని, కూపన్లు ఉన్నవారికి మాత్రమే సొసైటీలలో యూరియా జారీ చేయబడుతున్నాయని తెలిపారు. రైతులు పుకార్లను నమ్మకూడదని తగినంత యూరియా అందుబాటులో ఉందని నిబంధనల ప్రకారం పంపిణీ చేయబడుతుందని తెలిపారు.

# రైతుల సంక్షేమమే ధ్యేయం

**విజయంతంగా "విద్యుత్ అధికారుల పొలం బాట"**

**సూపెరింటెండింగ్ ఇంజనీర్ మహేందర్**

కొత్తగూడెం, జనవరి 2 ప్రభాతవార్త: రైతులకు మెరుగైన, నాణ్యమైన విద్యుత్ సేవలు అందించడమే లక్ష్యంగా విద్యుత్ శాఖ అధికారులు నేరుగా వ్యవసాయ క్షేత్రాలను సందర్శించి సమస్యలను పరిష్కరించే "విద్యుత్ అధికారుల పొలం బాట" కార్యక్రమం విజయవంతంగా కొనసాగుతోందని భద్రాద్రి కొత్తగూడెం సర్కిల్ సూపెరింటెండింగ్ ఇంజనీర్ గొట్టిముక్కుల మహెందర్ తెలిపారు.

పొలం బాట ద్వారా ఇప్పటి వరకు సర్కిల్ పరిధిలో 1250 పొలంబాట కార్యక్రమాలు నిర్వహించామని ఆయన వివరించారు. ఈ తనిఖీల్లో గుర్తించిన సమస్యలను తక్షణమే పరిష్కరించినట్లు పేర్కొన్నారు. 1392 వంగిన స్తంభాలను సరిచేశామని, 1652 చోట్ల లూజ్ లైన్లను (వేలాడుతున్న వైర్లు) బిగించామని చెప్పారు. 1707 మధ్య స్తంభాలను (ఇంటర్ పోల్స్) ఏర్పాటు చేశామని చెప్పారు. ట్రాన్స్‌ఫార్మర్లు ఫెయిల్ కాకుండా ఉండేందుకు సరైన ఎర్తింగ్ సౌకర్యం కల్పిస్తున్నామని ఎస్ఈ తెలిపారు.

**రైతులకు సూచనలు:**

మోటార్లకు కెపాసిటర్లు అమర్చుకోవడం వల్ల మోటార్లు ఎక్కువ కాలం మన్నికగా ఉండటమే కాకుండా నీళ్ల ప్రెషర్ మెరుగ్గా ఉంటదని అన్నారు. ప్రమాద రహిత సర్కిల్‌గా తీర్చిదిద్దేందుకు "జీరో విద్యుత్ ప్రమాదాల కార్యక్రమం" చేపట్టినట్లు ఆయన వెల్లడించారు.

**భద్రతా అధికారులు:**

సర్కిల్‌లోని డి.ఈ.(టెక్నికల్) అధికారులను ప్రత్యేకంగా సేఫ్టీ అధికారులుగా నియమించి, రైతుల్లో అవగాహన కల్పిస్తున్నామన్నారు. తక్కువ ఎత్తులో ఉన్న 362 ట్రాన్స్‌ఫార్మర్ల గద్దెల ఎత్తు పెంచాము.

**లైన్ల భద్రత:**

ప్రమాదకరంగా ఉన్న డబల్ ఫీడింగ్, లోలెవెల్ లైన్ క్రాసింగ్‌లను సరిచేస్తున్నాము. ఇందులో భాగంగా ఇప్పటి వరకు 1156 మార్పులు చేశామని చెప్పారు.

**9.1 మీటర్ల స్తంభాలు:**

హార్వెస్టర్ల వల్ల ప్రమాదాలు జరిగే అవకాశం ఉన్న చోట, తక్కువ ఎత్తులో ఉన్న లైన్ల స్థానంలో కొత్తగా 9.1 మీటర్ల ఎత్తున్న స్తంభాలను ఏర్పాటు చేశామని చెప్పారు. రైతులు, వినియోగదారులు ఎట్టి పరిస్థితుల్లోనూ విద్యుత్ పనులను స్వంతంగా చేయకూడదని, ఏదైనా సమస్య ఉంటే వెంటనే అధికారులను సంప్రదించాలని కోరారు.